

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 338 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, మార్చి, 14, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## 15 నుంచి ఒంటిపూట బడులు..

హైదరాబాద్,మార్చి,13,తెలంగాణ పత్రిక: తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూటబడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతా యని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం...



- 22న జెఏసి సమావేశానికి రేవంత్‌కు డిఎంకె ఆహ్వానం - పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్

- తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ - భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం - ఢిల్లీలో వెల్లడించిన సిఎం రేవంత్

న్యూఢిల్లీ,మార్చి13 : కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఏసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃఘా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు.
ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు.

ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీ యమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ పక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామ న్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొలని కోరారు. ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరుగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమవేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈపక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదేసమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈఅంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్ర దేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకు నేందుకు కీలకఅంశంగా మారనుంది. వాస్తవాలపై ప్రాధాన్యంకలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈభేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## మంత్రి పదవి ఇవ్వడం రేవంత్ రెడ్డి చేతిలో లేదు..



ఢిల్లీ నుండి ఆదేశాలు రావాలి: మల్‌రెడ్డి రంగారెడ్డి
మంత్రి పదవులు నిర్ణయించేది రేవంత్ రెడ్డి కాదన్న రంగారెడ్డి

### ఢిల్లీ నుండి ఆదేశాలు రావాలి: మల్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి,13, తెలంగాణ పత్రిక: తనకు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉన్నప్పటికీ ఆయన చేతిలో ఏమీ లేదని, ఢిల్లీ నుండి ఆదేశాలు రావాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవులు నిర్ణయించేది రేవంత్ రెడ్డి కాదని, పార్టీ అధిష్ఠానం ఢిల్లీలో నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. తనకు మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రికి ఉందని, కానీ ఇవ్వలేకపోతున్నాడని అన్నారు. విజయశాంతి ఢిల్లీకి వెళ్లి ఎమ్మెల్సీ పదవిని తెచ్చుకున్నారని ఆరోపించారు. సుమారు రెండు వారాల క్రితం కూడా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచింది తాను ఒక్కడినేనని, కాబట్టి తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని వ్యాఖ్యానించారు. తనకుమంత్రి పదవి ఇవ్వకుంటే వచ్చే ఎన్నికలలో వేరే పార్టీ వాళ్లను నేనే గెలిపిస్తానని వ్యాఖ్యానించారు.

## దళిత స్పీకర్‌ను అవమానపరిచేట్లు మాట్లాడడం సరికాదు



### స్థాయిని తగ్గించి వ్యంగ్యంగా మాట్లాడి జగదీశ్ రెడ్డి స్పీకర్ ను అవమాన పరిచారు : మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,మార్చి,13,తెలంగాణ పత్రిక: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర విమర్శలకు దారితీశాయి. ఈ అంశంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ, జగదీష్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. గురువారం అసెంబ్లీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన మంత్రి ఉత్తమ్, ప్రజాస్వామ్యంలో స్పీకర్ పదవికి ప్రత్యేకమైన గౌరవం,అధికారాలు ఉంటాయని గుర్తు చేశారు. "ఒక సభ్యుడు స్పీకర్‌పై ఇంత అహంకారంగా మాట్లాడటం నేను ఎప్పుడూ చూడలేదు. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలి. దీన్ని సాధారణంగా తీసుకోవడం తగదు," అని ఆయన వ్యాఖ్యానించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారని, జగదీష్ రెడ్డి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. అంతకుముందు సభలో మాట్లాడిన జగదీష్ రెడ్డి, "మేము కూడా ప్రజల చేత ఎన్నుకోబడ్డవారమే. మీరూ మేము ఎన్నుకుంటేనే స్పీకర్ అయ్యారు. ఈ సభ మీ సొంతమేం కాదు," అంటూ స్పీకర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ మాటలతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహంతో స్పందించారు. మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకుంటూ, "స్పీకర్‌ను బెదిరించడం, ఆయన పదవిని అపహాస్యం చేయడం సరైనది కాదు. జగదీష్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలి," అని తీవ్రంగా హెచ్చరించారు. ఈ వివాదం అసెంబ్లీలో ఉద్రిక్త పరిస్థితులను తీసుకువచ్చింది, స్పీకర్ గౌరవాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## ఢిల్లీలో యూకే మహిళపై అత్యాచారం



న్యూఢిల్లీ,మార్చి 13: దేశరాజధాని ఢిల్లీలో దారుణ చోటుచేసుకుంది. స్నేహితుడని నమ్మి భారత్‌కు వచ్చిన ఓ విదేశీ మహిళపై ఓ వ్యక్తి అత్యాచారం చేశాడు. అయితే, అక్కడితో ఆమె కష్టాల్లోంచి బయటపడలేదు, ఘటన తర్వాత సాయం కోసం వెళ్తున్న క్రమంలో హెూటల్ లిఫ్ట్‌లో మరొకవ్యక్తి ఆమెను వేధించాడు. ఢిల్లీలోని మహిపాల్‌పుర్ ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్టు పోలీసులు వెల్లడించగా, మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. యూకేకు చెందిన బాధితురాలికి సోషల్ మీడియా ద్వారా ఓ వ్యక్తి పరిచయం అయ్యాడు. తరచూ మాట్లాడుకునేంత చనువు ఏర్పడటంతో ఇద్దరూ కలవాలని నిర్ణయించుకుని ఆమె భారత పర్యటనకు వచ్చింది.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. జగదీష్ రెడ్డి సస్పెండ్



హైదరాబాద్,మార్చి,13,తెలంగాణ పత్రిక: మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు - సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో హాట్ డిస్కషన్ జరిగింది. సభలోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబుఅన్నారు. ఏకవచనంతో స్పీకర్పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శనీయ నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ..సభ్యుడుమాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒకదళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతు న్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు.

## స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెడతాం.. హరీశ్

హైదరాబాద్,మార్చి,13,తెలంగాణ పత్రిక: అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రజా స్వామ్యబద్ధంగా పనిచేయాలని, లేకపోతే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెడతామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను అవమానించలేదన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ సభ ప్రతి ఒక్కరిదని 'మీ' అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం కాదని చెప్పారు. 'మీ ఒక్కరిది' అనే పదం కూడా అన్ పార్లమెంటరీ కాదన్నారు.






## తూప్రాన్ పట్టణంలో వృద్ధురాలి మెడలో నుండి పుస్తెలతాడు చోరీ



వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 13 తెలంగాణ పత్రిక:ఇంటిముందు వృద్ధురాలు ఉదయం ముగ్గు వేస్తున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు మెడలో నుండి ఆరు తులాల పుస్తెలతాడును ఎత్తుకెల్లిన సంఘటన చోటుచేసుకుంది.తూప్రాన్ పట్టణంలోని ఎల్లమ్మ కాలనీలో ఉదయం ఏడు గంటల సమయంలో రంగమ్మ అనే వృద్ధురాలు తన ఇంటి ముందు ముగ్గులు వేస్తుండగా తెలియని వ్యక్తి బైక్ పై వచ్చి తన మెడలో ఉన్న ఆరు తులాల పుస్తెలతాడును ఎత్తుకెళ్లాడని మృతురాలు అరవడంతో చుట్టుపక్కల వారు వెంబడించడంతో తన ద్విచక్ర వాహనాన్ని వదిలి పారిపోయాడు దీంతో స్థలానికి చేరుకున్న పోలీసులువిచారణ చేపట్టారు.

## మహిళలపై జరుగుతున్న అగైత్యాలపై విద్యార్థుల కు షిటీమ్ అవగాహన సదస్సు



వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 13 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీసు షిటీమ్ బృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బాల్యవివాహాలు, వరకట్నం వేధింపులు, బాలల అక్రమ రవాణా, గుడ్ టచ్, బాడ్ టచ్, బాలల రక్షణ కోసం తీసుకువచ్చిన చట్టాలను విద్యార్థులకు వివరించారు. ఏవైనా అత్యవసర పరిస్థితిలో 100 నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, షీ టీం హెడ్ కానిస్టేబుల్ దేవదాస్, కానిస్టేబుల్ స్వరూప, గంగామణి, రవి, ఉపాధ్యాయులు ధనరాజ్, వెంకట్ స్వామి, నరసింహారెడ్డి, అమూల్య, నవనీత, సునీత కవితలు పాల్గొన్నారు

## జహీరాబాద్ పట్టణ పోలీస్ వారి ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 13)జహీరాబాద్ పట్టణంలో రేపటి హెూలీ పండుగ మరియు రంజాన్ మాసం లో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఉండడం కొరకు జయరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది పట్టణంలో సర్వమత సమ్మేళనంతో పట్టణంలో శాంతి నెలొల్పాలనే విషయం లో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలపడం జరిగింది పరమత సహనం పాటించే విదంగా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది ఇట్టి సమావేశానికి పట్టణంలోని వివిధ మతాల పెద్దలు పుర ప్రముఖులు హాజరు కావడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఉద్దేశించి గౌరవ డిఎస్పీ కే రామ్మోహన్ రెడ్డి గారు మరియు పట్టణ సీఐ శివలింగం గారు పట్టణ ఎస్ఐ కాశీనాథ్ కోహిర్ ఎస్ఐ సతీష్ మాట్లాడడం జరిగింది

## ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు.. హెచ్ఎం నరేంద్ర కుమార్.

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు మార్చి 13: ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్మాతలని హెచ్.ఎం. హెచ్చు.నరేంద్ర కుమార్ అన్నారు.మండలంలోని పార్వతమ్మ గూడెం యుపిఎస్ లో గురువారం విద్యార్థులే తోటి స్టూడెంట్స్ కు పాఠాలు బోధించి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో సెల్ఫ్ గవర్నమెంట్ డే ఉపాధ్యాయులను హెచ్ఎం అభినందించారు. స్వయంపాలనలో టీచింగ్ చేయడం ఎలాగో విద్యార్థులు స్వయంగా అనుభూతి పొందుతారన్నారు.డిఇఒ గా రిషిత,ఎంఇఒ గా భూక్య గాయత్రి, హెచ్ఎం గా మహాలక్ష్మి,ఉపాధ్యాయులుగా జయశ్రీ,నవ్య,రుత్విన,అమృత తదితరులు వ్యవహరించారు. కార్యక్రమంలోఎపిపిసి చైర్మన్ మంగమ్మ, టీచర్స్ నాగమణి,నుస్రత్ జహన్,శ్రీలత,శశికళ ,ఫణీంద్ర, సాయి ప్రసన్న, మురళి, సుసేన తదితరులు పాల్గొన్నారు.



స్వయం పరిపాలన దినోత్సవం
మండల ప్రాథమికోన్నత పాఠశాల - పార్వతమ్మగూడెం

## మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను పెనాల్టీపై 90% రాయితీ కల్పించాలి

### అసిస్టెంట్ కలెక్టర్ ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన పట్టణ బిఆర్ఎస్ నాయకులు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 13)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో పౌరులకు ఆస్తిపన్ను పెనాల్టీపై 90 % రాయితీ అవకాశం కల్పిస్తూ ఓ టి ఎస్ (వన్ టైం స్కీం) 07/03/2025 ఉత్తర్వులను జారీ చేసిందిఈరోజు జహీరాబాద్ శాసనసభ్యులు మానిక్ రావు గారి ఆదేశాలతో పట్టణ బిఆర్ఎస్ నాయకులు జిల్లాల పరిధిలోని అన్ని మున్సిపాలిటీలలో కూడా ఆస్తి పన్ను పెనాల్టీపై( వడ్డీ) 90% రాయితీ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైని) మనోజ్ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి ఆర్డిఓ రాజు గార్లను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది సందర్భంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని జిహెచ్ఎంసి మాదిరిగానే ఆస్తి పన్ను పెనాల్టీపై 90% రాయితీని అన్ని మున్సిపాలిటీలోని ప్రజలకు అవకాశం ఇవ్వాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం భేదం లేకుండా రాష్ట్రంలోని ప్రజలను అందరిని సమానంగా చూడాలని అన్నారు గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజల సౌకర్యార్థం 90 % రాయితీ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అవకాశం కల్పించారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకుబ్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్ మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా నాయకులు ప్రభు యాదవ్ శివప్ప ఆశం రాకేష్ సాజిద్ అలీ నరేష్ రెడ్డి సికందర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

- పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి
- గజ్వేల్ పట్టణ, మండల బీజేపీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, అశోక్ గౌడ్



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 13, (తెలంగాణ పత్రిక):విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్మెంట్స్, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని గజ్వేల్ పట్టణ, మండల బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ కార్యాలయంలో గురువారం మనోహర్ యాదవ్, అశోక్ గౌడ్ లు విలేకరులతో మాట్లాడుతూ ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టబోయే బడ్జెట్ లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలని, యూనివర్సిటీల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ ను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ వాగ్దానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, చేయనటువంటి పనులు చేసినట్టు గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేశారు తప్ప, కాంగ్రెస్ గెలిచి గద్దెనెక్కి ప్రజలకు ఉపయోగపడే పని ఏ ఒక్కటి చేయలేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చే ముందు తెలంగాణలో అమలు చేస్తామన్న 6 గ్యారెంటీలు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, అసెంబ్లీలో గవర్నర్ తో కాంగ్రెస్ అసత్యపు మాటలు చెప్పించారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక, ఘడీకి ఢిల్లీకి ఉరుకుతున్న రేవంత్ రెడ్డి అక్కడనే ఒక సచివాలయం కట్టుకుంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మద్దురి నర్సింహా ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మైస విజయ్, భీం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్ విభాగంని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దంఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చ్ 13):జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ విభాగంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా శ్రీధర్ కలిసి ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి సందర్శించారు వారితో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా శ్రీధర్ గారు పేషెంట్స్ కీ మరిన్ని పడకల కావాలని కోరగా వారు స్పందించి తొందరలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ కృషితో ఏర్పాటుకు కృషి చెస్తామన్నారు అనంతరం అల్లీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పెంటారెడ్డి గారు గత రెండు రోజుల క్రితం మరణించిన విషయం తెలిసి ఈరోజు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారితో పాటు జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి సిడిసి చైర్మన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్ మాజీ కౌన్సిలర్లు శేఖర్ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి అరుణ్ కుమార్ కె జగదీశ్వర్ రెడ్డి నర్సింహా యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## రావూస్ స్కూల్ ను తక్షణమే సీజ్ చేయండి.!

### - వివిధ విద్యార్థి సంఘాల డిమాండ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 13 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట పట్టణంలో బురుజు వద్ద ఉన్న రావూస్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని తక్షణమే ఈ స్కూల్ ను సీజ్ చేయాలని గురువారం డీఈవో కార్యాలయంలో పీడీఎస్.యు, ఎస్ఎఫ్ఐ, డిఎస్.యు, డిబిఎఫ్ సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి సిద్దిపేటలో బురుజు వద్ద రావూస్ స్కూల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు తక్షణమే ఇట్టి స్కూల్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్ లేకుండా స్కూల్ నడుపుతారో , విద్యాశాఖ అధికారులు ఏ విధంగా చూస్తూ ఊరుకుంటారో సమాధానం చెప్పాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్.యు జిల్లా కన్వీనర్ కాసర్ల యాదగిరి, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ -ఎన్.శంకర్,మండల విద్యాధికారి



సదాశివపేట మండలం. (తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట మార్చి 13)ఈరోజు సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాల (తెలుగు మీడియం) మరియు ప్రాథమిక పాఠశాల (ఎస్సీ కాలనీ) పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాల మద్దికుంటలో విద్యార్థులు వారికి విద్యాబుద్ధులు నేర్పిన టీచర్స్ గా తరగతులను నిర్వహించే అవకాశం రావడం అనగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.వారి యొక్క టీచర్స్ ఏ విధంగా ప్రతిరోజు సబ్జెక్ట్ మరియు క్లాసులు నిర్వహిస్తారో తెలిసిందని విద్యార్థులు తెలిపారు,ప్రాథమిక పాఠశాల మద్దికుంట (ఎస్సీ కాలనీ) లో విద్యార్థుల యొక్క కనీస సామర్థ్యాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు బబిత, రేణుక,సిఆర్పిలు నాగరత్నం,రాజేశ్వర్, టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## హెూలీ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చ్ 13)జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహిర్ మండలం లోరేపటి హెూలీ పండుగ మరియు రంజాన్ మాసం లో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఉండడం కొరకు కోహిర్ పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. కోహిర్ పట్టణంలో సర్వమత సమ్మేళనంతో పట్టణంలో శాంతి నెలొల్పాలనే విషయం లో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలపడం జరిగింది. పరమత సహనం పాటించే విదంగా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందికోహిర్ ఎస్ఐ సతీష్

## విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి...

### - ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు పాకాల రాజయ్య



నంగునూరు/సిద్దిపేట, మార్చి 13(తెలంగాణ పత్రిక):విద్యార్థులు చక్కటి క్రమశిక్షణ, పెద్దల పట్ల గౌరవాన్ని కలిగి బాగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని వెల్కటూర్ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు పాకాల రాజయ్య అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి పిల్లలకు పాఠాలను బోధించారు. ఈ కార్యక్రమంలో డీఈవోగా హర్షవర్ధన్, ఎంఈఓ గా సంజయ్, ప్రధానోపాధ్యాయురాలిగా శ్రీనిధి వ్యవహరించి పాఠశాల పనితీరును పర్యవేక్షించారు. ఉపాధ్యాయులుగా శ్రీహిత, భార్గవి, రేణుక, హర్షవర్ధన్, హారిక, ప్రభాస్, సాత్విక, శివరాజ్ వ్యవహరించి పాఠాలు బోధించారు. విజేతలకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు. ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు పాకాల రాజయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వి.సాయి కృష్ణ, ఏ.ఉమామహేశ్వరి, జి.సరిత, ఎం.నాగేందర్ విద్యార్థుల బోధనా పద్ధతులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం



నంగునూరు, మార్చి 13 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని హుస్సేన్ నగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కటి బోధన చేసిన విద్యార్థులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అభినందించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్, ఉపాద్యాయులు శ్రీనివాస్, సీఆర్పీ పెంటయ్య పాల్గొన్నారు.

## లక్కినేని కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర...

కల్లూరు మార్చి 13 (తెలంగాణ పత్రిక)కల్లూరు పట్టణానికి చెందిన నిర్మల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్కినేని కిషోర్ కుటుంబాన్ని గురువారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు, కిషోర్ గారి మాతృమూర్తి ఇటీవల కాలంలో మృతి చెందడంతో,శాంతమ్మ చిత్రపటానికి సండ్ర వెంకట వీరయ్య పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించి, కుమారులు లక్కినేని. వెంకటప్రసాద్ (విశ్రాంతి ఉపాధ్యాయులు), అడిషనల్ నిర్మల్ జిల్లా కలెక్టర్ లక్కినేని కిషోర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు లక్కినేని రఘు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, కొరకొ ప్పు.ప్రసాద్, షేక్ కమ్లి, పెనుబల్లి మండల బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, సోషల్ మీడియా సిహెచ్ కిరణ్ కుమార్, ఉబ్బన వెంకటరత్నం సయ్యద్ రావుఫ్, దార్ల నరసింహారావు, ఖమ్మం పాటి రమేష్, బీరెల్లి పురుషోత్తం, బానోత్ కృష్ణ, రామవరపు ప్రసాద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం ఎక్కడ?

రాజ్యాంగం ఎంత గొప్పదైనా, ఉత్తమమైనదైనా దానిని అమలు చేసే పాలకులు ఉత్తములు కాకపోతే రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరవు' అన్నారు డా. బి.ఆర్.అంబేద్కర్. స్వాతంత్రం వచ్చిన తొలినాళ్లలో పాలకులు స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో పాలన సాగించారు. అందుకే మొదటి పంచవర్ష ప్రణాళిక విజయవంతం అయింది. సాగునీటి ప్రాజెక్టులు, కొన్ని భారీ పరిశ్రమలు దేశంలో నెలకొల్పబడ్డాయి. తర్వాతి పదేళ్ల పాటు కూడా కొంత సానుకూల వాతావరణం కొనసాగినా, రాను రానూ అధికారమే లక్ష్యంగా సాగిన రాజకీయాల కారణంగా పాలన గాడితప్పుతూ వచ్చింది. ఎన్నికల్లో గెలుపు కోసం కుల, మత, ధన ప్రభావాలను నాయక శ్రేణి పెంచి పోషిస్తూ వచ్చింది. దీంతో రాజ్యాంగం అనేది అప్రస్తుతమనే భావన పాలక వర్గాలలో బలంగా ఏర్పడిపోతూ వచ్చింది.రాజ్యాంగం అంటే పెత్తనం చెలాయించే సాధనం కాదని అది కేవలం సమాజంలో అసమానతలను చట్టబద్ధంగా తొలగించి నవ జీవనాన్ని క్రమ పద్ధతులలో నడిపే ఒక మార్గదర్శిగా ఉండాలని' అంబేద్కర్ కోరుకున్నారు. కానీ, ఇన్నేళ్ల స్వతంత్ర పాలనలో అత్యధిక సంఖ్యాకులైన సామాన్య ప్రజానీకం ప్రాథమిక అవసరాలైన నివాసం, విద్య, వైద్యాలకు దూరంగా ఉండిపోయారు. ఈ వర్గాల ప్రజల ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీదనే ఆధారపడుతూ అత్యంత దీన స్థితిలో తమ జీవితాలను వెళ్లదీస్తూ రావటం మనం చూస్తున్నాం. మరోవైపు దేశంలోని రాజకీయ పక్షాలు కుటుంబ పాలన, కుల, మత, వర్గ రాజకీయాల పేరుతో రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మలచుకుంటూ ఇప్పుడున్న పరిస్థితిని మరింత దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీల నేతలు భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలు, దేశపు వాస్తవిక స్థితి, బహుళత్వపు విలువల కంటే.. తమ పార్టీ నేతల మనోభావాలకే పెద్దపీట వేస్తూ వారికి పూర్తి విధేయులుగా మారిపోవటం విషాదం. దీంతో ప్రజల సమస్యలను చర్చించాల్సిన చట్టసభలలో ఎలాంటి చర్చలు లేకుండానే దేశ భవిష్యత్తును నిర్ణయించే బిల్లులు అలవోకగా చట్టాలుగా మారిపోతున్నాయి. తమ కళ్లముందే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నప్పటికీ, తాము ఓటు వేసి గెలిపించిన ప్రభుత్వాలను, పార్టీలను సామాన్య ప్రజలు నిలదీయలేకపోవటం ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్యపు బలహీనతగా మారిపోయింది. స్థానిక పాలనలోనూ ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాల్సినంతగా మన పౌరుల చైతన్యం పడిపోవటంతో.. లోకల్ బాడీ ఎన్నికల్లోనూ సీఎం రాజకీయ ప్రచారం చేయాల్సి వస్తోంది. దీంతో కింది స్థాయిలో.. కొత్త నాయకత్వం రావటం లేదు. ఇదీ మన ప్రజాస్వామ్యం.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు నిండినా, రాజ్యాంగంలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం వంటివి పేదలు, దిగువ వర్గాలకు అందని ద్రాక్షగానే మిగిలాయి. మరోవైపు, పాలక వర్గాల ఒంటెత్తు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలతో.. రాజ్యాధికారంలో తమకు న్యాయమైన వాటా దక్కటం లేదనే అసంతృప్తి దిగువ వర్గాల యువతలో పెరుగుతూ పోతోంది. దేశపు ఉమ్మడి వనరులలో తమ వాటాను తమ కళ్లముందే కార్పొరేట్లకు కట్టబెడుతున్న పాలక వర్గాలను నిలదీయటానికి వారికి వేదికలూ లేకుండా పోతున్నాయి. ఆర్టికల్ 14 సమాజంలో పౌరులందరూ సమానమేనని, ఈ విషయంలో ప్రభుత్వాలు ఎలాంటి వివక్షత చూపరాదని చెబుతోంది. కానీ, ఇప్పట్లో ఇవేవీ బలహీన వర్గాలకు అందేలా కనిపించటం లేదు. సమాజంలో నేటికీ వారు ఏ హక్కులూ లేని, ద్వితీయ శ్రేణి పౌరులుగానే బతుకుతున్నారు. విద్య, ఉద్యోగాల్లో వివక్షత, ఆదివాసీ, గిరిజనులు హక్కుల విషయంలో గళం విప్పిన కార్యకర్తలను అరెస్టు చేసి జైల్లో పెట్టడం జరుగుతోంది. దీంతో రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛ దిగువ వర్గాల ప్రజలకే లేదా? అనే అనుమానం కలుగుతోంది. ప్రైవేటీకరణ కారణంగా ప్రభుత్వ రంగ సంస్థలు మూతబడటం, అందిన కాడికి అమ్మేసే ప్రక్రియ కారణంగా ప్రభుత్వ ఉద్యోగాలే లేకుండా పోవటంతో విద్య, ఉద్యోగాల్లో న్యాయమైన వాటా కోరే వాతావరణమే నేడు లేకుండా పోతోంది. ఉన్న ఉద్యోగాలనూ ఏళ్ల తరబడి భర్తీ చేయకుండా ఎన్నికల ముందు హడావుడి చేయటమే జరుగుతోంది. దీంతో దిగువ వర్గాలనుంచి చదువుకుని పట్టా పుచ్చుకున్న తొలితరం యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఉపాధి లేని విద్య వారి కుటుంబాలను ఆర్థికంగా మరింత కుంగదీస్తోంది.మరోవైపు మనదేశంలో ఎన్నికలు అనేది అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారుతోంది. చట్టసభలు ధనికుల అడ్డాలుగా మారుతున్నాయి. దర్యాప్తు సంస్థలు నిష్పాక్షికతపై నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రభుత్వ బ్యాంకులనుంచి కార్పొరేట్లు తీసుకున్న రూ. 10.72 లక్షల కోట్ల ఋణాన్ని కేంద్రం మాఫీ చేసిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఎకానమీ రెండేళ్ల నాడు వెల్లడించింది. వీటిలో 85 శాతం రుణాలు కార్పొరేట్ కంపెనీలు చెల్లించాల్సినవే కావటం గమనార్హం. మరోవైపు, 2020–21లో బడా కార్పొరేట్స్ లాభం 5.5 లక్షల కోట్లు, 2021–22లో 9.3 లక్షల కోట్లతో దేశంలో గుప్పెడు మందితో కూడిన ప్రభుత్వ అనుకూల సూపర్ రిచ్ వర్గం బలపడింది. దేశంలోని ఒక శాతంగా ఉన్న ధనిక కుటుంబాల చేతిలో 42.5 శాతం, పది శాతం మంది చేతిలో 74.3శాతం, తొంభై శాతం చేతిలో 25.7 శాతం దేశ సంపద కేంద్రీకృతమైంది. విచిత్రంగా దేశంలో సగం జనాభా మొత్తం సంపద విలువ 2.8 శాతానికే పరిమితమైంది. గత రెండేళ్ల నుంచి ఈ సంపద కేంద్రీకృతం కావటం నిలకడగా సాగుతూనే ఉంది. ఈ ఆర్థిక గణాంకాలు భారత ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరుకు అద్దం పడుతున్నాయి. ధేశ జనాభాకు సరిపడా ఉద్యోగాల కల్పన జరగక నిరుద్యోగం పెరిగిపోతుండగా, ఉన్నత విద్యా సంస్థల్లో చదువుకున్న యువత దేశం విడిచి, శాశ్వతంగా విదేశాలకు వలస పోతోంది. ఈ పరిణామాలను చూసినప్పుడు మన స్వాతంత్ర్యోద్యమం, మనం రాసుకున్న రాజ్యాంగపు లక్ష్యాలు నెరవేరలేదనే నిర్వేదం కలుగుతోంది.చట్టసభల్లో గణనీయమైన మెజారిటీ సాధించిన తర్వాత పార్టీలు, అవి ఏర్పరచే ప్రభుత్వాల వైఖరి సామాన్యులను నివ్వెరపరుస్తోంది. ఒకవైపు అంతులేకుండా సాగుతున్న అధికార దుర్వినియోగం, చాపకింద నీరులా సాగే అవినీతి కారణంగా మన రాజ్యాంగం నిర్మించిన వ్యవస్థలను ఒక్కొక్కటిగా కుప్పకూలి పోయే వాతావరణం దేశంలో ఏర్పడుతోంది. ఈ కీలక సమయంలో మరోసారి రాజ్యాంగం, దాని లక్ష్యాల మీద దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారుతున్న పరిణామాల కారణంగా రాబోయే రోజుల్లో సంభవించబోయే పరిణామాల మీద విద్యాధికులు, సామాజిక కార్యకర్తలు, మేధావులు, విశేషించి పౌర సమాజం సమన్వయంతో కలిసి పనిచేయటమే గాక వర్తమాన సమాజంలో సంభవిస్తున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులపై లోతైనఅధ్యయనం జరగాల్సి ఉంది. రాజ్యాంగ వ్యవస్థల మీద దాడి చేస్తున్న శక్తులను ప్రతిఘటించేందుకు, రాజ్యాంగ వ్యవస్థల జవాబుదారీతనాన్ని పెంచేందుకు.. ఇప్పుడు దేశంలో మరిన్ని కొత్త వేదికలు, సరికొత్త కార్యాచరణల అవసరం మరింతగా ఉంది.

## అంతరాలను అధిగమించే ఆనందాల "హెూలీ" - అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం






సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 13 (తెలంగాణ పత్రిక): తెలంగాణ అస్తిత్వం, హెూళి పండుగను పురస్కరించుకుని నేడు గురువారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీ సిద్దిపేట లో "అంతరంగుల ఆనందాల హెూళి" చిత్రాలను ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "హెూలీ హెూలీలరంగా హెూలీ చెమ్మకేళిల హెూళి" "రింగు రింగు పిల్లా రూపులదండా, దండగాదురా దామం "మొగ్గా" గోగులుపుచే గోగులుగాచే ఓలచ్చగుమ్మడి గోగిపువ్వుతెచ్చి రంగుచేసిపూస్తా ఓలచ్చగుమ్మడి" జనపదాలు చిన్నప్పుడు సంతోషాన్ని సంస్కృతి పునరుత్తేజం కల్గించేవి. తెలంగాణ పండుగలకు సీఎం పెద్దపీట వేస్తూ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్నారు. హెూలీ జనచైతన్యాన్ని ఆట పాటలద్వారా సంస్కృతిని జాగృత పరుస్తాయని సహజీవనాన్ని పెంపొందించి శోభాయమానంగా తీర్చిదిద్దుతాయన్నారు. అంతరాలను అధిగమించే అంతరంగుల భాహ్యాపండుగ రంగుల హెూళి, సహజీవన సౌందర్యానికి ప్రతీక అని, ప్రేమానురాగాలు సమత మమత ఆప్యాయతలు పెంపొందించి సుఖసంతోషాలతో ప్రపంచ నలుమూలల్లో ఐక్యతను చాటుతాయని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాంక్షిస్తూ అందరికి హెూలీ కలర్ఫుల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆటపాటల బతుకమ్మ బోనాలు కోలాటం, అసైదూల ఆత్మీయతలే తెలంగాణ శ్రమజీవన పండుగలు. ప్రభుత్వం ఆరోగ్య దృష్ట్యా గుంపులు గుంపులుగా కెమికల్ రంగులు వాడకుండ వాడవాడలా, ప్రకృతి రంగులతో ప్రతి ఒక్కరు ఇంట్లో హెూళి అనందాలనుపంచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఏ. ఎఫ్అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడునహీం రుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్, రూబీనారుస్తుం, మహ్మద్ సాధిక్, ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

### - కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ



నంగునూరు, మార్చి 13(తెలంగాణ పత్రిక):గ్రామాల అభివృద్ధి జరిగితే రాష్ట్రం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీసిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ పేర్కొన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు గురువారం భూమి పూజ చేశారు. నర్మెటలో రూ.25 లక్షలతో, మగ్దూంపూర్ లో రూ.30 లక్షలు, సిద్దన్నపేటలో రూ.30 లక్షలు, పాలమాకులలో రూ.30 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడు తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యమంత్రి అండతో జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖగారి కృషితో సిద్దిపేట నియోజకవర్గంను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే నంగునూరు మండల అభివృద్ధి కోసం నాలుగు కోట్ల ముప్పై లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, నాయకులు బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ, ఎండి.ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు చిలకల రాజిరెడ్డి, కర్ణ కంటి రవీంద్ర చారి, శేరి సురేందర్ రెడ్డి, బొల్లు సంజీవ్, బంగారి నరసింహులు, ఆదిమూలం మైసయ్య, బాగు శ్రీకాంత్ యాదవ్, అనరాజు నాగరాజు, ఎర్ర మహేందర్, జనార్దన్ రెడ్డి, పంగ రాజశేఖర్ రెడ్డి, కుమార స్వామి, ప్రవీణ్, మనోహర్ రెడ్డి, వంశీ, ప్రతాప్, రాకేష్, పవన్, రజని, సన, మోతె కాని అశోక్, రాములు, రంగు అశోక్ గౌడ్, భూపాల్, వరదోలు యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నీటిని ఒడిసి పట్టు.. పంటలు పండించు..

### - సేహగల్ స్వచ్ఛంద సంస్థ నిర్మించిన చెక్ డ్యామ్ ప్రారంభం

### - టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



వెల్దుర్తి, మార్చి 13, (తెలంగాణ పత్రిక ):వృధాగా పోతున్న వర్షపు నీటిని ఒడిసి పట్టి పంటలు పండించుకోవాలని, పంటలు పండించుకోవడానికి వర్షపు నీళ్లు ఎంతో ఉపయోగపడతాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. ఎంతో మంచి సంకల్పంతో మండల పరిధి మానేపల్లి గ్రామ శివారులో సేహగల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మించబడిన చెక్ డ్యామ్ ను గురువారం ఆవుల రాజిరెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మల్లికార్జున్, సునీల్ బాలరాజ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో రాజిరెడ్డి మాట్లాడారు. సకల జీవకోటికి ప్రాణదార జలమును ఒడిసిపట్టి పంటలు పండించుకోవడానికి చెక్ డ్యాం నిర్మాణం చేపట్టి మానేపల్లి మంగళపర్తి ఇరు గ్రామాల రైతులకు ఎంతో మేలు చేశారని కొనియాడారు. సేహగల్ స్వచ్ఛత సంస్థ మెదక్ జిల్లాలోని వెల్దుర్తి మండలంలో మానేపల్లి గ్రామ శివారులో 45 రోజుల్లోనే చెక్ డ్యాం నిర్మాణం చేసి వాడకంలోనికి తెచ్చిన ఘనత వారికేహూ దక్కిందని కొనియాడారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా మరిన్ని కార్యక్రమాలు చేసి ప్రజలకు ఉపయోగంలోనికి తీసుకురావాలని అన్నారు. గ్రంథాల సంస్థహూ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ద్వారా జిల్లాలో గ్రంథాలయాల పునరుద్ధరణ కోసం సహకారాలు అందించి యువతకు అందుబాటులోనికి తీసుకురావడానికి మీ వంతు సహాయ సహకారాలు అవసరమని విజ్ఞప్తి చేశారు. ఈ చెక్ డ్యామ్హూ కాపాడుకోవడానికి మీ గ్రామంలోని కొంతమంది ముందుకు వచ్చి ఏమైనా లోటు పాటు జరిగితే సరి చూసుకునే బాధ్యత మీ గ్రామంపై ఉందని సేహగల్ ప్రాజెక్టు ప్రతినిధులు అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తాసిల్దార్ కృష్ణ ఇరిగేషన్ డి ఈ రాజేందర్మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మన్ కార్యదర్శి తలారి మల్లేశం, మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అడిషనల్ కలెక్టర్




ఏటూరునాగారం(ములుగు) మార్చి13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి అధ్యక్షతన యాసంగి 2024 – 25 కాలము సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కాంట తార్పొలిన్, మంచినీరు ప్రతి కొనుగోలు కేంద్రం నందు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ కూడా అందుబాటులోఉండవలసిందిగా సంబంధిత శాఖ అధికారులకు మరియు స్టేట్ హెూల్డర్స్ కు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రంలో సదుపాయాలను కల్పించవలసిందిగా ఆదేశించినారు. ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి మిల్లు ట్యాగ్ చేయబడిన రైస్ మిల్లు పంపవలసిందిగాఆదేశించారు.ఇందులో వరి కొనుగోలు సేకరణలో భాగస్వాములైన, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పౌర సరఫరాధికారి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ ములుగు, డిస్టిక్ట్ కోపరేటివ్ ఆఫీసర్, డిస్టిక్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్, మేనేజర్ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్, హార్టికల్చర్ ఆఫీసర్, డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్ డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఎఫ్ సి ఐ మేనేజర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు ప్రతినిధులు హాజరయ్యారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు





నంగునూరు, మార్చి 13 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి ఆదర్శ పాఠశాలలో గురువారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అక్కెనపల్లి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నల్ల శ్రీరాములును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



పాలకుర్తి/దేవరుప్పుల మార్చి 13(తెలంగాణ పత్రిక):దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములుని తన స్వగ్రామంలో పరమర్శించిన కాంగ్రెస్ నాయకులు, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ కాంగ్రెస్ నాయకులు , యాకోబ్ రెడ్డి, రాజిరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పై కళాబృందం అవగాహన..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 13: వేసవి ఎండలు పెరిగినందున వడదెబ్బ,పరిసరాల పరిశుభ్రత పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చిన్ననాగారంలో ఆటపాటలతో కళా ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. గిద్దె రాంనరసయ్య, మేరుగు రవీందర్ గౌడ్ కళాబృందం ప్రదర్శించిన సందేశాత్మకమైన ఆట పాట ఆకట్టుకుంది. కార్యక్రమంలో గిద్దె రామ్ నరసయ్య,మెరుగు రవీందర్ గౌడ్,కంబాలపల్లి సత్యనారాయణ,దర్శనం యుగంధర్, రోజా, రాజ్యలక్ష్మి, కీర్తి, గౌరరపు యుగంధర్,ఆరెపల్లి నరేష్,భక్కి యాదగిరి,బోడ పరమేష్,పందుల బిక్షపతి పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో పిఎసిఎస్ ఏర్పాటు చేయాలి..

### సహకార సంఘం చైర్మన్ వెంకన్న గౌడ్.

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 13 :నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలంలో రైతుల సౌకర్యార్థం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( పిఎసిఎస్) ఏర్పాటు చేయాలని కేసముద్రం పి ఎస్ సి ఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ..ఈ మేరకు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారు,ఈ ప్రాంతానికి చెందిన రాష్ట్ర నేత వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసి అభ్యర్థించినట్లు తెలిపారు.పిసి ఎస్ ఏర్పాటుతో కర్షకులకు వ్యవసాయ పెట్టుబడులతో పాటు అనుబంధ రంగాలకు రుణాలు అందుతాయన్నారు.సాగు పంటలకు నాణ్యమైన ఎరువులు,పెస్టిసైడ్స్ సరసమైన ధరలకు పొందుతారని జరిపారు.వేసవి లో ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేసి,అందుకు అనుగుణమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



# ప్రజలు కర్రుకాల్చి వాతలు పెట్టినా... కల్వకుంట్ల కుటుంబం బుద్ధిమారదా.!

## - కాంగ్రెస్ నాయకులు రడం కిరణ్ కుమార్ రావు



సిద్ధిపేట, మార్చి 13(తెలంగాణ పత్రిక): శాసనసభ ఎన్నికలలో చతికిలపడ్డారు.., పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా తెచ్చుకున్నారు... అయినా మీ..కండ్లకు పట్టిన పొరలు, వంటికి పట్టిన అహంకారం పోకుంటే ఎట్లని కాంగ్రెస్ నాయకులు రడం కిరణ్ కుమార్ రావు అన్నారు. బిఆర్ఎస్ పాడెమీద ఉన్న పార్టీ, కేసిఆర్ తెలంగాణలో ఓ..చెల్లనిరూపాయి., ఆయన కొడుకో డ్రామారావు, కూతురు ఓ..జైలుపక్షి, అల్లుడు ఓ..అరుసుడురావు ఇదీ మీ.. ప్రస్తుత చరిత్ర అని ఎద్దేవా చేశారు. తెలంగాణాను నిలువునా ముంచిన మిమ్మల్ని ఇంకా ప్రజలు నమ్ముతారని అనుకోవడం మీ..అవివేకం, తెలివితక్కువత నం, అన్నింటికీ మించి దోచుకొని, దాచుకున్న... డబ్బు వల్ల మీకు వచ్చిన మితిమీరిన అహంకారంతో ప్రవర్తించడం సిగ్గు చేటు అని చెప్పారు. గవర్నర్ ప్రసంగాన్ని అవమాన పరిచే విదంగా కేటీఆర్ మాట్లాడ్డం ఆయన అహంకారానికి పరాకాష్ట అన్నారు. అధికారం పోయి రోడ్డు మీద పడ్డా, డ్రామారావుకు అహంకారం మాత్రం పోవడం లేదన్నారు. ఏ..మాత్రం విజ్ఞత ఉన్నా గవర్నర్‌కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. కాంగ్రెస్ తల్లి, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాలను ప్యాక్ చేస్తామంటూ కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని... మిస్టర్ కేటిఆర్ మిమ్మల్ని తెలంగాణ ప్రజలు ఏడాది క్రితమే ప్యాక్ చేసి, ఎర్రవల్లి ఫాంహౌస్ కు పార్శిల్ చేసారని మరిచిపోయారన్నారు. దమ్ముంటే విగ్రహాలపై చేయి వేసి చూడు... కాంగ్రెస్ కార్యకర్తలు బట్టలూడదీసి ఉరికించి కొడతారు. రెచ్చగొట్టే మాటలు మాట్లాడి కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దన్నారు. రైతు రుణ మాఫీ లెక్కలు తెలియకుండా కేటీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారని అన్నారు. కేటీఆర్, హరీష్ రావు లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుంది, అరిచి గోల పెడితే నిజం అబద్ధం కాదని, రాష్ట్రంలో అభివృద్ధిని అరుపులతో, కేకలతో ఆపలేరని ఆ..ఇద్దరూ తెలుసుకోవాలని అన్నారు. కేసిఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం ఒక ఏటీఎంలా ఉపయోగపడింది తప్పా, ఎవ్వరికీ అంతగా ఉపయోగపడిందే లేదన్నారు. ఓడిన బాదలో ఉన్నారు... తప్పులు తెలుసుకొని చెంపలు వేసుకొని తెలంగాణ ప్రజలను క్షమాపణ కోరుతారని, ప్రజల ఆశీస్సుల బలంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో జరుగుతున్న ప్రజాపాలనకు, ప్రతిపక్ష హెూదాలో ప్రజలకు ఉపయోగపడే సలహాలు ఇస్తారని ఇంతదాకా చూసాం..., కానీ ఎప్పుడు ప్రభుత్వం పడిపోతుందా, తమ దోపిడిరాజ్యం మళ్ళీ ఎప్పుడు వస్తుందా అనే ఆతృతతో రోజుకో రాద్ధాంతం చేస్తున్న కల్వకుంట్ల కుటుంబాన్ని, బిఆర్ఎస్ పార్టీని ఇంకా క్షమించేది లేదు.., వేదిక ఏదైనా పదిసంవత్సరాల వాళ్ళ పాలనకాలంలోని పాపాలను ఎండగడుతాం అన్నారు. ప్రజాసంక్షేమం కోసం మంచి సలహాలు మీరు ఇచ్చిన తీసుకుంటాం..., ప్రజలచేత బహిష్కరించబడిన కల్వకుంట్ల కుటుంబ సభ్యులారా.. మీరు అనవసరంగా, ఆధారరహితంగా నోరుజారితే మాత్రం... తీవ్రతతో ఎక్కడికక్కడ తిప్పికొడతాం.. ..,ఎండగడతాం.., మీ వెంటపడుతాం అని హెచ్చరించారు.

# ఓంకార్,బి.ఎన్ రెడ్డి ల పేర్లను వాడితే ఉపేక్షించేది లేదు

## -పార్టీ ఎదుగుదలను జీర్ణించుకోలేకే అధినాయకత్వంపై ఆరోపణలు -ఎం సి పి ఐ పేరుతో ఆర్థిక దోపిడీకి పూనుకోబోతున్న పార్టీ బహిష్కృత నేతలు - ఓంకార్, బి. ఎన్ వారసులను ప్రజలే గుర్తించి- పార్టీ ద్రోహులకు బుద్ధి చెబుతారని ఎం సి పి ఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ వెల్లడి

నర్సంపేట మార్చి 13 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అమర జీవి మద్దికాయల ఓంకార్,బి. ఎన్. రెడ్డి ల పేర్లను ఉపయోగిస్తూ పార్టీ బహిష్కృత అరాచక వాదులు ఎం సి పి ఐ పేరుతో చేస్తున్న అరాచక ఆగడాలను చూస్తూ ఉపేక్షించేది లేదని ఎం సి పి ఐ యు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ హెచ్చరించారు. నర్సంపేట పట్టణం లోని పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో పార్టీ సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ హాజరై మాట్లాడుతూ... అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్దికాయల ఓంకార్ నాయకత్వంలో 1984 నుండి 2006 మధ్యకాలంలో మొదటగా ఎం సి పి ఐ గా వరంగల్ జిల్లాలో నర్సంపేట కేంద్రంగా ఏర్పడి, అనతి కాలంలోనే ఓంకార్ ఉద్యమ సహచరులతో కలసి ఎం సి పి ఐ గా దేశవ్యాప్తంగా పార్టీని విస్తృతం చేయడంలో అసెంబ్లీ టైగర్ ఓంకార్ సఫలీకృతులు అయ్యారని, సైదాంతిక విభేదాలతో చీలిన కమ్యూనిస్టు నాయకులను ఏకం చేసి వామపక్ష ఉద్యమాలను దేశంలో బలోపేతం చేయడానికి పార్టీ చివరన యూనిటీ అనే పదాన్ని జోడించారని, దీనిని పార్టీ నుండి బహిష్కరణకు గురైన పానుగంటి నర్సయ్య,సింగతి సాంబయ్య, మొగిలిచర్ల సందీప్ తదితర ఆర్థిక అరాచవాదులు పార్టీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పార్టీ అధినాయకత్వంపై ఎం సి పి ఐ పేరుతో నర్సంపేటలో ఏకమై తీవ్రమైన ఆరోపణలు చేయడం వారి దివాలా కోరు రాజకీయ రాక్షసత్వానికి నిదర్శనమనిఅన్నారు. అమరజీవి ఓంకార్, బి ఎన్ రెడ్డి ల పేర్లను వాడే నైతిక హక్కు వారికి లేదని, ఆ మహానుభావుల నిజమైన వారసులు ఎవరనేది సరైన సమయంలో సరైన గుణపాఠం ప్రజలే చెబుతారని, అందుకు ఓంకార్, బి ఎన్ రెడ్డి ల నిజమైన వారసులు సిద్ధంగా ఉన్నారని, ఇప్పటికీ చాలా ఓపికగా పార్టీ శ్రేణులు ఉన్నాయని, త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీని, పార్టీ నాయకత్వాన్ని అసత్య ఆరోపణలతో ప్రచారం చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజాక్షేత్రంలో శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, మండల కార్యదర్శులు సింగతి మల్లికార్జున్, కలకొట్ల యాదగిరి, దామ సాంబయ్య, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయానికి 20 శాతం నిధులు కేటాయించాలి

## - ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి - రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా, పంటలకు బోనస్ తక్షణమే అమలు చేయాలి- పంటల మద్దతు ధర, ఉత్పత్తి ఖర్చుల నియంత్రణ చట్టం చేయాలి- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




నర్సంపేట మార్చి 13 (తెలంగాణ పత్రిక) సమాజ మనుగడలో ప్రధాన భూమిక పోషిస్తున్న వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ పాలకులు బడ్జెట్లలో తగిన నిధులు కేటాయించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతుల సంక్షేమాన్ని విస్మరించడం ఆందోళన కలిగిస్తున్నదని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతుల వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికీ పాలకులకు మాత్రం రైతుల వ్యవసాయంపై పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మధ్య దళారులు వ్యాపారులు సిండికేట్ అయి దోచుకుంటున్న పండిన పంటలకు సరైన ధరరాక తెచ్చిన అప్పులు తీరక అనేక అవస్థలు పడుతున్న రైతుల గోస ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. రైతుల భూములను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేట తెల్లం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న సన్నకారు రైతుల వ్యవసాయానికి ప్రోత్సాహకాలు ప్రకటించకుండా కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధంగా రాయితీలు సబ్సిడీలు మాఫీలు ఇస్తున్నారని ఈ క్రమంలో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటూ రైతు కుటుంబాలు దిక్కులేని పరిస్థితిలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 52 శాతం మందికి ఉపాధి అవకాశాలు కేవలం వ్యవసాయ రంగంలోనే లభిస్తున్న పాలకులు మాత్రం ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం రైతులకు ఆశాజనకమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తాత్సారం చేస్తూ మోసం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 20% బడ్జెట్ వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. ఎన్నికల్లో చెప్పినట్లు రైతులకు ఇచ్చిన హామీల అమలుకు ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ, రైతులందరికీ రైతు భరోసా, పత్తి మిర్చి వరి మొక్కజొన్నలకు క్వింటాకు వెయ్యి రూపాయల తగ్గకుండా బోనస్, 55 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు 5000 రూపాయల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు జిల్లా నాయకులు నాగెల్లి కొంరయ్య ఐతం నాగేష్ సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం గోనె రాంచందర్ బుడిమె సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి సత్తమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్న నియోజక వర్గ ఇంచార్జి ఝాన్సి రెడ్డి

పాలకుర్తి/జనగాం,మార్చి 13(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి కొమ్మూరి సత్తమ్మ మంగళవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. వారి మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఈ వార్త తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గహ మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామానికి చేరుకుని, వారి పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..కొమ్మూరి సత్తమ్మ మరణం ఎంతో బాధాకరం వారి కుటుంబానికి, స్నేహితులకు భగవంతుడు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుటుంబానికి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటాము అని అన్నారు. ఝాన్సీ రెడ్డి వెంట.. బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు కుమారస్వామి, నల్లా శ్రీరాములు, సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మరణించిన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# పిల్లల పార్లమెంటు ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ - యానిమేటర్ కీసరి ప్రసాద్



వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 13. వాజేడు మండల కేంద్రంలోనే చిన్న గొల్లగూడెం గ్రామంలో ఉన్న ఎంపీపీ ఎస్ స్కూల్ లోనే గత కొన్ని సంవత్సరాల నుండి కాపేడ్ స్వచ్ఛంద సంస్థ స్కూల్లో ఉన్న పిల్లలకు పిల్లల పార్లమెంట్ ఏర్పాటు చేసి. వాళ్లకు లీడర్ షిప్ లక్షణాలు, పిల్లల హక్కులు, పిల్లలకు చదువుపై అవగాహనము,పరిసరాల పరిశుభ్రత గురించి, ఉచితంగా నేర్పిస్తూ. వాళ్లకు మంచి నాలెడ్జి పెంపొందిస్తున్నారు. అయితే పిల్లలకు పొదుపు గురించి వివరిస్తూ పొదుపు ఏ విధంగా చేసుకోవాలని దాని గురించి. మీ తల్లిదండ్రులు ఇచ్చిన ఒక్క రూపాయి గాని రెండు రూపాయలు గాని, కొనుక్కొని తినకుండా ఆ యొక్క రూపాయి పిల్లల పార్లమెంటు ద్వారా పొదుపు చేయాలని. ప్రతినెల ఇలా పొదుపు చేస్తూ. మీ గ్రామంలో ఎవరికైనా బాగోలేకపోతే ప్రతి నెల పొదుపు చేస్తూ ఆ యొక్క పొదుపు డబ్బులు కొంత ఆర్థిక సహాయం చేయాలని పిల్లలకు నేర్పించడం జరిగింది. ఈరోజు చిన్న గొల్లగూడెం గ్రామంలోనే తిప్పనపల్లి శ్రీరాములు అనే వ్యక్తికి గత కొన్ని రోజుల నుండి కాలు విరిగి నడవలేని పరిస్థితిలో ఉండటం వలన ఎంపీపీ స్కూల్ పిల్లల ద్వారా ఏర్పడు చేసిన పిల్లల పార్లమెంటు ద్వారా ఆ యొక్క వ్యక్తి కి కొంత నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రసాద్,స్కూల్ టీచర్, ఆయమ్మ పాల్గొనటం జరిగింది.

# ఘనంగా శ్రీ సరస్వతి సహిత సోమ లింగేశ్వర స్వామి దేవాలయ మొదటి వార్షికోత్సవం



ధర్మసాగర్ మార్చి 13 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం, రాయగూడెం గ్రామంలో ప్రముఖ వాస్తు శిల్పి పండితుడు రామగిరి సోమలింగం ఆచార్యులు చే నిర్మించబడి రెండవ బాసర పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన శ్రీ సరస్వతి సహిత సోమలింగేశ్వర స్వామి దేవాలయ మొదటి వార్షికోత్సవం గురువారం ఘనంగా దేవాలయ ప్రధాన అర్చకులు ఎర్రోజు వీరన్నచార్యులు విక్రమాచార్యులు ఇదిలాపురం నరేంద్ర ఆచార్యులు శివాలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం రుద్ర హెూమం శివపార్వతుల కళ్యాణం నిర్వహించి భక్తులకు ఆశీస్సులు అందించడం జరిగింది. సరస్వతీ సహిత సోమలింగేశ్వర స్వామి మొదటి వార్షికోత్సవానికి విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్ మోహన్ విచ్చేసి మాట్లాడుతూ జీవితంలో ఇటువంటి పుణ్యక్షేత్రాలు దర్శించుకునే అవకాశం రావడం మహాభాగ్యంగా భావిస్తున్నానని సోమలింగేశ్వర స్వామి సరస్వతి దేవాలయాలు నిర్మించిన రామగిరి సోమలింగంకు సోమలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని పది ఎకరాల స్థలంలో దేవాలయ అభివృద్ధి దినదినం జరుగుతుందని అన్నారు. ఎదుటి వాళ్లకు మనం మంచి చేయకున్నా చెడు మాత్రం చేయకుండా జీవించాలని అన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం బిసి జేఏసీ కుందారం గణేష్ ఆచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ జాతిరత్నం వాస్తు శిల్పి రామగిరి సోమలింగం ఆచార్యులు భారతదేశానికి ఆదర్శంగా సరస్వతి దేవాలయం సోమలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మించడం సంతోషదాయకమైన విషయమని ఇది చారిత్రక నిర్ణయం అని సమాజంలో అందరూ బాగుండాలని కోరుకునే జాతి విశ్వబ్రాహ్మణ జాతి అని బీసీ రాష్ట్ర సంఘం తరఫున సహాయ సహకారాలు దేవాలయ నిర్మాణాలకు అందిస్తామని తెలిపారు. ఈ దేవాలయాలు రెండు తెలుగు రాష్ట్రాలకు ఆదర్శ దేవాలయాలు గా తయారవుతాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాకు ఒక 5ఎకరాల భూమి హైదరాబాదులో 100 కోట్ల ప్రాజెక్టు నిర్మాణానికి ఇచ్చాడని భారత దేశంలో ఎక్కడా లేని విధంగా దానికి కూడా వాస్తు శిల్పి రామగిరి సోమలింగం ఆచార్యులు ఆలోచనలోనే నిర్మించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని రాజధానిగా తీసుకొని దక్షిణ భారతదేశాన్ని కాకతీయులు పరిపాలించారని ఓరుగల్లు శివాలయాలకు శైవానికి ప్రాముఖ్యత ఇచ్చిన నగరం అని ప్రపంచమంతా తిరిగి వచ్చిన వాస్తు పండితుడు రామగిరి సోమలింగం సోమలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మించిన శివలింగం లో కాకతీయుల శిల్పకల కనబడుతుందని సనాతన ధర్మాన్ని కాపాడడంలో విశ్వబ్రాహ్మణ జాతి ముందుంటుందని దానికి ప్రతికే ఈ దేవాలయం అని కొనియాడారు. ఈ దేవాలయం నిర్మించినందుకు రామగిరి సోమలింగంకు శుభాకాంక్షలు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రత్నయ్య ఆచారి మహేష్ చారి లక్ష్మయ్య చారి వలబోజు నరసింహాచారి సదనాచారి తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతర ఏర్పాట్ల పనులు పరిశీలించిన సిఎఫ్ఓ ఆర్.సునీత

## - కొమ్మాల లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ - జాతర ఏర్పాట్ల పనులు పరిశీలన.

వరంగల్ జిల్లా మార్చి 13 (తెలంగాణ పత్రిక) నేటి నుండి ప్రారంభం కానున్న కొమ్మాల లక్సినరసింహస్వామి జాతర ఉత్సవాల నేపథ్యంలో జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సిఎఫ్ఓ కొమ్మాల పండుగా ముఖ్య కార్యనిర్వహణ అధికారిని ఆర్ సునీత గురువారం అందుకు సంబంధించిన పనులకు పరిశీలించారు. ముందుగా కొమ్మాల లక్ష్మి నరసింహస్వామిని దేవాలయ ఈ.ఓ నాగేశ్వర్ రావుతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు రామాచర్యులు,విష్ణు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురకాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రావును ఆదేశించారు. కాగా జాతర పూర్తయ్యే వరకు ఎప్పటికప్పుడు నిర్వహణ పట్ల సమీక్షా చేయనున్నట్లు సిఎఫ్ఓ ఆర్ సునీత తెలిపారు. జాతరలో ఏర్పాట్లు పూర్తి...ఈ.ఓ నాగేశ్వర్ రావు.. నేటి నుండి ఈ నెల 20 వరకు జాతర నిర్వహణ ఉంటుందని అలాగే వచ్చే నెల మొదటివారం వరకు కొనసాగే అవకాశం ఉందని కొమ్మాల లక్ష్మినరసింహస్వామి దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున జాతరలో భక్తులకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. దేవాలయ పరిసర ప్రాంతాలలో అదనంగా విద్యుత్ లైట్ల ఏర్పాట్లు పూర్తైందన్నారు. జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గీసుకొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కోసం 400 సిబ్బందితో పోలీస్ కమిషనరేట్ కేటాయించిందని ఈ.ఓ వివరించారు. జాతరలో ఎలాంటి పారిశుధ్యం లోపించకుండా స్థానిక గ్రామ పంచాయితీ సిబ్బందితో పాటు గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ నుండి 20 మంది పారిశుధ్యం కార్మికులను కేటాయించడం జరిగిందన్నారు. అలాగే దేవాలయం పరిదిలో మండలంలోని అదనంగా గ్రామ పంచాయితీల కార్యదర్శులు ఉన్నతాధికారులు కేటాయించారని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో దేవాలయ మాజీ చైర్మన్,ఆలయ సేవకులు వీరాటి రవీందర్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిలి ప్రభాకర్,అర్చకులు ఫణిందర్, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




వరంగల్, జిల్లా మార్చి 13 (తెలంగాణ పత్రిక)మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు.జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు.ఈ సమావేశంలో తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సు





వరంగల్ జిల్లా మార్చి 13 (తెలంగాణ పత్రిక) మహిళలు మానవ అక్రమ రవాణా పట్ల అవగాహనతో కూడిన అప్రమత్తత కలిగి ఉండాలని సంగెంఎస్సై నరేష్ తెలిపారు.శాంతి మండల సమాఖ్య ఆఫీసులో వివోఏలకు,వివో అధ్యక్షులకు మానవ అక్రమ రవాణాపై ఏర్పాటుచేసిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మన చుట్టూ ఉండే మోసపూరిత మనుషులే అమాయక ప్రజలను టార్గెట్ చేసి బాండెడ్ లేబర్ గా, సెక్స్ వర్కర్ గా మారుస్తున్నారని తెలిపారు. ప్రజల పేదరికాన్ని ఆసరా చేసుకొని, అమాయకపు నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలను,బాలబాలికలకు ఉద్యోగ అవకాశాల పేరుతో డబ్బు ఆశ చూపి సెక్స్ వర్కర్లుగా,బాండెడ్ లేబర్లుగా వివిధ మెట్రోపాలిటన్ నగరాలలో అమ్ముచున్నారని తెలిపారు. అభంశుభం తెలియని చిన్నారులను సైతం కిడ్నాప్ చేసి భిక్షాటన కోసం అవయవాల మార్పిడి కోసం లైంగిక వాంఛ తీర్చుకోవడం కోసం మానవ అక్రమ రవాణా కు పాల్పడుతున్నారని తెలిపారు. కావున స్వయం సహాయక సంఘాలలోని మహిళలు వారి నెలవారి మీటింగ్లలో ప్రత్యేక ఎజెండాగా మానవ అక్రమ రవాణా ను చేర్చుకొని గ్రామీణ ప్రాంతంలోని ప్రజలను అవగాహన కల్పించుటకు వివోఏలు నడుంబిగించాలని తెలిపారు. వివోఏలకు ప్రతి కుటుంబంతో మంచి సంబంధాలు కలిగి ఉంటారు, కావున అన్ని కుటుంబాలలో ఈ మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించుటలో ముఖ్యపాత్ర పోషించాలని తెలిపారు. మానవ అక్రమ రవాణా ఆధునిక బానిసత్వంగా పేర్కొనవచ్చు అని తెలిపారు. లైంగిక వ్యాపారం కూడా ఒక పరిశ్రమలాగా అభివృద్ధి చెందుతుంది, కావున దీని పట్ల ప్రజలు చైతన్యంతో మెదలాలని తెలిపారు. ఇట్టి విషయంలో స్వయం సహాయక సంఘాల లీడర్లకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఎస్ఐ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు కళ్యాణి కార్యదర్శి రాజమణి ఎపిఎం దుంపేటి కిషన్ సీసీలు కుమారస్వామి రాజయ్య కృష్ణమూర్తి సురేష్ ఏలియా ఆఫీస్ సిబ్బంది కృష్ణ సుజాత శివరాజ్ వివో ఏలు కృష్ణవేణి విజయ మంజుల రాణి సువర్ణ మొదలగు వారు పాల్గొన్నారు

# సంగెం మండల కేంద్రంలోలిరిలే నిరాహారదీక్ష



వరంగల్ జిల్లా మార్చి 13 (తెలంగాణ పత్రిక) దీక్షలో ఎంఎస్ పి జాతీయ నేత ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి దళిత రత్న అవార్డు గ్రహీత మంద కుమార్ మాదిగ.వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగలు మాట్లాడుతూ. ఎస్సీల వర్గీకరణకు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో చట్టం తీసుకొచ్చి మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఆగస్టు 1వ తేదీన సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలే అమలు చేయాలని తీర్పు ఇవ్వడం జరిగింది .సిఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ప్రకారం విద్య ఉద్యోగ రంగాలలో ఎస్సీల వర్గీకరణ అమలు చేస్తానని. ఉద్యోగ రంగాలలో ఎస్సీల వర్గీకరణ అమలు చేస్తానని. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లో కూడా వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాలు భర్తీ చేస్తానని అవసరమనుకుంటే ఆర్డినెన్సు తీసుకొచ్చి ఎస్సీల వర్గీకరణ ప్రకారం ఉద్యోగుల భర్తీని చేస్తానని హామీ ఇచ్చి. ఎస్సీల వర్గీకరణ లేకుండా గ్రూప్1.గ్రూప్ 2.గ్రూప్ 3. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ వివిధ డిపార్ట్మెంట్ లో ఉద్యోగ నియామకాలు విడుదల చేసి మాదిగలకు ఉద్యోగాలు రాకుండా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేయడం జరిగింది. ఉద్యోగాల భర్తీ నిలిపి వేయాలని వెంటనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసి ఎస్సీల వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఎస్సీల వర్గీకరణ లేకుండా ఉద్యోగాల భర్తీ చేస్తే సిఎం రేవంత్ రెడ్డి ని భూస్థాపితం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో గుండేటి లావ్ కుమార్ మాదిగ. బొజ్జ సురేష్ మాదిగ. కొలకనూరి యాకయ్య మాదిగ. మెట్టుపల్లి శేఖర్ మాదిగ జన్ను యాకయ్య మాదిగ. బొట్టు శ్రావణ్ మాదిగ మెట్టుపల్లి సుశాంత్ మాదిగ. మెట్టుపల్లి బబ్బులు మాదిగ మెట్పల్లి యాకయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.



ఏటూరునాగారం(ములుగు) మార్చి13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఉన్న ఈవీఎం గోదాములను గురువారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ఎన్నికల సంఘానికి సమగ్ర నివేదికను పంపిస్తున్నామని తెలిపారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవిఎం గదులను, అక్కడ భద్రత ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ భాస్కర్,రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని ఘనంగా నిర్వహించిన, టిఆర్ఎస్ మహిళా నాయకురాలు సింధు తపస్వి.





కొత్తగూడెం ఆర్ సి మార్చి 13 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని.టిఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు సింధు తపస్వి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు. సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారిణి టిఆర్ఎస్ మహిళా నాయకురాలు సింధు తపస్వి ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణంలో వృద్ధుల మరియు అనాధ శరణాలయంలో కవిత పుట్టినరోజు జరపడం జరిగింది ఈ వేడుకలకి వనమా రాఘవేంద్రరావు, ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది,ఈ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరావు, టౌన్ ప్రెసిడెంట్ రాజు గౌడ్ , మండల రూరల్ అధ్యక్షులు పూసల విశ్వనాథం ,మల్లెల శ్రీరామ్ మూర్తి , యువజన నాయకులు అఖిల్ మహర్షి,బి ఆర్ ఎస్ వి టౌన్ ప్రెసిడెంట్ జూపల్లి దుర్గాప్రసాద్, మధు యాదవ్, యశ్వంత్, ఖాదర్ బాబా పాల్గొన్నారు

# కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

### -బీసీ సబ్ ప్లాన్ పై అసెంబ్లీలో ప్రభుత్వ విధానాన్ని ప్రకటించాలి

### -బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,13తెలంగాణ పత్రిక): రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని, కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవసారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెడుతుందని, మొదటి బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి రెండు లక్షల 91 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ఉంటే అందులో కేవలం 9,200 కోట్లు మాత్రమే కేటాయించి అందులోనూ రెండు శాతం నిధులు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. గత బడ్జెట్ మీటింగ్ సమయంలో బీసీ గణంకాలు అందుబాటులో లేనందున తక్కువ నిధులు కేటాయించారన్న వేణుగోపాల్ గౌడ్ బీసీల జనాభా 56 శాతం ఉన్నారని ప్రభుత్వం అధికారికంగా తేల్చిన నేపథ్యంలో జనాభా ప్రకారం బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. అలాగే బీసీ సబ్ ప్లాన్ కు 50 వేల కోట్లు కేటాయించాలని, బీసీ, ఎంబీసీ, సంచార జాతుల కార్పొరేషన్లకు 5000 కోట్లు కేటాయించాలని, 24 బీసీ కులాల ఫెడరేషన్లు కొనసాగుతున్నందున ప్రతి ఫెడరేషన్ కు 100 కోట్లు కేటాయించాలన్నారు. అలాగే బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 7000 కోట్లు, సంక్షేమ కాలేజీ హాస్టళ్లకు, బీసీ గురుకులాలకు సొంత భవనాలు కట్టించాలన్నారు. పూలే ఓవర్సీస్ విదేశీ విద్య నిధులను ఇప్పటివరకు విడుదల చేయలేదని, తక్షణమే పూలే విద్యా నిధికి ప్రతి సంవత్సరం 100 కోట్లు కేటాయించాలన్నారు. అలాగే బీసీ కులాల్లోని 80 కులాలకు ఆత్మగౌరవ భవనాలు ఆదిలోనే నిలిచిపోయాయని, వాటి నిర్మాణానికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో బీసీల వాటా పై ఈనెల 16న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ మేధావులు, బీసీ సంఘాలు, కుల సంఘాలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి నిధులపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలకు నివేదికిస్తామన్నారు.

# కుల గణన ఆవశ్యకత ఆదివాసీల బాధ్యత

### -సమినార్ కు ఏఐసీసీ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్-పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చిన ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, ఈనెల 17 ,18, 19 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగే, కులగనన ఆవశ్యకత ఆదివాసుల బాధ్యత. వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలు అనే అంశంపై, ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న సెమినార్ లో, ఏఐసిసి తెలంగాణ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ పాల్గొంటుండగా, రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యంగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ కోరారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. దేశంలోనే తొలిసారి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, శాస్త్రీయంగా కులగనన జరిగిందని, దేశవ్యాప్తంగా కులగనన చేయాల్సిన డిమాండ్ పెరిగినందున, తెలంగాణ ప్రభుత్వం ఘనతను బలహీనపరచడం కోసం, భాజపా వంటి పార్టీలు కుట్ర చేస్తున్నాయని బీసీ సంఘాలు కూడా వాటి ట్రాప్ లో పడిపోతున్నాయని, ఈ విషయంలో కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలని, ఈనెల 17 18 19 తేదీల్లో వికారాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ట్రైబల్ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు, మహబూబాబాద్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ భూక్యపద్మ తెలిపారు.

# పెటా టిఎస్..ఘనంగా మహిళా దినోత్సవం మహిళా పిఈటిల సేవలపూర్వం..

### - పెటటిఎస్ అధ్యక్షులు రాఘవరెడ్డి



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 13: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళా వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సేవలు అపూర్వమైనవని పేట టిఎస్ అధ్యక్షులు రాఘవరెడ్డి ప్రశంసించారు. మహబూ బాబాద్ జిల్లా తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (పెటా టిఎస్) ఆధ్వర్యంలో మండల కేంద్రం నెల్లికుదురు అమూల్య గార్డెన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా పి ఇ టి లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.దీనికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ..మహిళా శక్తి గొప్పదనాన్ని కొనియాడారు.పీఈటీల అప్గ్రేడేషన్ కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురు చూశామని ప్రస్తుత ప్రభుత్వం స్కూల్ అసిస్టెంట్ హోదా దక్కే విధంగా చేసిందని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సంఘం చేసిన కృషిని శ్లాగించారు.కార్యక్రమంలో ఎంఈఓ రాందాస్,జిల్లా డివైఎస్ఓ,ఒ జ్యోతి, ఉమ్మడి జిల్లా పెటా టిఎస్అధ్యక్షులు,ఏ ప్రవీణ్,హనుమకొండ భూపాలపల్లి కార్యదర్శులు డి కుమార్,జి సురేష్,సిహెచ్ ఐలయ్య,కొప్పుల శంకర్, డి విజయచంద్ర, బిక్షపతి, ప్రభాకర్, ఇమామ్, మల్లయ్య, వివిధ పాఠశాలల పి ఈ టి లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన వనమా



కొత్తగూడెం ఆర్సి మార్చి 13 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం పట్టణంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ మంత్రి శ్రీ వనమా వెంకటేశ్వరరావు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి, బతుకమ్మ పండుగను రాష్ట్రం నలుమూలల వ్యాప్తింపచేసిన ఉక్కు మహిళ ఎమ్మెల్సీ కవిత అని, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వాటిని ఎదుర్కొంటూ ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్సీ కవిత కి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి వనమా.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపిపీ బుఖ్య సోనా, మాజీ కౌన్సిలర్ రుక్మేందర్ బండారి, అంబుల వేణు, వేముల ప్రసాద్, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకే నాయకకులు కాపు కృష్ణ, కూసాని వీరభద్రం, మాజీ కోఆప్షన్ సభ్యులు దుడల బుచ్చయ్య, ఆరిఫ్ ఖాన్, మాజీ సర్పంచ్ మోతి, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ (సంపు ), పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్సేన్, నవతన్, పూల రవీందర్, బాచి, నిజాం, వినోద్, కరాటే శ్రీనివాస్, అచ్చ నరేందర్, నరకట్ల శేఖర్, పెయింటర్ రాజేష్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, నాగమణి, మునిలా, శివ, జయరాం, పెల్లి కుమార్, జానీ, శ్యాంసుందర్, దూడల కిరణ్, తుమ్మ వెంకటేశ్వర్లు, శివ, రాజు, నాగబాబు, రామకోటి, భువనగిరి శ్రీకాంత్, మహేష్, కొయ్యడ శీను, బంధుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రం ఎంఇఒ పరిశీలన.. వసతులపై'రూపారాణి'సంతృప్తి..




(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 13: మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన 10 వ,తరగతి వార్షిక పరీక్షల కేంద్రాన్ని స్థానిక ఎం ఈ ఓ జంగా రూపా రాణి సందర్శించి వసతులను పరిశీలించారు. స్వయంగా పాఠశాలకు హెచ్ఎం బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రంలో పరీక్షార్థులకు సరియైన బల్లలు,విద్యుత్తు,మంచినీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.కార్యాలయా నికి సీసీ కెమెరాలు బిగించామన్నారు.టోటల్ గా 127 మంది ఎగ్జామ్ రాయనున్నట్లు చెప్పారు.జడ్పీహెచ్ఎస్ కు చెందిన టెన్త్ విద్యార్థులు 49 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయానికి చెందిన 78 మంది బాలికలు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,13(తెలంగాణ పత్రిక):యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు నిధులు మంజూరుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సువిశాల స్థలంలో ఇంటర్నేషనల్ స్థాయి విద్యకు దీటుగా నిర్మించాలని ఆదేశించారు. భూపాలపల్లి జిల్లాలో నియోజకవర్గానికి రూ. 200 కోట్లు మంజూరు అయ్యాయి. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణ రావు మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అవసరం అయిన అన్ని భాద్యతలు తీసుకుంటాం అని నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కి మరియు ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణ రావు కు ధన్యవాదాలు తెలిపారు.

## సుధా స్కూల్ లో ఘనంగా ఫ్రూట్స్ డే



పాలకుర్తి,మార్చి13(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా స్కూల్లో గురువారం రోజు ప్రీ ప్రైమరీ విద్యార్థులతో ఫ్రూట్స్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ఫ్రూట్స్ ఆకారంలో తయారై వచ్చి వాటి విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులను అభినందిస్తూ వారికి ఆయా పండ్ల యొక్క విశిష్టతను, వాటిని తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని, అందరూ తప్పకుండా తినాలని వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నీలిమాతో పాటు ప్రీ ప్రైమరీ టీచర్లు మారోజు జయశ్రీ, అనిత, చైతన్య, మమత, సంధ్య, రేణుక , శైలజ తదితరులు పాల్గొన్నారు.

## జమాయిల్ ప్లాంటేషన్ లో పట్టపగలే ఎగిసిపడుతున్న మంటలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలంలోని మడగూడెం, వెంకమ్మ గుంపు గ్రామాల మధ్యన గల, ప్రధాన రహదారి పక్కనే ఉన్న జామాయిల్ ప్లాంటేషన్ లో పట్టపగలే ఎగిసి పడుతున్న వంటలు. అటవీ ప్రాంతం మొత్తం మంటలు చుట్టు ముట్టాయి. ఈ మంటల నుండి అటవీ ప్రాంతాన్ని అటవీశాఖ అధికారులు కాపాడలేక పోతున్నారా? లేదా నిర్లక్ష్యమా? అడవి అంతా ఇలాగే కాలుకుంటూ పోతే, అడవిలో ఉన్న మొక్కలతో పాటు, అనేక రకాల జీవరాసులు, కంటికి కనిపించని సూక్ష్మజీవులు, గాలిలో ఎగిరే పక్షుల పిల్లలు సైతం, వాటి గుడ్లు, నేలపైన ప్రాకే జీవరాసులు, వాటి పిల్లలు ఇలా అనంత కోటి జీవరాసులు మొత్తం మంటల్లో అరుస్తూ, అరవలేని ప్రాణులు సజీవంగా మంటల్లో కాలిపోతుంటాయి. అడవిని కాపాడే అటవీశాఖ అధికారులు. ఆ మంటల నుండి అనేక రకాల జీవరాశులను కాపాడే విధంగా తగిన చర్యలు తీసుకొని, వాటిని కాపాడాలని వన ప్రేమికులు కోరుకుంటున్నారు.

# కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఉత్సవ కమిటీ ఏర్పాటు

### - ఉత్సవ కమిటీ చైర్మన్ గా కడారి రాజు యాదవ్ ఎన్నిక..
### - ప్రమాణ స్వీకారం చేయించిన దేవాలయ ఈ.ఓ నాగేశ్వర్ రావు




వరంగల్ జిల్లా మార్చి 13 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఉత్సవ నూతన కమిటీని 13 మంది సభ్యులతో ఏర్పాటు చేస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నూతన ఉత్సవ కమిటీ సభ్యులుగా కడారి రాజు యాదవ్, లావుడ్యా రాజన్న, కోల వేణు, కేలోత్ జైత్రాం,మర్రి రాజలింగం,భూక్యా రాంబాబు,వాంకుడోత్ సెల్వా, లడే రాజేశ్వర్ రావు,మండల నరేష్,ఇమ్మడి సమ్మయ్య,బోయపాటి శ్రీదేవి,యార రాజయ్య,నాగారపు సుమలతలను ఉత్సవ కమిటీ సభ్యులుగా దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నూతన కమిటీ బాధ్యతలు ఈ నెల 10 నుండి 20 తేదీ వరకు ఉండనున్నట్లు వరంగల్ జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్ కు రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం జాతర నూతన కమిటీ ఎన్నిక పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగింది.నూతన చైర్మన్ గా కొమ్మాల గ్రామానికి చెందిన కడారి రాజు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కమిటీ డైరెక్టర్లుగా లావుడ్యా రాజన్న, కోల వేణు , కేలోత్ జైత్రాం,మర్రి రాజలింగం,భూక్యా రాంబాబు,వాంకుడోత్ సెల్వా, లడే రాజేశ్వర్ రావు,మండల నరేష్,ఇమ్మడి సమ్మయ్య,బోయపాటి శ్రీదేవి,యార రాజయ్య,నాగారపు సుమలతలు ఎన్నికయ్యారు.ఈ మేరకు దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రావును నూతన కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన ఉత్సవ కమిటీ డైరెక్టర్లను ఈ.ఓ ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం వారిని ఈఓ అభినందించారు.అనంతరం నూతన కమిటీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు రామాచారి,విష్ణు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మలపెల్లి శ్రీనివాస్,నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి చాడ కొమర రెడ్డి,ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ ఆకుల రుద్ర ప్రసాద్,దూలం వెంకన్న,కూస రమేష్,పత్తిపాక రమేష్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జక్కుల సరిత,కొమ్ము శ్రీకాంత్,మచ్చాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి కుమార్,పెరమాండ్ల ప్రవీణ్ గౌడ్,యూత్ నాయకుడు కోల సునీల్ గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆదివాసి మహిళలకు అండగా ఉంటుంది

### - పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మార్చి 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, ఆదివాసీ మహిళలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ జిల్లా కార్యవర్గ స్టీరింగ్ కమిటీ సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజవత్ బెల్లయ్య నాయక్ అధ్యక్షత వహించారు. కాగా నూతన ఆదివాసి తెలంగాణ మహబూబాబాద్ జిల్లా, వైస్ చైర్ పర్సన్ పద్మ, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఆదివాసి మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో పనిచేస్తుందని అన్నారు. మహిళల కు భరోసాను కల్పిస్తూ, ఆదివాసి గుడాలలో, ఆదివాసి తండాలలో, గ్రామంలో ప్రభుత్వ పథకాలు ఉచిత కరెంట్ 200 యూనిట్లు, మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, మహిళా నిరుద్యోగులకు 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, ఇంకా అనేక పథకాలను మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతుందని చెప్పారు. కాగా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల పట్ల ఒక విజన్ కలిగి ఉందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదివాసి వైస్ చైర్మన్ భూక్య పద్మ, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కో– ఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్, జిల్లా చైర్మన్ బోడ రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 13మార్చ్ ( తెలంగాణ పత్రిక) యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ అశ్వరావుపేటలో ఐటిఐ స్థాపనకు స్థల గుర్తింపు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. గుర్తించిన స్థలం రహదారికి దగ్గరలో ఆర్టీసీ రవాణా సౌకర్యం కూడా ఉందని, దగ్గరలో పరిశ్రమలు కూడా ఉన్నాయని, ఐటిఐ స్థాపనకు అన్ని రకాల అనువైన స్థలాన్ని గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోనే అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ కు హబ్ గా ఉందని మరియు అశ్వరావుపేటలో వ్యవసాయ కళాశాల కూడా ఉన్నందున ఐటిఐ కళాశాలలో వ్యవసాయనికి సంబంధించి కోర్సులు ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు.

## దశదినకర్మలకు హాజరై ఘన నివాళులు అర్పించిన. అల్లాడి నరసింహారావు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 13 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో,మిరియాల గుణసుందరి, దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలా నాయక్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చావావెంకట రామారావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, మోదుగ రామకృష్ణ, మిరియాల కిరణ్ కుమార్, కొమ్మినేని నాగేశ్వరావు,జరిపోతుల సుందరం, పాతర్లపాటి వెంకటేశ్వర్లు,మిరియాల ఫ్రాన్సిస్, కిన్నెర దేవయ్య, (పత్రికేయులు మోతుకు ప్రభాకర్ ఆదాం), వేల్పుల రవి, మంద గోపయ్య, వేల్పుల సీతయ్య, తనంగి నాగరాజు ,మిరియాల వెంకన్న, నరసింహారావు, మంద కిషోర్ ,గ్రామస్తులు, పెద్దలు తదితరులు ,పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి :ఎస్ఎఫ్ఐ




భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 13మార్చ్ ( తెలంగాణ పత్రిక)భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద. నాగక్రిష్ణ , బయ్య అభిమన్యు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో మరియు ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని , జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలను నిర్మించాలని , ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని డైట్ చార్జీలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## మార్కుఫెడు ద్వారా మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలి- దొండపాటి



తెలంగాణ పత్రిక ఖమ్మం / వైరా మార్చి 13 ప్రభుత్వం మార్కెట్ ద్వారా మొక్కజొన్న పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసి మొక్కజొన్న రైతులు ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వాన్ని అన్నారు. గురువారం వైరా మండల తాటిపూడి గ్రామంలోజరిగిన రైతు సంఘ సమావేశంలో దొండపాటి రమేష్ మాట్లాడుతూ మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు పరిస్థితులు అవగాహన చేసుకుని మొక్కజొన్న పంటల రైతులు దళారీల చేతిలో మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు చేయాలని అన్నారు.

# బీసీల్లారా! తీన్మార్ మల్లన్నకు కొంచెం నమ్మకం ఇవ్వండి

### - బీసీలలో విప్లవాన్ని రగిలించి బీసీలను రాజ్యాధికారం వైపు నడిపించ బోతున్న. నాయకుడు.
### - బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమళ్ళ శంకర్.

కొత్తగూడెం ఆర్ సి మార్చి 13 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. బీసీ సంక్షేమ సంఘం ఆఫీసు నందు. ఒక ప్రకటన విడుదల చేసినారు.రాజ్యాధికారం ద్వారానే అన్ని రంగాలలో బీసీలు అభివృద్ధి చెందుతారు అని గొంతు బొంగురు పోయేదాచెప్పుతున్నాడు కాస్త నమ్మకం ఇవ్వండి వెన్నుదన్నుగా నిలవండి ఇంకా తీన్మార్ మల్లన్నను విమర్శిస్తున్నారంటే వారు రెడ్ల వెలమల కమ్మల దొడ్డిలో గొర్రెల్లా గాడిదల్లా పడి ఉన్నారని అర్థంలి కళ్ళ ముందు రాజకీయ రంగంలో వ్యవసాయ రంగంలో ఉద్యోగ రంగంలో పారిశ్రామిక రంగంలో విద్యా వైద్య రంగాలలో మనకు నష్టం జరుగుతుంటే ఆ వివరాలన్నీ తీన్మార్ మల్లన్న చెప్పుతుంటే నిజాలను వినండి రెడ్లను వెలమలను కమ్మలను జోపటానికి మల్లన్నను ప్రశ్నిస్తారెందుకు ? విమర్శిస్తున్నారెందుకు అంటే ఇంకా మీరు బావిలో కప్పల్లాగా అందాకారములో ఉన్నారని రుజువు అవుతుంద మల్లన్న ని విమర్శించేవాళ్లు ముందుగా రాజకీయాలలో ఇప్పుడున్న రెడ్లలో వెలమలలో కమ్మలలో పత్తిత్తులు ఎవరో చూపండిఇంతకాలం బీసీల గురించి సబ్జెక్టు ఉన్నవాడికి ధైర్యం లేదు ధైర్యం ఉన్నవాడికి సబ్జెక్టు లేదు సబ్జెక్టు ధైర్యం ఉన్నవాడికి మీడియా లేదు ఇప్పుడు మల్లన్నకు సబ్జెక్టు ఉన్నది ధైర్యం ఉన్నది మీడియా ఉన్నది , భవిష్యత్తులో తెలంగాణకు బీసీని ముఖ్యమంత్రి చేసే సత్తా కూడా ఉన్నది, నేను మల్లన్న కేవలం మంత్రి మాత్రమే అవుతాడనుకున్నా కానీ ముఖ్యమంత్రి అవుతాడని నమ్మకం కలుగుతుంది ఇప్పుడు వివిధ యూనివర్సిటీలలో చదువుతున్న బీసీ విద్యార్థులు సంఘాలుగా ఏర్పడాలి, వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసే బీసీ ఉద్యోగులు సంఘాలుగా ఏర్పడి బీసీ ఉద్యమం నడుపుతున్న తీన్మార్ మల్లన్నకు సపోర్టుగా నిలవాలి,ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ తీసుకువచ్చి బీసీ విద్యార్థులకు రావలసిన ఉద్యోగాలను అగ్రకులాలు ఎత్తుకపోతుంటే మన్ను తిన్న పాముల్లాగా ఇంకా పడున్నరు ఎందుకు? రక్తం సచ్చుబడిందా? ఇంత అన్యాయం జరుగుతుంటే రక్తం సలసల కాగటం లేదా? ఎవ్వడికో కవచంలా నువ్వు ఉండద్దు నువ్వే వీరుడివై వాణ్ణి కవచంగా ఉపయోగించుకో అర్థమవుతుందా బీసీ బిడ్డ గొంతు విప్పి నిజం మాట్లాడడానికి భయపడే నువ్వు ఈ సమాజానికి ఎందుకు? చెట్టుకు పట్టిన చెద పురుగు లాగా జీవిస్తానంటే ముందు తరాలు నిన్ను క్షమించవు గుర్తుపెట్టుకో నేనైతే చావనైన చస్తా గాని రెడ్డి వెలమ కమ్మకు ఓటెయ్యను గాక వెయ్యను స్వతంత్రం వచ్చిన రోజు నుండి బీసీలకు ద్రోహం చేసిన రెడ్డి వెలమ కమ్మలను పొగడాల్సివస్తే నా నాలుక కోసుకుంటాను కానీ వారిని పొగడనుగాక పొగడను వాల్లంతా దోపిడీ దొంగలే బీసీలకు రావలసినటువంటి ఉద్యోగాలను ఎమ్మెల్యే సీట్లను ఎంపీ సీట్లను వాళ్ల కులాలకు దోచిపెట్టిన నీచులు, భూ బకాసూరులు, రాజ్యాధికారం ఓటు ద్వారానే వస్తది కాబట్టి ఆ ఓటు కేవలం బీసీలకు మాత్రమే వేయాలని మేధావులు ప్రతి ఓటర్ కు చెప్పాల్సినటువంటి అవసరం ఈరోజు ఏర్పడింది,



రాజకీయ పార్టీలను ప్రభుత్వాలను నిలదీసి నిప్పులు చేరగాల్సిన సమయంలో పిరికితనపు కంపు వాసనలో మురిగీ సర్దుబాటు సన్నాసి తత్వంతో బ్రతకటం ఎందుకు? మేమెంతో మాకంత వాట కావాలని నిర్భయంగా ప్రశ్నించాలి నిలదీతల పర్వాన్ని బీసీలలో అగ్గిలా రగిలించాలి,భవిష్యత్తులో బీసీలు రెడ్లకు వెలమలకు కమ్మలకు ఓటు వేస్తే వారి భావితరాల భవిష్యత్తును వెయ్యి అడుగుల గోతిలో పాతిపెట్టినట్టే, జాగ్రత్త జాగ్రత్త భవిష్యత్తులో జరగబోవు ప్రతి ఎన్నికలలో ఒళ్ళు దగ్గర పెట్టుకొని బీసీలకు మాత్రమే ఓటు వేయండి చే0చాగా బ్రతకకండి షేర్ గా బ్రతకండి... భయంగా బ్రతకకండి... భయపెట్టేలా బ్రతకండి...

# ఎల్లారెడ్డి డీఎస్పీ బదిలీ



కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసులు బదిలీ అయ్యారు డిజిపి ఆఫీసుకు అటాచ్ చేస్తూఉత్తర్వులు జారీ చేశారు ఎల్లారెడ్డిలో రెండు సంవత్సరాల పాటు శాంతిభద్రత పరిరక్షణకు కృషి చేశారు కాగా సూర్యాపేట సైబర్ క్రైమ్ డీఎస్పీగా ఎల్లారెడ్డికి రానున్నారు ఎలా గతంలోనూ కామారెడ్డి జిల్లాలో పనిచేశారు

## హెల్మెంట్ తప్పనిసరి



గుండాల, తెలంగాణ పత్రిక: ద్విచక్ర వాహనదారులకు హెల్మెంట్ తప్పనిసరి అని ఎస్ ఐ జి. సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాలకు హెల్మెంట్ వాడకం ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద దృశ్య ద్విచక్రవాహనదా రులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని వాహనదారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఇన్చార్జిగా విగ్నేష్ యాదవ్ బాధ్యతలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–మార్చి 13:- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై అహర్నిశలు కష్టపడే కార్యకర్తలకి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని నమ్మకాన్ని కలిగిస్తూ గురువారం తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ జిల్లాల వారీగా యువజన కాంగ్రెస్ ఇన్చార్జిలుగా నియమిస్తూ ప్రకటన విడుదల చేసింది. అందులో భాగంగా నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఇన్చార్జిగా విగ్నేష్ యాదవ్ను నియమిస్తూ నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి సురభి, ఖలీద్, రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ఇలా చేతుల మీదుగా నియామక పత్రాన్ని విగ్నేష్ యాదవ్ అందుకున్నారు. అందుకు తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించినందుకు గాను పార్టీ పెద్దలకి ధన్యవాదాలు తెలుపుతున్నానని విగ్నేష్ యాదవ్ (విక్కీ యాదవ్) నమ్మకంతో బాధ్యతలను అప్పగించినట్లే అహర్నిశలు యువజన కాంగ్రెస్ పార్టీ కోసం నిర్మల్ జిల్లాలో పార్టీ పటిష్టతకై శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న విగ్నేష్ యాదవ్ నిర్మల్ జిల్లా ఇన్చార్జి యువజన కాంగ్రెస్ బాధ్యతలను చేపట్టడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తూ విక్కీ యాదవ్ అన్నకి శుభాకాంక్షలు అంటూ సామాజిక మాధ్యమాలలో తమ ఆనందాన్ని తెలియజేశారు.

## ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలి.. మొగుళ్లపల్లి ఎస్ఐ బి అశోక్.

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,13(తెలంగాణ పత్రిక)ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని మొగుళ్లపల్లి ఎస్ఐ బి అశోక్. విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయబద్ధమైన, సహజ సిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విషపూరిత కెమికల్స్ తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని, రంగుల హోలీని ప్రమాదాల కేళి గా జరుపుకోకూడదని, హోలీ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని, హోలీ సందర్భంగా మద్యం సేవించి చెరువుల కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని, చెరువులలో, కుంటలలో స్నానాలు చేసేటప్పుడు ప్రమాదాలు జరగవచ్చని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు. ప్రజలందరూ హోలీ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని మొగుళ్ల పల్లి మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.



# పసుపు రైతుల గోడు పట్టదా పసుపు బోర్డు ఎక్కడ ఉంది ? మద్దతూ ధర లేక అల్లాడుతున్నా బీజేపీ కి పట్టదా ?

## ఖబర్దార్ దినేష్ కులాచారి మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:–13పసుపు బోర్డు తెచ్చామని గప్పాలు కొడుతున్న బిజెపి నాయకులు బోర్డు ఎక్కడ ఏర్పాటు చేశారో చెప్పాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి ప్రశ్నించారు. గిట్టు బాటు ధర రాక రైతులు అల్లాడి పోతున్నారని వారికి భరోసా ఇవ్వాల్సిన బీజేపీ నేతలు ఎక్కడ దాక్కున్నారని ఆయన నిలదీశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత కొన్ని రోజులుగా పసుపుకు మద్దతు ధర లేక రైతులు రోడ్డు ఎక్కి ఆందోళన చేస్తున్న రైతులు బిజెపి ఎంపీకి నాయకులకు కనిపించడం లేదని ఆగ్రహించారు. రైతులు రోడ్డెక్కడానికి ముఖ్య కారణమే ఎంపీ అరవింద్ బిజెపి ప్రభుత్వం అని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు ఆకాశాన్ని తాకే విధంగా ఉంటాయని మభ్యపెట్టి రైతులను మోసం చేశారని ధ్వజమెత్తారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేసి సంబరాలు జరుపుకున్నారని ఎద్దేవ చేశారు. జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్న నాకు కనీసం బోర్డు ఎక్కడ ఏర్పాటు చేశారో తెలియదని తెలిపారు. రైతులకు దాని విధివిధానాలు కూడా తెలియవని అన్నారు. పసుపు బోర్డుతీసుకువచ్చామని చెబుతున్న బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ కనీసం పసుపు రైతులను పరామర్శించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఎంపీ ధర్మపురి అరవింద్ డిల్లీలో కూర్చొని పైరవీలు చేయటానికే సరిపోతున్నారని,రైతుల బాధలు పట్టవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు పసుపు బోర్డు వస్తే మద్దతు ధర రూ. 20,000 ఉంటుందని పసుపునకు దేశంలో మంచి డిమాండ్ ఉందని కలబొల్లి మాటలతో మభ్యపెట్టారని తెలిపారు. దినేష్ కులాచారి నీ స్థాయికి మేము సరిపోతాం మా ఎమ్మెల్యేలు అవసరం లేదు అని తీవ్ర స్థాయిలో విమర్శించారు.ఇక నవోదయ విషయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు సరికావని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే %4% మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.బిజెపి చేసిన అభివృద్ధిపై ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# విద్యార్థి దిశ చాలా కీలకం

## - సమయాన్ని వృధా చేయవద్దు చాలా విలువైంది సమయం- తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినీ విద్యార్థులు గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలి - గజ్వేల్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 13,(తెలంగాణ పత్రిక):విద్యార్థి దశ చాలా కీలకమని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు నడుచుకోవాలని గజ్వేల్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా అన్నారు.గీతాంజలి హై స్కూల్ విద్యార్థిని,విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి,ర్యాగింగ్,ఇవిటీజింగ్,పోక్సో, షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్,సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ గురించి అవగాహనా కల్పించారు.సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతని సైదా పేర్కొన్నారు. చదువుకునే సమయం లో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు.ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు.డ్రగ్స్,ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు.సామాజిక రుగ్మతల గురించి,చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. సమయం విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో, యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కవిత,ఉపాధ్యాయులు గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభ బండ్లకు డిజేలు అనుమతి లేదు

## జాతర రోజున వాహనదారులకు దారి మళ్లింపు

నర్సంపేట మార్చి 13 (తెలంగాణ పత్రిక) కొమ్మల శ్రీ లక్ష్మి నరసింహస్వామి జాతర సందర్భంగా దుగ్గొండి మండలంలోని భక్తులకు ప్రభ బండ్ల కట్టే భక్తులకు వారి యజమానులకు తెలియజేయునది ఏమనగా ప్రభ బండ్ల కు డీజేల అనుమతి లేదు ఎట్టి పరిస్థితిలోనైనా ప్రభ బండ్ల యజమానులు డీజేలు వాడకూడదు తేదీ 15 -3 - 2025 రోజున గిన్నెబాయి సెంటర్లో ప్రభబండ్లు క్రమ పద్ధతి లో వన్ సైడ్ వెళ్ళుచు ప్రజలకు ఇబ్బంది కలగకుండా వాహనదారులకు ఇబ్బంది కలగకుండా వరుస క్రమంలో వెళ్ళవలెను.పోలీసువారికి సహకరించగలరు.సెంటర్లో అనుకోని సందర్భంలో ట్రాఫిక్ జామ్ అయినట్లు అయితే హనుమకొండ నుండి నర్సంపేటకు వెళ్ళు భారీ వాహనములు మచ్చాపూర్ నుండి పర్వతగిరి గూడా, మొండ్రాయి, కొత్తపల్లి,ఉప్పరపల్లి, కోనాపురం,చెన్నారావుపేట నుండి నర్సంపేట్ ,వెళ్ళవలెను. నర్సంపేట నుండి వరంగల్ కు వెళ్ళు వాహనాలు నర్సంపేట చెన్నారావుపేట, కోనాపురం ఉప్పరపల్లి కొత్తపల్లి పర్వతగిరి గుడా టు వరంగల్ వెళ్ళవలెను. మోటర్ సైకిల్లు,కార్లు,మచ్చాపూర్ , ఎల్కుర్తి లక్ష్మిపూర్,పొనకల్, నాచినపల్లి, తొగర్రాయి ,ఆర్ఆర్ఆర్ వైన్స్ టు నర్సంపేట రోడ్డు నుండి నర్సంపేట వెళ్ళవలెను. నర్సంపేట నుండి వరంగల్ కు కొమ్మాలకు వెళ్ళు మోటార్ సైకిల్ ,కార్లు గిర్ని బావి ముందు ఆర్ఆర్ఆర్ వైన్స్ నుండి తొగర్రాయి నాచిన పల్లి, కొమ్మాల, పొనకల్ లక్ష్మిపూర్ టు మచ్చాపూర్ వరంగల్ వెళ్ళవలెను. దుగ్గొండి వైపు నుండి నర్సంపేటకు వెళ్ళు వాహనాలు తొగర్రాయి ఆర్ఆర్ఆర్ వైన్స్ నుండి నర్సంపేటకు వెళ్ళవలెను. దుగ్గొండి వైపు నుండి వరంగల్ కొమ్మాలకు వెళ్ళు వాహనాలు తొగర్రాయి, నాచినపల్లి కొమ్మాల. నాచినపల్లి టూ పొనకల్,లక్ష్మీపూర్, ఎల్కుర్తి, మచ్చాపూర్, టూ వరంగల్. వెళ్ళవలెను.



అన్ని డైవర్షన్ రూట్ లకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయనైనది. నర్సంపేట నుండి కొమ్మల జాతరకు వెళ్ళు బస్సు ప్రయాణికులకు నర్సంపేట నుండి గిర్ని బావి భారత్ పెట్రోల్ పంపు దగ్గర బస్ స్టాప్ డ్రాపింగ్ పాయింట్ షటిల్ బస్సులు,కలవు. గిర్నిబావి జి ఆర్ బి ఫంక్షన్ హాల్ ముందు బస్ స్టాప్ నుండి కొమ్మాలకు వెళ్ళు బస్సు సెటిల్ కలవు. బస్సు ప్రయాణికులు ఉపయోగించుకోగలరు. ముఖ్యంగా తేదీ 15 - 3 - 2025 రోజులు ఉదయం నుండి ప్రభ బండ్లు ఊరేగింపు పూర్తి అయ్యేవరకు గిర్ని బావి సెంటర్లో గ్రామంలో ఉన్న దుకాణాదారులు ప్రతి దుకాణం మెడికల్ షాపు తప్ప హోటల్సు కిరాణం పాన్ షాప్స్ పండ్ల షాప్స్ బెల్ట్ షాపులు, పూర్తిగా ప్రతి ఒక్క షాపు మూసి వేయవలెను. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వ్యాపారస్తులు పోలీసు వారికి సహకరించగలరు. నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, దుగ్గొండి సీఐ సాయి రమణ పర్యవేక్షణలో జరుగును.నీలోజు వెంకటేశ్వర్లు ఎస్సై దుగ్గొండి.

# గజ్వేల్ మండలం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో 585 వ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

గజ్వేల్ టౌన్, మార్చి 13,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణం లో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు కుమ్మరి సంఘం నాయకులు కవయిత్రి మొల్ల విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. కుమ్మరి సంఘ నాయకులు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే తెలుగులో రామాయణాన్ని రచించిన కుమ్మరి బిడ్డ కవయిత్రి మొల్ల స్ఫూర్తి దాయకమని అన్నారు. అనంతరం సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ నాయకులకి గజ్వేల్ మండల కుమ్మరి సంఘం పనులు త్వరగా పూర్తి కావాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నాగపురి బాబు, ప్రధాన కార్యదర్శి తొవ్వల యాదగిరి, కోశాధికారి నాగపురి మహేష్ ,ఉపాధ్యక్షులు కొలిచేల్మే మల్లేశం, సత్యనారాయణ ,పడ్డేపల్లి యాదగిరి ,కాసుగుల విఠల్,బాయికాడ యాదగిరి దాకురి వీరేశం, సింగాటం నాగులు,సింగాటం రాములు కుక్కునూరి శేఖర్,టీచర్ సింగాటం కరుణాకర్, ఎనగంటి దశరథం, ఇసగంటి మల్లేశం దాకూరి బాలచంద్రం నాగరాజు ఆర్ఎంపి, కొలిచెలమే నరేష్, కొండల్, కొలిచెలిమే, నరేష్,బోనకొండ స్వామి నాగపూర్ సిద్దులు, శ్రీగిరిపల్లి నర్సింలు తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి -మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్

ధర్మసాగర్, మార్చి 13 (తెలంగాణ పత్రిక) :ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండానే ఉద్యోగ ఫలితాలను విడుదల చేయుట ను వ్యతిరేకిస్తూ ఎండి శంషుద్దీన్ ఎమ్మెస్పీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ యొక్క దీక్షలో ముఖ్యఅతిథిగా ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి



గంగారపు శ్రీనివాస మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను గత సంవత్సరం ఆగష్టు 1న వర్గీకరణ బిల్లును సుప్రీంకోర్టులో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడం జరిగిందని, అదే రోజు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ యొక్క విషయాన్ని తెలుసుకొని నిండు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తున్నానని ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ డిమాండ్ న్యాయమైనదని వారి డిమాండ్ సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉన్నామని కచ్చితంగా వర్గీకరణ చేస్తామని చెప్పడం జరిగిందని, తీర్పు వెలువడి 6నెలల సమయం గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వర్గీకరణ చేయకుండా మాలల ఒత్తిడికి తలొగ్గి వర్గీకరణ విషయాన్ని పక్కన పెట్టి ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తున్నారని, కావున తక్షణమే ఉద్యోగ ఫలితాలను నిలిపివేసి వర్గీకరణ ద్వారా మాత్రమే ఉద్యోగ ఫలితాలను విడుదల చేయాలని మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మాదిగ హృదయాలలో తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా దీక్షను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసి మండల ఉపాధ్యక్షులులక్కు శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బొడ్డు విష్ణవ్ కుమార్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలక రాజు మాదిగ విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగఎమ్మార్పీఎస్ మండల నాయకులు నక్క రమేష్ కుర్సపల్లి ప్రణయ్ మాదిగ కుర్సపల్లి విజయ మాదిగ కుర్సపెల్లి ప్రశాంత్ మాదిగ వస్కుల ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మండలం ను కరువు మండలం గా ప్రకటించాలి: సిపిఎం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 13ఆలేరు మండలం శర్భ నపురం గ్రామంలోభూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండిన వరి పంట పొలాలు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలసి పరిశీలన చేయడమైనది.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ..వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు అరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ,పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో,దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ముందు చూపు లేకుండా,యాసంగి సీజన్ ప్రారంభం లో రైతులను అవేర్ నెస్ చేసి ప్రత్యామ్నాయ పంటల సాగు చేసే టట్టు చేయలేకపోవడం, అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు.ఆలేరు మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉంది అని అన్నారు అధికారులు యుద్ధప్రాతిపదికన ఆలేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రా మాలను పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి , నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 ల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమం లో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య,శర్బనపురం శాఖ కార్యదర్శి కారె రాజు,నాయకులు సూదగాని మల్లేష్,అంగడి యాదగిరి,గడ్డమీది యాదగిరి,బుగ్గ ఎర్రయ్య, రైతులు సిద్ధులు, రామ నరసయ్య, యాదగిరి, యాదమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు..

### కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష....

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 13యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం వృత్తి కల్పన,శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు.గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం,స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు.రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు.రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు,ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు.తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు.జూమ్ మీటింగ్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్ హరి కృష్ణాని పి ఓ శామ్యూల్,జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జూనియర్ కాలేజీ లెక్చరర్‌గా ఎంపికైన నవ్యకి ఘనసన్మానం

మల్లాపూర్ మార్చి 13 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సుంచుల నవ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకురాలిగా గా ఎంపిక కాగా, గురువారం స్థానిక నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి చదువు లో రాణిస్తూ పట్టుదల, నిరంతరం కృషి తోనే నవ్య ప్రభుత్వ కళాశాల అధ్యపకురాలిగా గెజిటెడ్ ఉద్యోగం సాధించిందని కొనియాడారు. విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ నవ్య భవిష్యత్తు లో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ అల్లూరి అదిరెడ్డి, నాయకులు నాయిని సురేష్ గౌడ్, ఎగ్యారపు వెంకటేశ్వర్లు,



సయ్యద్ ఖాజా ముస్తక్ హుస్సేన్, బట్టు గంగాధర్, నవ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కథలాపూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 13 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో కథలాపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క జన్మదిన సందర్భంగా కథలాపూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు,కథలాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల శాఖ అధ్యక్షులు అధ్యక్షులు కల్లెడ శంకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సబ్బానీ గంగు,నల్ల గంగారెడ్డి,మైస శ్రీధర్,నల్ల గంగాధర్,లడ్డ రమేష్,మామిడి పెల్లి రాకేష్ తదితరులు ఉన్నారు



# పలు వార్డుల్లో అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్

మార్చి 13 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణం మంచినీళ్ళ బావి దగ్గర 29,30 వార్డులకు సంబంధించి 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను,న్యూ హై స్కూల్ లో 10 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమం

వేములవాడ,మార్చి,13, తెలంగాణ పత్రిక. వేములవాడ డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని తేది 14-03-2025(శుక్రవారం )ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ వేములవాడ డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రయాణికుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించడంతోపాటు సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. చరవాణి నంబర్ 9959225926 ఫోన్ నెంబర్కు ఏమైనా సమస్యలు ఉన్న ఫోన్ చేయాలని వారు పేర్కొన్నారు.




# బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని ఒక్కరోజు నిరసన దీక్షకు పిలుపు

**- గ్రేటర్ హైదరాబాద్ శివసేన పార్టీ అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి డాక్టర్ గణేష్ గౌటే**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 13రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని గంభీరావుపేట లింగన్నపేట మధ్యలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ త్వరగా పూర్తి చేయాలని గ్రేటర్ హైదరాబాద్ శివసేన పార్టీ అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ డాక్టర్ గణేష్ గౌటే పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఈనెల 15వ తారీఖు శనివారం రోజున బ్రిడ్జి పనులు త్వరగా పూర్తిచేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఒక్కరోజు దీక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కావున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని గణేష్ పిలుపునిచ్చాడు గణేష్ మాట్లాడుతూ సంవత్సరం గడిచిన ఇప్పటివరకు కనీస పునాదులు కూడా వేయకపోవడం పనులు నత్తనడకన సగడంపై నిరసనగా అఖిలపక్షం ఆధ్వర్యంలో కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు సిరిసిల్ల నియోజక వర్గం లోని అన్నీ మండలాల కంటే మన గంభిరావుపేట్ మండలం వెనుక బడి ఉంది రాజకీయా నాయకులు అన్ని సమస్యల మీద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్ని పనులు పెండింగ్ లోనే ఉన్నాయి గతంలో ఆర్టీసి బస్ వాగు లో కొట్టుక పోతే రాష్ట్ర ప్రజలందరూ టీవీ లో న్యూస్ పెపర్లో చూశారు ఆ రోజు అందరూ రాజకీయా నాయకులు వచ్చి బ్రిడ్జి పనులు తొందర గా పూర్తి చేయాలనీ చెప్పి వెళ్ళిపోయారు కానీ ఇంత వరకు బిర్జ్ పూర్తీ కలేదు అధికారులు రాజకీయ నాయకులతో పాటు జిల్లా కలెక్టర్ వచ్చి బ్రిడ్జి పనులను తొందరగా పూర్తి చేయాలనీ సదర్ కాంట్రాక్టర్ కు ఎంత చెప్పినా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు మళ్ళీ రెండు నెలల కాలంలోనే వర్షకాలం మొదలవుతుంది కావున ఇట్టి బ్రిడ్జి పనులు తొందరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఉద్దేశంతో మండలంలోని ప్రతి ఒక్కరు శనివారం ఉదయం 10 గంటల వరకు బ్రిడ్జి పనులు జరిగే స్థలానికి మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిస్తు మండల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని కోరారు

# ఘనంగా పోచమ్మ బోనాలు...



వెల్గటూర్ మార్చి 13(తెలంగాణ పత్రిక ) వెల్గటూర్ మండలం శాఖపూర్ గ్రామంలో గత సంవత్సరం పోచమ్మ కొత్త ఆలయం నిర్మి%శీ%చి,పోచమ్మ తల్లి విగ్రహానికి బోనాలు తీసి మొక్కలు చెల్లిచారు. అదేవిదంగా తిరిగి మళ్ళీ తిరుగు మొక్కులు చెల్లించడానికి ఈరోజు ఘనంగా పోచమ్మ బోనాలు తీశారు. ప్రతి ఇంటి నుండి బోనం తీసుకొని పోచమ్మ గుడి వద్దకు డప్పుచాప్పుళ్లతో తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయాకమిటి సభ్యులు, భక్తులు, మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ఘనంగా మొల్ల జయంతి ఉత్సవాలు

**- కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 13 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కుమ్మరి సంఘ భవనంలో మొల్ల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ మొల్ల మార్చి 13వ తేదీన 1440 వ సంవత్సరంలో కడప జిల్లా గోపవరం గ్రామంలో కుమ్మర కులంలో జన్మించారు సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులోనికి అనువదించిన మొట్టమొదటి కవయిత్రి మొల్ల. సామాన్య ప్రజానీకం రామాయణాన్ని అర్థం చేసుకునే విధంగా సరళమైన భాషలో అనువదించారు. అలాగే 16వ శతాబ్దపు మొదటి కవయిత్రిగా పేరుగాంచారు అలాంటి గొప్ప వ్యక్తి వేడుకలను నిర్వహించుకోవడం



ఎంతో ఆనందంగా ఉన్నది అన్నారు ఇట్టి కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల తోపాటు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రకృతి రంగులతో హెూలీ ముందస్తు సంబరాలు

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 13 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున ముందస్తు హెూలీ పండుగను జరుపుకున్నారు బోటనీ,జువాలజీ, కెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్.డాక్టర్. శ్రీమతి.వి.విజయలక్ష్మి అధ్యక్షతన, హెూలీ పండగను ప్రకృతి సిద్ధమైన రంగులను విద్యార్థినీ విద్యార్థులు తయారు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించేటి కూరగాయలు, దుంపలు, వివిధ రకాల పువ్వులు,ఆకులతో బియ్యపు పిండిని మిళితం చేసి వివిధ రకాల రంగులను తయారు చేయడం చాలా సంతోషకరమని, ఈ రంగులను హెూలీ సందర్భంగా వాడినట్లయితే శరీరానికి ఎటువంటి అపాయం లేకుండా ఉండటమే గాక శరీరానికి, చర్మ సౌందర్యం పెంచుటలో ఎంతో ఉపయోగకరమైనవిగా ఉంటాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.



ఎం.ప్రభాకర్, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ శ్రీమతి వి.వాణి, జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కె.వి బిక్షమయ్య, వృక్ష శాస్త్ర అధ్యాపకులు సుచరణ్, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. జె. శ్రావణ్ కుమార్,డాక్టర్ ఆదివిష్ణు, లక్ష్మీ,మాలి, లావణ్య, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దళిత బంధు రాష్ట్ర సాధన సమితి అధ్యక్షుల అక్రమ అరెస్టు ను ఖండించిన వేములవాడ నియోజకవర్గ దళిత బంధు సాధన సమితి సభ్యులు

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 13 జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల కేంద్రంలో రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షుడు కోగిల మహేష్ అక్రమ అరెస్ట్ ను వేములవాడ నియోజకవర్గం తరఫున ఖండిస్తున్నాం ఎందుకంటే 15 నెలలుగా దళిత బంధు నిధుల విడుదల సాధన కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేష్ అన్నను ఈరోజు ములుగు జిల్లా పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం ప్రభుత్వానికి నిజంగా దళితులపై చిత్తశుద్ధి ఉంటే మా పోరాటాన్ని గుర్తించి దళితుల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉందని తెలపడానికి నిధులు విడుదల చేసి మాకు న్యాయం చేయండి - తప్ప మా కోసం పోరాడే మహేష్ ఉద్యమ బిడ్డను అన్న లాంటి నాయకుని అరెస్టు చేయడం దారుణం అని ఇలాగే జరిగితే రానున్న రోజుల్లో మా దళిత బంధు సాధన సమితి తరుపున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం అని తెలిజేశారు. ఈ



కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గం దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు తిట్ల శంకర్,కథలా పూర్ మండల దళిత బంధు సాధన మండల అధ్యక్షులు నల్ల గంగారెడ్డి ,ఊడుగుల ఓంకార్, మారం పెల్లి వినోద్,తరి రవి తదితరులు ఉన్నారు.

# హెూలీ పండుగ ప్రశాంతంగా జరుపుకోండి





**- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి.**

హుజురాబాద్ మార్చి 13 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణ ప్రజలకు సిఐ వరగంటి రవి హెూలీ సందర్భంగా స్థానికులతో మరియు బిర్యానీ పాయింట్ సెంటర్ వారితో మాట్లాడి రాత్రి 10 గంటల వరకు బిర్యాని పాయింట్ మూసివేయాలని మరియు హెూలీ రోజున వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ వెళ్లకూడదని రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండాలని, సహజమైన రంగులతో హెూలీ ఆడుకోవాలని వాహనాలపై వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉండాలని ఇబ్బంది కలిగిస్తే నిందితులు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రశాంత వాతావరణంలో వారి వారి ఇంటి వద్ద హెూలీ సంబరాలు జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. జమ్మికుంట పట్టణ ప్రజలకు సీఐ వరగంటి రవి హెూలీ మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రకృతి రంగులతో హెూలీ ముందస్తు సంబరాలు

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 13 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున ముందస్తు హెూలీ పండుగను జరుపుకున్నారు బోటనీ,జువాలజీ, కెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్.డాక్టర్. శ్రీమతి.వి.విజయలక్ష్మి అధ్యక్షతన, హెూలీ పండగను ప్రకృతి సిద్ధమైన రంగులను విద్యార్థినీ విద్యార్థులు తయారు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించేటి కూరగాయలు, దుంపలు, వివిధ రకాల పువ్వులు,ఆకులతో బియ్యపు పిండిని మిళితం చేసి వివిధ రకాల రంగులను తయారు చేయడం చాలా సంతోషకరమని, ఈ రంగులను హెూలీ సందర్భంగా వాడినట్లయితే శరీరానికి ఎటువంటి అపాయం లేకుండా ఉండటమే గాక శరీరానికి, చర్మ సౌందర్యం పెంచుటలో ఎంతో ఉపయోగకరమైనవిగా ఉ



ంటాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.ప్రభాకర్, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ శ్రీమతి వి.వాణి, జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కె.వి బిక్షమయ్య, వృక్ష శాస్త్ర అధ్యాపకులు సుచరణ్, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. జె. శ్రావణ్ కుమార్,డాక్టర్ ఆదివిష్ణు, లక్ష్మీ,మాలి, లావణ్య, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పంచాయతీ విధులను పకడ్బందీగా నిర్వహించాలి





**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- 100% ఆస్తి పన్ను వసూలు చేయాలి**
**- గ్రామాలలో ఆస్తుల రీ అసెస్మెంట్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు**
**- గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**- పంచాయతీ రాజ్ చట్టం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**
**- పంచాయతీ కార్యదర్శుల పని తీరు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

సిరిసిల్ల, మార్చి 13(తెలంగాణ పత్రిక) గ్రామాలలో ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంచాయతీ శాఖ పని తీరు పై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూలు, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ఫీజుల వసూళ్ల పై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, గ్రామాలలో ఉన్న రెసిడెన్షియల్, కమర్షియల్ భవనాలు, ఇండ్ల ఆస్తి పన్ను 100% వసూలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో 17 రోజులు సమయం మాత్రమే ఉందని,ఆస్తి పన్ను వసూలు లక్ష్యాలను చేరుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లా వ్యాప్తంగా తక్కువ ఆస్తి పన్ను వసూలు చేసిన పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ చేశారు. ఆస్తి పన్ను చెల్లించిన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలని అన్నారు.గ్రామాలలో అవసరమైన చోట ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆస్తి పన్ను విలువ పెంచాలని, రీ – అసెస్మెంట్ చేసి సరైన ఆస్తుల విలువ ప్రకారం పన్ను వసూలు చేయాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో వ్యాపారాల ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సకాలంలో జరిగేలా చూడాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా ఎక్కడైనా వ్యాపారాలు నిర్వహిస్తే సీజ్ చేయాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ పన్ను ముందుగా వసూలు చేయాల్సి ఉంటుందని అన్నారు. గ్రామాలలో మల్టీ పర్పస్ సిబ్బంది వేతనాలు ఎప్పటికప్పుడు పంచాయతీ నిధుల నుంచి చెల్లించాలని అన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాల పరిసరాలలో అపరిశుభ్రత అధికంగా గమనిస్తున్నామని, దీన్ని నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భవనాల పరిసరాల్లో పరిశుభ్రత పట్ల శ్రద్ధ పెట్టాలని అన్నారు.రోడ్లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని, ప్రతి రోజు ప్రజల నుంచి చెత్త సేకరణ జరగాలని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు క్లియర్ చేయాలని అన్నారు. ఆమోదించిన ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల నుంచి ఫీజు వసూలు చేయాలని, దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా చూడాలని, ప్రజలు ప్రభుత్వం కల్పించిన 25% రీబెట్ వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ చేసుకోకపోతే ఇంటి నిర్మాణం అనుమతులు, ఇతరులకు అమ్మేందుకు ఆస్కారం ఉండదని, ఎల్.ఆర్.ఎస్. చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డి.పి.ఓ. శరిపుద్దీన్, డి.ఎల్.పి.ఓ. నరేష్, డి.టి.సి.పి.ఓ. అన్సర్, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న ప్రముఖ హిందీ సినీ నటి



వేములవాడ,మార్చి,13, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని గురువారం ప్రముఖ హిందీ, సినీ నటి అన్నపూర్ణ విటల్ భైరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు వారిని నాగిరెడ్డి మండపంలో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నెహ్రూ యువ కేంద్ర ఎన్ వై కె ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్



వేములవాడ(తెలంగాణ పత్రిక, మార్చి, 13)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం అగ్రహారం లో నెహ్రు యువ కేంద్ర ఎన్ వై కె మరియు %దీజ% యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతున్నదితేదీ : 16/03/2025 నుండి 17/01/2025 వరకు క్రీడలు నిర్వహించడం జరుగుతున్నది. 16 వ తేది రోజున క్రీడా పోటీలు ప్రారంభమై, 17వ తేది న సెమీఫైనల్ మరియు ఫైనల్స్ అలాగే ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం, జరుగుతుంది. ఈ క్రీడల్లో పాల్గొనే యువకుల వయసు 18 నుండి 30 లోపు ఉండవలెను,ఈ స్పోర్ట్స్ మీట్లో భాగంగా, వాలీబాల్, కబడ్డీ, బ్యాట్మెంటన్, షాట్ పుట్, రన్నింగ్ రేస్, ఈవెంట్స్ నిర్వహించబడును,నోట్:– మొదటి బహుమతి ట్రోఫీ టీం సభ్యులకు ఇండివిసల్స్ షీల్డ్స్ రెండో బహుమతి వారికి ట్రోఫీ టీం సభ్యులకు ఇండివిసల్స్ షీల్డ్స్ అలాగే రన్నింగ్, షాట్ పుట్, బ్యాట్మెంటన్ వారికి మొదటి బహుమతి రెండో బహుమతి ఇవ్వబడును. ఈ క్రీడా పోటీలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్స్ ఇవ్వబడును.ఆసక్తి గల టీమ్స్ సంప్రదించాల్సిన వివరాలుగంగిపల్లి స్వామి కుమార్నెహ్రూ యువ కేంద్ర మాజీ వాలంటరీ మొబైల్ నెంబర్ – 8121459893పూసల సంతోష్ %దీజ% యూత్ అసోసియేషన్ చంద్రగిరిమొబైల్ నెంబర్ – 9515399531

# అనారోగ్యం తో మృతి చెందిన మచ్చ అనిల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- అనిల్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి 13)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామానికి చెందిన మచ్చఅనిల్, అనారోగ్యం తో చనిపోగా తన కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, అన్నారు.బోయినిపల్లి మండలం కొదురుపాక కు చెందిన మచ్చ అనిల్, గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50వేల రూపాయల నగదు తో పాటు సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, అందజేసిన 50 కిలోల రైస్ బ్యాగులు మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినిఎల్లేష్ యాదవ్, అందజేసిన 50 కిలోల రైస్ బ్యాగులను అనిల్, కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా అనిల్, కుటుంబ సభ్యులకు కూసరవీందర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనిల్, కు సంగీత, తో 9 ఏళ్ళ క్రితం వివాహం కాగా ఏడు సంవత్సరాల కొడుకు 5 ఏళ్ల కూతురు ఉండగా బీద కుటుంబం కావడంతో నిలువ నీడ ఉండడానికి సరైన ఇల్లు కూడా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చింది. అనంతరం కూస రవీందర్, మాట్లాడుతూ కొదురుపాక చెందిన నిరుపేద వ్యక్తి అయిన మచ్చ అనిల్, అనారోగ్యంతో మృతి చెందడంతో మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,చొరవతో వాట్సాప్ గ్రూపులో అనిల్,మృతి విషయం తెలపడంతో కాంగ్రెస్ నాయకులు స్పందించి ఇచ్చిన 51వెయ్యి 500 రూపాయలను అనిల్, కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు అలాగే మృతుని భార్య డిగ్రీ పూర్తి చేయడంతో మంత్రి, ఎమ్మెల్యే, దృష్టికి తీసుకెళ్లి ఔట్సోర్సింగ్ లో జాబ్ ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదని మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగినపల్లి



వెంకట రామ రావు, బోలుమాల శంకర్, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, నాగుల వంశీ గౌడ్, కత్తెరపాక రవీందర్, జంగం అంజయ్య, మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్, పిట్టల రమేష్, పెంజర్ల బాలమల్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అనుముల హరికృష్ణ మెరుపుల మహేష్, వెంకటేష్, రమేష్ తదితరులు ఉన్నారు

## హోలీ పండుగ ప్రశాంతంగా జరుపుకోండి



**- గంభీరావుపేట ఎస్సై ఎల్. శ్రీకాంత్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 13గంభీరావుపేట మండల ప్రజలకు ఎస్సై ఎల్ శ్రీకాంత్ హోలీ పండగ సందర్భంగా పత్రిక ప్రకటన ద్వారా పలుకు సూచనలు తెలియజేస్తూ హోలీ రోజున వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ వెళ్లకూడదని రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండాలని, సహజమైన రంగులతో హోలీ ఆడుకోవాలని వాహనాలపై వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉండాలని ఇబ్బంది కలిగిస్తే నిందితులు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రశాంత వాతావరణంలో వారి వారి ఇంటి వద్ద హోలీ సంబరాలు జరుపుకోవాలని తెలియని వ్యక్తులపై రంగులు చల్లితే చర్యలు తీసుకోబడతాయని ప్రజలకు సూచించారు మండల ప్రజలకు ఎస్సై ఎల్ శ్రీకాంత్ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు

## ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

**- ఫిబ్రవరి 22వ తేదీన ప్రమాదం**
**- నాలుగు రోజుల క్రితం ఒక మృతదేహం గుర్తింపు**

ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగి ఇరవై రోజులు దాటింది. ఫిబ్రవరి 22వ తేదీన జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోగా, నాలుగు రోజుల క్రితం ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. మిగిలిన ఏడుగురిని గుర్తించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.వారి జాడను గుర్తించేందుకు సింగరేణి రెస్క్యూ బృందాలు, ర్యాట్ మైనర్స్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే, అన్వి రోబోటిక్స్, కేరళ క్యాడవర్ డాగ్స్ సహాయక బృందాలు నిత్యం శ్రమిస్తున్నాయి. ఏడుగురు ఉన్నట్లుగా భావిస్తున్న డీ–1, డీ–2 వద్ద తవ్వకాలు చేపట్టారు.

# వృద్ధుడిని బలిగొన్న స్కూల్ బస్సు..



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 13 రోడ్డుపై వెళ్తున్న వృద్ధుడిని స్కూల్ బస్సు ఢీ కొట్టిన ఘటన పోసానిపేట గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా కథలాపూర్



మండలం పోసానిపేట గ్రామానికి చెందిన మొగుళ్ల ఎర్రన్న (70) రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో కోరుట్ల ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో ఢీ కొట్టింది దాంతో ఎర్రన్న కింద పడిపోయాడు అతని చేత పైనుండి బస్సు వేగంగా వెళ్లడంతో తీవ్ర గాయం అయింది దాంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ కు తరలిస్తున్న క్రమంలో ఎర్రన్న మృతి చెందాడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక సివిల్ హాస్పిటల్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు

## ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో పోషన్ మేళా...



ముస్తాబద్బీ మార్చ్ 13 (తెలంగాణ పత్రిక) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పోషన్ మేళా ప్రోగ్రాం నిర్వహించి సూక్ష్మ పోషకాలలో భాగం అయినా అయోడిన్ లోపం ద్వారా యుక్తవయస్సు మహిళల్లో థైరాయిడ్, గాయిటర్ వంటి రుగ్మతలు వస్తాయని, పిల్లల్లో మందబుద్ధి, శారీరక ఎదుగుదల లోపిస్తుందని, అందువలన అయోడిన్ ఉన్న ఆహార పదార్థాలు, పాలు, పాలపదర్థాలు, అయోడైజ్డ్ ఉప్పు, చేపలు, రొయ్యలు, మరియు కూరగాయలు, నాణ్యమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని వివరించారు. అనంతరం అయోడిన్, పోషకాహారం పైన ఆటల పోటీలు, క్విజ్ నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ రాజశేఖర్, మండల కోఆర్డినేటర్లు బాబు, తిరుపతి, లక్ష్మణ్, సంగీత, రమ్య, పాఠశాల ప్రధానోధ్యాయులు రవీందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలు



ముస్తాబాద్ మార్చ్ 13 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళా మండల నాయకురాళ్ళు మెంగని స్వర్ణ, మెంగని బాల్ లక్ష్మి, కుర్ర సావిత్రి ఆధ్వర్యంలో పుట్టినరోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకురాళ్ళు మాట్లాడుతూ తెలంగాణ జాగృతిని స్థాపించి, తీరొక్క పూలతో పేర్చే తెలంగాణ పండుగ బతుకమ్మను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు పరిచయం చేసి, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా చేస్తూ సామాజిక కార్యక్రమాలతో ఎప్పుడూ ప్రజల్లోవుండే కవితకు నిండు నూరేళ్లు ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండి.సర్వర్, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, యూత్ మండలాధ్యక్షుడు శీలం స్వామి, మాజీ సర్పంచ్ లు నల్ల నర్సయ్య, దమ్మ రవీందర్, నాయకులు రాజమల్లు, శ్రీనివాస్, నర్సింలు, రంజిత్, వంగూరి దిలీప్, కిషన్, పద్మ రెడ్డి, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరస్పర ఆనందాన్ని పంచే పండగ హెూలీ

**-ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్.**

రాయికల్ మార్చి 13(తెలంగాణ ప్రతిక):పరస్పర ఆనందాన్ని పంచే పండుగ హెూలీ అని ప్రగతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ అన్నారు. ప్రగతి ఉన్నత పాఠశాలలో నిర్వహించబడిన ముందస్తు హెూలీ పండుగ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,హెూలీ పండుగ భారతదేశంలో ఎంతో ప్రత్యేకమైనదని,ఇది రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిందని, సాధారణంగా ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారని,హెూలిక దహనంతో చెడ్డదానిపై మంచిదానిది గెలిచినట్లు సూచిస్తుందని,ప్రజలు రంగులు చల్లుకుంటూ, పరస్పరం ఆనందాన్ని పంచుకుంటారని,హెూలీ అందరినీ సమానంగా చేసి,విభేదాలను మరిచిపెట్టి కొత్త నడవడికకు నాంది పలుకుతుందని,హెూలీ అంటే సందడి, స్నేహం, ప్రేమ, మరియు బంధాలను మరింత బలపరిచే పండుగ అని అన్నారు. పిల్లలు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్ మార్చి 13(తెలంగాణ ప్రతిక):జాబ్ కార్డులు కలిగిన కూలీలందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ అన్నారు. గురువారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పర్యవేక్షించారు. ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీల హాజరు నమోదు వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు.వేసవి కాలం దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.కూలీలు చేసిన పనులకు సంబంధించిన కొలతలను పరిశీలించారు.ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం తొందరగా పనులకు రావాలని కూలీలకు సూచించారు. జగిత్యాల జిల్లా మార్చి 31 వరకు 4 లక్షల పని దినాలు చేయాలని టార్గెట్ ఉందని జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులకు రావాలన్నారు.ఫారం ఫండ్,నీటి నిల్వ కందకాలు,పర్క్యులేషన్ ట్యాంక్ హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.నర్సరీని సందర్శించి మొక్కల పెంపకంలో వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో సుష్మ,ఏపీవో దివ్య, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, టెక్నికల్ అసిస్టెంట్ వీణారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్,కారోబార్ ప్రశాంత్, గ్రామస్తులు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వశాంతి స్కూల్ ముందస్తు హెూలీ పండగ...

రాయికల్ మార్చి 13(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి స్కూల్ లో ముందస్తు హెూలీ వేడుకలు అంగరంగ వైభవంగా విద్యార్థినీ,విద్యార్థులు అందరూ తమ తోటి స్నేహితులతో ఎంతో ఆనందోత్సహాలతో రంగులు పూసుకుంటూ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ జిల్లా గంగాధర్ మాట్లాడుతూ హెూలీ పండుగ అనేదిపురాణాల ప్రకారం చూస్తే%ౌ% హెూలికా అనే రాక్షసి మంటల్లో మాడి మసైపోయిన సందర్భంగా హెూలీ జరుపుకుంటారు. విష్ణు భక్తుడు ప్రహ్లాదుడి తండ్రి హిరణ్యకశ్యపుడు. ప్రహ్లాదుడిని చంపడానికి రాక్షసి హెూలికా ప్రయత్నిస్తుంది. ప్రహ్లాదుడు విష్ణు భక్తుడు కావడం, తనని మాత్రమే పూజించాలన్న తన మాట వినకపోవడంతో హిరణ్యకశ్యపుడే తన ప్రహ్లాదుడిని చంపాలని ఆదేశాలు ఇస్తుంటాడు.ఈ క్రమంలో ప్రహ్లాదుడిని హెూలికా మంటల్లో వేస్తుంది. అయితే, ప్రహ్లాదుడిని విష్ణు రక్షిస్తాడు. ఆ మంటల్లో హెూలికా పడి కాలిపోతుంది. దీంతో అప్పటి నుంచి ప్రజలు హెూలి పండుగను జరుపుకుంటారని హిందువుల నమ్మకం అంతే కాకుండా హెూలీ పండుగ జరుపుకోవడం వెనుక హెూలికా దహనం కథ మాత్రమే కాదు మరో కథ కూడా ప్రాచుర్యంలో ఉంది. శివుడు తపస్సులో ఉంటాడు. ఆ దేవదేవుడికి ఆటంకాలు కలిగించడానికి పూల బాణాలు వేస్తాడు కామదేవుడు. దీంతో శివుడు ఆగ్రహంతో కామదేవుడి శరీరాన్ని నాశనం చేస్తాడు. మూడో కంటిని తెరిచి అతడి శరీరాన్ని కూడా బూడిద చేస్తాడు.అయితే, తన భర్త కామదేవుడిని బతికించాలని రతీ దేవి ప్రార్థన చేస్తుంది. కరుణామయుడైన శివుడు%ౌ% చివరకు కామదేవుడికి ఊపిరి ఊదుతాడు. హెూలీ ముందురోజు కాముడి దహన వేడుకలు జరుపుకుంటాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్ రంజిత్ చారు సంజన శృతి ఇందుజ మనీషా రజిత అపర్ణ మమత శ్రీజ ప్రత్యూష మమత రాజలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15 నుంచి ఏ.ఐ . ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన...

**- విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా**

**- 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాల పెంపు లక్ష్యం**

**- ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ విద్యా బోధన పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి**

**- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





సిరిసిల్ల, మార్చి 13,(తెలంగాణ పత్రిక)ఈ నెల 15 వ తేదీ నుంచి జిల్లాలలో ఎంపిక చేసిన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) ఏ.ఐ ను వినియోగిస్తూ సులభతరంగా విద్యాబోధన చేసేందుకు చర్యలు చేపట్టాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు.గురువారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ విద్యా బోధన పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఫిబ్రవరి నెలలో సర్కార్ బడిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద 6 జిల్లాలో ప్రారంభించామని, అది మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని మార్చి 15 నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు, అభ్యాస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి జిల్లాలో కొన్ని ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ముందస్తుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ఏ.ఐ వినియోగిస్తూ సులభతరంగా విద్యా బోధన చేయాలని అన్నారు.ఏ.ఐ. కోర్సు ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు వీలుగా ప్రతి పాఠశాలలో ఐదు కంప్యూటర్లు, అవసరమైన ఇంటర్నెట్ కనెక్షన్, హెడ్ ఫోన్స్ ఇతర సామాగ్రి అందుబాటులో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. జిల్లాలో ముందుగా ఎంపిక చేసిన పాఠశాలలో ఏ ఏ కోర్సు ద్వారా విద్య బోధన జరుగుతుందని, ఇక్కడ వచ్చే ఫలితాలను అంచనా వేస్తూ భవిష్యత్తులో దీన్ని మరింత విస్తరించి ఎందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లను ఉపయోగించి విద్యార్థులకు శిక్షణ ఇప్పించాలని పేర్కొన్నారు ముందుగా విద్యార్థులు తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి వారితో వారికి ఎఫ్ఎల్ఎం తో వచ్చే ఫలితాలను వివరించాలని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చదవడం రాయడం లో ఇలాంటి ఇబ్బంది పడకుండా చూడాలని ఉంది ప్రధాన ఉద్దేశం కంప్యూటర్లు ఇతర సామాగ్రి కోసం స్వచ్ఛంద సంస్థలను ఇతర సంస్థలను నుంచి సహాయం తీసుకోవచ్చు అని తెలిపారు అలాగే ఆయా జిల్లాల్లో అవసరమైన సామాగ్రి ఇతర పరికరాలు వివరాలను తమకు పంపించాలని సెక్రెటరీ విద్యాశాఖ సెక్రటరీ సూచించారు.

# ఆశ వర్కర్ల భద్రతకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి నిరసన చేశారు



ముస్తాబాద్ మార్చ్ 13 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్లకార్డులతో ఆశా వర్కర్ల నిరసన చేశారు. జగిత్యాల జిల్లాలో ఆశా వర్కర్ పై జరిగిన అత్యాచార ఘటనను నిరసిస్తూ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌక్ వద్ద ఆశా వర్కర్లు డిమాండ్లతో కూడిన ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ , ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో ఆరోగ్య కార్యకర్తలుగా ప్రజల ఆరోగ్యాలను కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా ఆరోగ్య కార్యకర్తలుగా ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని అటువంటిది సభ్య సమాజం తలదించుకునే విధంగా జగిత్యాల జిల్లాలో ఆశా వర్కర్ పై అత్యాచారం ఘటన రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లను దిగ్భ్రాంతికి గురి చేసిందని పొద్దున లేచి రాత్రి వరకు ఎండ , వాన , చలిలో కూడా పనిచేస్తూ ప్రజలకు ఆరోగ్యపరంగా ఎన్నో రకాల సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కూడా రాష్ట్రంలో సరియైన భద్రత లేని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని , బాధిత ఆశా వర్కర్ కు ప్రభుత్వం న్యాయం చేయాలని , ఇకముందు ఇలాంటి సంఘటనలు ఎక్కడా జరగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని లేకుంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతావని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్ , మండల కార్యదర్శి గీస బిక్షపతి , దేవిక , జ్యోతి , భాగ్యలక్ష్మి , రాధ , నవిత , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



సిరిసిల్ల, మార్చి14,(తెలంగాణ పత్రిక)మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆయన ఆదేశించారు.జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారి రాధా బాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అద్దె వసూలు చేయడంలో వక్ఫ్ బోర్డు అధికారులు విఫలయం అయ్యారు...

**- ఎస్ ఏ మోసిన్, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్**




కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 13:నగరంలోని నడిబొడ్డున ఉన్న మదీనా షాపింగ్ కాంప్లెక్స్ కరీంనగర్ షెటర్లకు సంబంధించిన సంబంధిత బకాయిలను వసూలు చేయడంలో వక్ఫ్ బోర్డ్ అధికారులు విపల మయ్యారని మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఆరోపించారు. అద్దె బకాయిలను వసూలు చేయడంలో వక్ఫ్ బోర్డ్ అధికారులు నిర్లక్ష్యం వహించారని విమర్శించారుఅధికారుల వైఖరికి నిరసన చేపడుతామన్నారు షట్టర్లలో అద్దెకు ఉంటున్న కిరాయిదారులు సైతం సరైన సమయంలో అద్దెలు చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారుమదీనా షాపింగ్ కాంప్లెక్స్ షట్టర్ నెంబరు 26, 27 పవన్ అప్లైయన్స్ యజమాని రవి పేరున 622.5 చదరపు మీటర్లు గల షెటర్ నుంచి వక్ఫ్ బోర్డుకు రూపాయలు 25, 44,350 చెల్లించాల్సి ఉండగా నోటీసు ఇచ్చారన్నారు,చోద్యం ఏమిటంటే నోటీసు జారీ చేసి సుమారు రెండు సంవత్సరాలు గడిచిన నేటి వరకు మదీనా కాంప్లెక్స్ కరీంనగర్ యొక్క షట్టర్ కిరాయి వారి నుండి బకాయిలు ను చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోకపోవడం బకాయిదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోలేదు లేదా స్వీకరించబడలేదు. మదీనా షాపింగ్ కాంప్లెక్స్ కరీంనగర్ షట్టర్ల యజమాని దగ్గర నుంచి కిరాయి బకాయి వెంటనే వసూలు చేయాలని డిమాండ్ చేస్తున్నాముఇట్టి విషయం గురించి రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ గారి దృష్టికి త్వరలో తీసుకు వెళ్తాం, అదేవిధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వపై ఒత్తిడి తీసుకు వస్తాంపవన్ అప్లైయన్స్ యజమాని రవికుమార్ షెట్టర్ ముందు ధర్నా కార్యక్రమం చేస్తామని హెచ్చరిస్తున్నాంవిలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అహమ్మద్ అలీ ,హాజీ, ఇమ్రాన్, కరీం ,ఆసిఫ్, మాజీద్, సాదిక్, ఆరిఫ్ ఖాన్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు

# హెూలీ పండుగను ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో సురక్షితంగా జరుపుకోవాలి...

**రోడ్లపై గుమి గుడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, పరిచయంలేని వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవు.**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.,**

సిరిసిల్ల, మార్చి 13,(తెలంగాణ పత్రిక) హెూలీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో , సురక్షితంగా జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం,పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం,బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ..హెూలీ వేడుకల సందర్భంగా జిల్లాలో ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని.యువకులు అత్యుత్సాహం ప్రదర్శింస్తూ ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేసిన , చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.హెూలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం,లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు అని సూచించారు.పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేసిన,గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా,ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని,తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి విజ్ఞప్తి చేసినారు.

## వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా



గొల్లపల్లి మార్చి 13(తెలంగాణా పత్రిక)సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్ఈ సాలియా ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలకేంద్రము లో కురుమ వాడ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ ద్వారా 100 %ఖవాూ 3జూష్ట్ర% ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రారంభించి వినియోగదారులకు విద్యుత్ భద్రతా మరియు పొదుపు సూచనలు, రైతులకు మోటార్ల వద్ద కేపాసిటర్ ఏర్పాటు వలన కలిగే లాభాలు వివరించారు రాబోయే వేసవి దృష్ట్యా అన్ని గ్రామాల్లో నిరంతర విద్యుత్ సరఫరా కై అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. అనంతరం గొల్లపల్లి సబ్ స్టేషన్ లో నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్ కంట్రోల్ రూమ్ ను ప్రారంభించి విద్యుత్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఇ గోపికృష్ణ, సివిల్ ఏడీఇ అనుప్ , గొల్లపల్లి ఏడిఇ వరుణ్ కుమార్,గొల్లపల్లి ఏ ఈ రాకేష్ కుమార్, విద్యుత్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



గంగాధర, మార్చి 13 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మెచినేని నవీన్ రావు మండల ఎమ్మార్వో కి రైతుల గురించి వినతి పత్రాన్ని అందజేశారు.గంగాధర మండలంలోని ఆయా గ్రామాల్లో వరి పంట సాగు చేసిన రైతులు నీళ్ళు లేక ఎండిపోయిన వరి పంట పొలాలను సర్వే చేపించి నష్టపోయినా రైతులకు ఎకరానికి 25000 వేల చొప్పున నష్టపరిహారాన్ని ప్రభుత్వం రైతులకు అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రభుత్వాన్ని డిమాండి చేసారు.నీళ్ళు లేక రైతుబంధు రాక రైతు రుణమాఫీ కాక పరిస్థితి తీవ్రంగా ఉందని రైతులు నష్టపోయి అప్పుల పాలై రైతులు ఆత్మాహత్యలకు పాల్పడుతున్నారు అని చెప్పారు.అదే విధంగా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి బిఆర్ఎస్ నాయకుల ధర్నా...



**- ఎండిపోతున్న పంటలకు నీటిని విడుదల చేయాలి**

గంగాధర, మార్చి 13 (తెలంగాణ పత్రిక):చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని రైతుల పంటలకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, వరద కాలువ నుంచి నీటిని విడుదల చేసి రైతులను కాపాడాలనీ గంగాధరలోని మధురనగర్ చౌరస్తాలో మండల బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి , ధర్నా ను చేపట్టారు. కొద్దిసేపు బసులు ఆటో లు ఎక్కడివి అక్కడ నిలిచిపోయాయి. అనంతరం అక్కడికి చేరుకున్న పోలీసులు బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి స్థానిక పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండిపోతున్న పంట పొలాలకు వెంటనే నీటిని విడుదల చేయాలని నిరసన తెలియజేస్తే, రైతుల తరుపున ప్రశ్నిస్తే దౌర్జన్యంగా అరెస్టులు చేయడం దారుణ%శీ% అని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే రైతులు బాధ పడుతున్న పట్టించుకోకపోవడం, వారి పట్ల నిర్లక్ష ధోరణి సరికాదని తెలిపారు.

## శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానంలో కల్వకుంట్ల కవిత జన్మదిన మహెూత్సవం ఘనంగా వేడుకలు





సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మార్చి 13తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ రుద్రమదేవి, తెలంగాణ మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత, బీసీ రిజర్వేషన్ కై పోరాడుతున్న బహుజన వాది మరో సావిత్రిబాయి పూలే, తెలంగాణ జాగృతి అధినేత్రి,నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు సారంగాపూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీమతి కల్వకుంట్ల కవిత జన్మదిన మహెూత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తేలు రాజు, మాజీ సింగిలవిండో చైర్మన్ సత్యం రావు, మాజీ సర్పంచులు సంతోష్ నాయక్, వెంకటేష్, బుచ్చిమల్లయ్య. ప్రధాన కార్యదర్శి ఆనంతులగంగారెడ్డి, ఉద్యమకారులు సాంబారి గంగాధర్, ఎడబాట్ల ప్రసాద్, వోడ్నాల జగన్, జెలందర్, రమేష్ నాయకులు భాస్కర్, సుమన్, మదన్, రవి, వెంకటేష్, నవీన్,వేణు, బింగి రాజేష్, కోర్రి రమేష్, సుద్దల రాజకుమార్, పూడూరి శోభన్, అత్తినేని నరేష్, అలీమ్, రాజన్న, శ్రీను, పరమేష్, శంకర్, మల్లయ్య, తిరుపతి,భైరవేణి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.సి కవిత జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సారంగపూర్ మండల్ బిఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్ మండల్ (తెలంగాణ దినపత్రిక) మార్చి 13 తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ రుద్రమదేవి, తెలంగాణ మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత, బీసీ రిజర్వేషన్ కై పోరాడుతున్న బహుజన వాది మరో సావిత్రిబాయి పూలే, తెలంగాణ జాగృతి అధినేత్రి,నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సారంగాపూర్ మండల అధ్యక్షుడు తేలు రాజు ,సీనియర్ నాయకుడు నరేష్ ,యువ నాయకులు వేణు లైశెట్టి .



## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ ప్యాడ్ లు,పెన్నులు అందజేసిన బిఆర్ఎస్ నేతలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 13 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేటలోని మోడల్ హై స్కూల్ తోపాటు స్కూల్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేయగా వాటిని విద్యార్థులకు బిఆర్ఎస్ నాయకులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము అధికారంలో ఉన్నా లేకున్నా విద్యార్థులకు యధావిధిగా మా నాయకుడు ప్యాడ్స్, పెన్నులను అందజేయడం జరిగిందన్నారు విద్యార్థులు బాగా చదువుకుని ప్రతి ఒక్కరూ మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని న్నారు.కార్యక్రమంలోగ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోలునూరి వేణుగోపాల్మాజీ మార్కెటింగ్ చైర్ మెన్ కొత్తింటి హనుమంత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అంబర్ నాయక్ మాజీ



సర్పంచ్ బాల్య నాయక్ రాజిరెడ్డి మోహన్ రెడ్డి వెంకన్న విపి రాజిరెడ్డి వంగ నారాయణ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నిధులతో సిసి రోడ్డుకు శంకుస్థాపన

గంగాధర, మార్చి 13 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామంలోనీ రాముల వారి గుట్ట నుండి పెద్దమ్మ గుడి వరకు సి సి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ద్వారా నిధులు విడుదల చేసింది. గురువారం సి సి రోడ్డుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్, మండల అధ్యక్షుడు పంజలా ప్రశాంత్, మాజీ అధ్యక్షుడు కోల అశోక్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వినయ్ సాగర్ మల్యాల, పార్టీ నాయకులు వొడ్నాల రాజు, రాజశేఖర్, ఆంజనేయులు , భార్గవ్ , గ్రామ శక్తి కేంద్ర ఇంచార్జి జాతరగొండ మహేష్ , బూత్ అధ్యక్షులు కాంపెల్లి తిరుపతి, శ్యామ్, శ్రీధర్, సాయి,



శ్రీకాంత్, కిరణ్, మహిపాల్, రాజు , తిరుపతి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్, ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## హెూలీ పండుగ ప్రశాంతంగా జరుపుకోండి




**- మల్లాపూర్ ఎస్సై కే,రాజు**

మల్లాపూర్ (తెలంగాణ పత్రిక) మార్చి 13 2025మల్లాపూర్ మండల ప్రజలకు ఎస్సై కే రాజు హెూలీ పండగ సందర్భంగా పత్రిక ప్రకటన ద్వారా పలు సూచనలు తెలియజేస్తూ హెూలీ రోజున వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ వెళ్లకూడదని రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండాలని, సహజమైన రంగులతో హెూలీ ఆడుకోవాలని వాహనాలపై వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉండాలని ఇబ్బంది కలిగిస్తే నిందితులు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రశాంత వాతావరణంలో వారి వారి ఇంటి వద్ద హెూలీ సంబరాలు జరుపుకోవాలని తెలియని వ్యక్తులపై రంగులు చల్లితే చర్యలు తీసుకోబడతాయని ప్రజలకు సూచించారు మండల ప్రజలకు ఎస్సై కే రాజు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధిస్తారు

**- ధనపురి సాగర్**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 13: హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ 20వ డివిజన్ ఆరెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మా సంస్థ పక్షణ పరీక్ష సామాగ్రి (అట్టలు మరియు జిమెటరీ బాక్స్ ) అందజేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని, ఇతర విద్యార్థులతో పోల్చుకోకుండా, సానుకూల దృక్పథంతో ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. అలాగే ప్రశ్న పత్రంను మూడు నాలుగు సార్లు చదివి అర్థం చేసుకొని సమాధానం రాయడానికి పూనుకోవాలని సూచించారు. రాబోవు వార్షిక పరీక్షలో ఏ విద్యార్థి అయితే 9.8 జిపిఎ పై సాధిస్తారు వారికి సంస్థ పక్షాన 2016 నగదు పారితోషికం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనిత సంస్థ సభ్యులు %+%. శ్రీధర్ రెడ్డి,%ఖ%.మన్ సాయి, హిమ సాయి, రక్షన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో వృద్ధురాలి ఆత్మహత్య



చొప్పదండి, తెలంగాణ పత్రిక,మార్చి 13.చొప్పదండి పట్టణం కుమ్మరివాడకు చెందిన తాళ్లపల్లి అమృతవ్వ (70) మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడింది. మార్చి 12 న తన కుమారుల భూమి గొడవల కారణంగా మనస్థాపంతో జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కి చీరతో ఉరి వేసుకొని చనిపోయింది.ఇట్టి విషయాన్ని స్థానికులు అమృతవ్వ చిన్న కుమారుడైన తాళ్లపల్లి సంతోష్ కి సమాచారం ఇవ్వగా తను కరీంనగర్ నుండి వచ్చి చూసేసరికి తన తల్లి అమృతవ్వ చనిపోయి ఉందని, ఇట్టి విషయం పై తాళ్లపల్లి సంతోష్ పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ ఐ గొల్లపల్లి అనూష ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థి ఆత్మహత్య

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 13.చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన పుసాల రోహిత్(17) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.కరీంనగర్ లో ఓ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రోహిత్ చదువులో వెనుకబడి పరీక్షలలో ఫెయిల్ అవుతానేమో అని మానసికంగా బాధపడుతూ ఉండేవాడని,రోహిత్ ను బాధపదవద్దని తల్లి పుసాల కవిత చెప్తు ఉండేది.ఈ క్రమంలో మార్చి 12న రాత్రి 12 గంటల వరకు రోహిత్ చదువుకుంటూ ఉన్నాడనీ, తర్వాత మార్చి 13 తెల్లవారుజామున 3.30గంటలకు మృతుడి పెద్దమ్మ అయిన రావుల అరుణ నిద్ర లేచి చూడగా ఇంటి ముందు రేకుల వరండాలో చీరతో ఉరి వేసుకొని వేలాడుతుండగా మృతుని పెద్దమ్మ ఏడ్చుకుంటూ కేకలు వెయ్యగా ఇంటి పక్కన వాళ్ళు అందరం కలిసి తన కొడుకుని ఉరి నుండి కిందకు దించి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడనీ, ఈ విషయాన్ని రోహిత్ తల్లి పూసల కవిత పోలీసులకు పిర్యాదు



చెయ్యగా సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించి,కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్.ఐ గొల్లపల్లి అనూష ఒక ప్రకటనలో తెలియజేసారు.

# ట్రాఫిక్ అవగాహన పార్కుతో ప్రమాదాల నివారణ





**- ట్రాఫిక్ పార్కు సందర్శించడం ద్వారా పిల్లలకు అవగాహనతో పాటు ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 13:తిమ్మాపూర్ లోని రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో గల పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ పార్కులో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ పట్ల పిల్లలకు అవగాహన కలిగించే అన్ని రకాల బోర్డులు, గుర్తులు, సిగ్నల్స్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. నమూనా ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి అక్కడ అప్రమత్తత కోసం తీసుకోవాల్సిన చర్యలు వివరించే బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ ట్రాఫిక్ పార్కు సందర్శించేలా చూడాలని తెలిపారు. చిన్నప్పటి నుండే ట్రాఫిక్ అవగాహన వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ట్రాఫిక్ పార్క్ లో ఏర్పాటు చేసిన ప్రతి గుర్తు గురించి పిల్లలకు వివరించాలని అన్నారు. పార్కు డివైడర్లలో పూల మొక్కలు నాటించాలని సూచించారు. పార్కు సందర్శించేందుకు వచ్చిన పాఠశాల విద్యార్థులను పలకరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు.అనంతరం ఇక్కడ ఉన్న క్యాంటీన్ ని పరిశీలించారు. స్వశక్తి కేంద్రాల ద్వారా ఈ క్యాంటీన్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం, డిటివో శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవిఐ రవికుమార్, తహసిల్దార్ విజయ్, ఎంపీడీవో విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# చందుర్తి ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**- ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వినయ్ కుమార్**




చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. మార్చ్ 13.చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ, హర్యానా సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేక వస్త్రధారణలో విద్యార్థులు పాఠశాలకు వచ్చి అందరిని అలరించారు. వారు తయారుచేసిన వంటకాలను పాఠశాలలో ప్రదర్శించారు. హర్యానా ఆహారపు అలవాట్లకు సంబంధించి దాదాపు 20 రకాల వంటకాలతో పాటు తెలంగాణ కు సంబంధించిన పిండి వంటకాలను విద్యార్థులు ప్రదర్శించారు. రెండు రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలను పోల్చుకొని రెండు రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలపై విద్యార్థులు అవగాహనను పెంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వినయ్ కుమార్, మూడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం, సనుగుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, చందుర్తి మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరై విద్యార్థుల వేషధారణ చాలా బాగుందని అన్నారు. వారు తయారు చేసిన వంటకాలను తిని చూసి విద్యార్థులను అభినందించారు. తెలుగు పదాలను హర్యానా భాషల్లోకి ట్రాన్స్లేట్ చేస్తూ మాట్లాడిన ఐదవ తరగతి విద్యార్థి సాత్విక్ ను మండల విద్యాధికారి వినయ్ కుమార్ అభినందిస్తూ తన సొంత పెన్నుని బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఒక రాష్ట్రం గురించి మరో రాష్ట్రంలో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. హర్యానాకు సంబంధించిన విషయాలు మనం నేర్చుకున్నట్లే.. మన తెలంగాణ పండగ బతుకమ్మ మరియు సంస్కృతి సంప్రదాయాలను వాళ్ల విద్యార్థులు కూడా నేర్చుకుంటారని అన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు మన రాష్ట్రం వరకే పరిమితం కాకుండా దేశమంతా తెలియాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ చందుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత, గొల్లవాడ ప్రధానోపాధ్యాయులు గుర్రం బాలకిషన్, ఉపాధ్యాయులు ప్రసాద్, కొత్తూరి శ్రీధర్, రాకం రవి, కాపిల్ల నరేష్, అనిత, స్వప్న, మమత, జ్యోతి, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరలు, గ్రామానికి బెంచీల వితరణ

చొప్పదండి మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో పేరం కిషన్ (క్రిష్ణ) తల్లిదండ్రులు క్రి. శే పేరం గంగమ్మ పేరం-బక్కయ్య మరియు భార్య క్రి.శే పేరం విజయలక్మి జ్ఞాపకార్థం పేరం కిషన్ (క్రిష్ణ ) వారి కుమారుడు-కోడలు పేరం సురేందర్ -సౌజన్య నిరుపేద కుటుంబానికి చెందిన మహిళలకు చీరలు పంపిణి తో పాటు కూర్చోవడానికి 2 బెంచీలు అందజేశారు. రాగంపేట వాస్తవ్యులు రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కాస నర్సయ్య వారి తల్లిదండ్రులు క్రీ శే కాస పాపమ్మ -వెంకయ్య గార్ల జ్ఞాపకర్థం 6 బెంచీలు గ్రామానికి అందించారు. గ్రామానికి ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్నందుకు పేరం కిషన్ మరియు కాస నర్సయ్యకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ గ్రామ సర్పంచ్ మామిడి లత -రాజేశం , సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్, పేరం సత్యనారాయణ, పేరం అశోక్, పేరం శివయ్య, దీకొండ ప్రభాకర్, దీకొండ రమేష్, ఎద్దు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎస్పీ మహేష్ బి గితే





**- జిల్లా ఎస్పీకి స్వస్థితో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు వేద పండితులు.**

వేములవాడ,మార్చి,13, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని నూతనంగా వచ్చిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే దర్శించుకొనిప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారి కళ్యాణ మండపంలో అర్చుకులు వేదోక్త ఆశీర్వాదం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు. ఎస్పి వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, రూరల్ సీఐ శ్రీనివాస్, మరియు ఎస్పీఎఫ్ ఏఎస్ఐ కరణ్ సింగ్ ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత చారి ఉన్నారు. ఎస్పీఎఫ్ ఏఎస్ఐ కరణ్ సింగ్ సిబ్బంది ఎస్పీ గారిని దేవస్థానం గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి ప్రసాదం అందజేశారు. వారి వెంట ఎస్పీఎఫ్ సిబ్బంది అశోక్ రాజు, ప్రవీణ్, గణేష్, నరేందర్, తదితరులు ఉన్నారు.

# రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 13:- ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం సాయంత్రం హైదరాబాద్ ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్ లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు పంపించాలని సూచించారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో స్థానిక సంస్థల అదనపు




కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ లు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కలిసిమెలిసి చేసుకునే పండగల వల్ల బంధాల విలువలు పెరుగుతాయి

**-వ్యక్తుల మధ్య రాగద్వేషాలు దూరమౌతాయి**

**- హెూళి పండుగ సందర్బంగా కాముని దహనంతో పాటు రంగుల విషయంలో జాగ్రత్తలు పాటించండి-ఎస్పీ జానకి షర్మిల**

**- సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి.**

**- సంప్రదాయ రంగులు ఉపయోగం ఆరోగ్యకరం.**

**- ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు.**

**- మహిళల పట్ల మర్యాదగా ఉండాలి. అని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్.**




నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 13:- హెూలీ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పి డా. జి. జానకి షర్మిల, ఐపిఎస్ నిర్మల్ జిల్లా ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలి, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవడం వల్ల బంధాల మధ్య దూరం తగ్గి ద్వేషపూరిత మనసులు సైతం కరిగిపోయి కలిసిపోయే మనస్తత్వం వీలవుతుందని తెలిపారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరారు. నీటి ప్రవాహం ఉన్నచోట గాని, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని విజ్ఞప్తి చేసారు.

# తోటి మిత్రులకు ఆర్థిక సహాయం...

తెలంగాణ పత్రిక మార్చి 13 దండేపల్లి దండేపల్లి మండల కేంద్రంలోని తోటి మిత్రులు మరణించిన వారి కుటుంబాలకు 20.000 ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు దండేపల్లి ఉన్నత పాఠశాలలో 2005 బ్యాచ్ విద్యార్థులైన ఎస్సీ హాస్టల్లో ఉండి మంచిర్యాలకు చెందిన అన్నదమ్ములైన నాగరాజు మరియు తిరుపతి గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయం ఇటీవల 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో విషయం తెలియడం జరిగింది.ఇట్టి విషయంపై మిగతా మిత్రులందరికీ సకాలంలో స్పందించి వారి యొక్క కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు సాయికుమార్ అనిల్ స్వామి ప్రసాద్ మహేష్ నరసింగరాజు తదితరులు పాల్గొన్నారు

# సహజరంగులే మన సంస్కృతి-ప్రిన్సిపల్ నవీన్ కుమార్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 13:- సారంగాపూర్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో మరియు ప్రైవేటు పాఠశాలల్లోనూ ముందుగానే హెూలీ పండుగ సంబరాలను విద్యార్థులు జరుపుకున్నారు. అందులో భాగంగా స్థానిక వింధ్య స్కూల్లో హెూలీ సంబరాలు చేసుకోవడం జరిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మాట్లాడుతూ సహజంగా తయారయ్యే రంగులను వాడాలంటూ విద్యార్థులకు సూచించారు. దాంతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను వాటి విశిష్టతను కూడా విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. నవీన్ కుమార్ ,శ్రీరామ్ శ్రీనివాస్, సాయినాథ్,శ్రీనివాస్ గౌడ్ ,భారతి, సుమన్య, శ్రీలత, లావణ్య ,.పూజ, కె.పల్లవి, లక్ష్మీ, మంజుల ,సౌజన్య, సులోచన, ఏ.పల్లవి ,శ్రేని, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# తోటి మిత్రులకు ఆర్థిక సహాయం

తెలంగాణ పత్రిక మార్చి 13 దండేపల్లి దండేపల్లి మండల కేంద్రంలోని తోటి మిత్రులు మరణించిన వారి కుటుంబాలకు 20.000 ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు దండేపల్లి ఉన్నత పాఠశాలలో 2005 బ్యాచ్ విద్యార్థులైన ఎస్సీ హాస్టల్లో ఉండి మంచిర్యాలకు చెందిన అన్నదమ్ములైన నాగరాజు మరియు తిరుపతి గత రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది ఈ విషయం ఇటీవల 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో విషయం తెలియడం జరిగింది.ఇట్టి విషయంపై మిగతా మిత్రులందరికీ సకాలంలో స్పందించి వారి యొక్క కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు సాయికుమార్ అనిల్ స్వామి ప్రసాద్ మహేష్ నరసింగరాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవం





మందమర్రి టౌన్ మార్చి13 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణంలో ని ఎమ్మెల్యే కాలనీ, ఊరు రామకృష్ణాపూర్,లో గలశ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల భాగంలో మూడో రోజు అయిన ఈ రోజు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో స్వామివారి హెూమ కార్యక్రమం, తదానంతరం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ నిర్వహించబడ జరిగినది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించి స్వామివారి మహా ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది

# వరి పంటలను సందర్శించిన వ్యవసాయ అధికారి

భీమారం మార్చ్ 13 ( తెలంగాణ పత్రిక): భీమారం గ్రామంలో వరి క్షేత్రాలకు సందర్శించిన మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అత్తె సుధాకర్ మాట్లాడుతూవరిలో బ్యాక్టీరియా ఎండు తెగులు గుర్తించి దీని నివారణకు గాను కాసుగామైసిన్ 5% ంకాపర్ ఆక్సి క్లోరైడ్ 45% 500%స్త్రఎం% లేదా ప్లాంటోమైసిన్ 100 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసి ఈ వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా చాలావరకు వరి పొట్టదశలో ఉంది కావున రైతులు ఈ దశలో 20 కిలో యూరియా మరియు 12.5 కిలోల పొటాష్ వేసినట్లయితే మంచి దిగుబడులు ఆశించవచ్చని తెలిపారు.

# హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



- ఎస్ఐ ఎన్ మధుకర్

కొమురంభీమ్ ఆసిఫాబాద్ కౌటాల మార్చి 13,తెలంగాణ పత్రికకౌటాల మండల ప్రజలకు హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలిని ఎస్ఐ ఎన్ మధుకర్ అన్నారు,వారు మాట్లాడుతూ మండలంలో తాడ్ పల్లి, విర్దండి, తుమ్మిడి హెట్టి ప్రాణహిత నది పరివాహక ప్రాంతాల ప్రజలు,యువకులు నది తీరంలో స్నానాలకు వెళ్లకూడదని కోరుతున్నాము.మద్యం తాగి వాహనాలు నడప వద్దు పండుగ వాతావరణాన్ని ముగించుకొని ఇంటికి పరిమితం కావాలి, అత్యవసర పరిస్థితుల్లో 100కు లేదా పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని కోరుతున్నము. యువకులు ప్రజలకు అసౌకర్యాలు కలిగించే చర్యలు చేపడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,

# పదిరోజుల నుండి నీటి సమస్య..!



## భగీరథున్ని దారి మళ్లిస్తున్న అధికారులు..!!

తాగే నీరుని పంటల సాగుకి మళ్లిస్తున్న మిషన్ భగీరథ సిబ్బంది



- కామ దహనం మంటల చుట్టూ పోసేందుకు సైతం నీరు లేని పండగ ఇది
- రోజుల నుండి ఇదే తంతు అయినా స్పందించని అధికారులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మార్చి 13:- త్రాగు నీటి సమస్య ఎక్కడ ఉండకూడదు అంటూ జిల్లా అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం అటువైపుగా ఆలోచిస్తున్నట్లు కనిపించడం లేదని స్పష్టంగా అర్థమవుతున్న వార్త ఇది. గత పది రోజుల నుండి ఆ గ్రామంలో నీటి సమస్య ఎదురవుతుందని గ్రామస్తులు వేరే గ్రామం నుండి త్రాగే నీరుని తీసుకొచ్చి ఉపయోగించుకుంటున్నారు. కానీ ఆ గ్రామంలో మిషన్ భగీరథ నీరు సైతం పది రోజుల్లో కేవలం రెండుసార్లు మాత్రమే వచ్చినట్లు గ్రామస్తులు తెలుపడం గ్రామ త్రాగునీటి సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. గతంలో "తెలంగాణ పత్రిక" "భగీరథున్ని దారి మళ్లిస్తున్నారు" అనే శీర్షిక ప్రచురించిన కథనానికి అప్పటికప్పుడు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చేసి చేతులు దులుపుకున్నారు తప్పితే గ్రామాల ప్రజలకి త్రాగునీటి సమస్యను దూరం చేసే ప్రయత్నాలు చేయకపోవడం గమనార్హం. ఒకవైపు జిల్లా అధికారులు త్రాగినీటి సమస్య ఎక్కడ తలెత్తకుండా ఉండేందుకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుంటూ వారికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని పదేపదే చెబుతున్నప్పటికీ కొన్ని గ్రామాలలో సెక్రటరీలు గా విధులు నిర్వహిస్తున్న కొంతమంది అధికారులు రోజుల తరబడి గ్రామాలకి వెళ్లకుండానే దుమ్మా కొడుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు. ఇలాంటి ఇబ్బందులు దాదాపు సరిహద్దు ప్రాంతాల్లోనే మండలాల్లోనే ఎక్కువ జరుగుతుండడం విశేషం. ఎందుకంటే వారిని అడిగేవారు ఎవరు ఉండరనే నమ్మకం కాబోలు. ఉన్నతాధికారులు సరిహద్దు ప్రాంతాల వరకు వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలనలు చేయలేని పరిస్థితులు ఉన్నందున ఇదే అదునుగా భావిస్తున్న కొంతమంది అధికారులు ప్రజలకు కేవలం ఒక అధికారిక మాత్రమే కనిపిస్తూ తమ హాజరు వేసుకుని వెళ్లిపోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాంటి విషయమే ముధోల్ నియోజకవర్గం లోని తానూరు మండలంలోని బోరిగాం గ్రామస్తులకి దాదాపు పది రోజుల నుండి త్రాగునీరు సరఫరా లేకపోవడం వల్ల పక్క గ్రామాలకు వెళ్లి మరి నీటిని తెచ్చుకునే పరిస్థితి వచ్చింది. ఒకపక్క గ్రామస్తులు తమకి తాగునీటి సమస్యను దూరం చేయాలని అధికారులను మండల అధికారి ఎంపీడీవోను పలుమార్లు విన్నవించినప్పటికీ తమ సమస్యను పరిష్కరించడం లేదని వాపోయారు. మరోపక్క గ్రామానికి అధికారిగా వ్యవహరిస్తున్న సెక్రటరీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మీడియాకు వీడియోల రూపంలో తెలిపే ప్రయత్నం చేశారు. ఇదే విషయమై "తెలంగాణ పత్రిక" నిర్మల్ జిల్లా ప్రతినిధి ఫోన్లో సమాచారం అడగగా భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల గ్రామంలో నీటి సమస్య ఏర్పడడం వాస్తవమేనని అందుకు తన వంతుగా అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి గురువారం మోటారులను బాగు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. "మిషన్ భగీరథ నీరు ఎందుకు రావడం లేదని అడిగిన ప్రశ్న"కి స్వయంగా గ్రామ సెక్రెటరీనే పది రోజుల్లో రెండుసార్లు వచ్చినట్లు చెబుతుండడం సరిహద్దు ప్రాంతాల గ్రామ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో కళ్ళకు కట్టినట్లు మనం అర్థం చేసుకోవచ్చు. మిషన్ భగీరథ నీటి సరఫరా లో అధికారుల అలసత్వం ఎంతలా ఉందో ఈ విషయాన్ని చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది. బోరిగం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైతం విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో సరైన నీటి సౌలభ్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల







ప్రధానోపాధ్యాయులు స్వయంగా మీడియాకి తెలపడం సమస్య తీవ్రతని తెలియజేస్తోంది. పాఠశాలలో నీటి సమస్యను పరిష్కరించేందుకు గ్రామంలోని యువకులు ముందుకు వస్తున్నారని అనడం కూడా తానూరు మండల విద్యాధికారి క్షేత్రస్థాయి పరిశీలన ఎంతలా ఉందో తెలియజేస్తున్నట్లు వీడియో చూస్తే అర్థమవుతుంది. హెూలీ పండుగను పురస్కరించుకొని గ్రామస్తులు చివరకు కాముని దహనం సమయంలో వెలిగే మంట చుట్టూ నీటిని పోస్తూ మొక్కులు చెల్లించుకుంటారు ఆ నీరు పోసేందుకు సైతం అలాంటి వసతి లేకపోవడం వల్ల మా ఇబ్బందులు ఎవరికి పట్టవా..!? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి "తానూరు మండలంలో జరుగుతున్న "నీటి దోపిడీ" అధికారుల "అలసత్వానికి అడ్డుకట్ట" వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ముందస్తు హెూలి సంబరాలు-హెూలి పండగకి ఘనమైన పురాతన చరిత్ర ఉంది-శ్రీనివాస్ గౌడ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 13:- పండగలలో ప్రత్యేకంగా నిలిచేది హెూలీ పండగ ఒకటని వేల రంగుల్లో ప్రపంచాన్ని ఒక రోజులో చూడగలిగేది ఒక్క ఈ పండగ రోజు మాత్రమే చూపరులకు ఆనందాన్ని కలిగిస్తుందని తెలుపుతూ.. స్థానిక వశిష్ట ఇంపల్స్ ఈ టెక్నో స్కూల్ ఆదర్శ్ నగర్ లో ముందస్తు హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు రంగులు చల్లుకుంటూ వారిమధ్య గల స్నేహ మరియు సోదర భావాల్ని వ్యక్తపరుచుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఇది ఒక సామాజికమైన పండుగ అని ప్రతి పండగల్లా పూజలతో కాకుండా రంగులు చల్లుతూ పండుగ జరుపుతారని ఈ పండగ పురాణ కథలతో ముడిపడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవి, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దేవిదాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉత్సాహంగా గిరిజనుల ధుండ్



- సంప్రదాయ నృత్యాలు చేసిన గిరిజనులు

ఎల్లారెడ్డి, మార్చ్ 13(తెలంగాణ పత్రిక):గిరిజన సంప్రదాయానికి ప్రతీకైనా లెంగి హెూలీ వేడుకను సదాశివ నగర్ మండలం యాచారం తండాలో గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు.సంప్రదాయ దుస్తులు ధరించి,గిరిజనులు నృత్యం చేసి హెూలీ లెంగి వేడుకల్లో పాల్గొన్నారు.అన్ని తాండల ప్రజలు లేంగి జరుపుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు.గిరిజన సంప్రదాయ ఆచారాలకు లెంగి హెూలీ పండుగ అద్దం పడుతుందని తెలిపారు.ఈ వేడుకను మండలంలోని అన్ని తండాలకు చెందిన గిరిజనులు ఒకే చోట జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.గిరిజనులు తమ సంప్రదాయ పాటలను పాడుతూ, నృత్యాలు చేశారు.

# ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కొమురంభీమ్ ఆసిఫాబాద్ మార్చి 13,తెలంగాణ పత్రికవివిధ రకాల పనుల నిమిత్తం సమీకృత కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్ భవనంలో ఏర్పాటుచేసిన ఫ్రిడ్జ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు శుద్ధమైన చల్లని త్రాగునీటిని అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి మధుకర్ ను ఆదేశించారు. త్రాగునీటి కొరకు ఏర్పాటు చేసిన ఫ్రిడ్జ్ లో ఏమైనా



సమస్యలు ఉన్నట్లయితే వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, తక్షణమే త్రాగునీటి ఏర్పాటు చేయాలని తెలిపారు.

# అయ్యప్ప ఆలయానికి 5 లక్షల విరాళం అందజేసిన నర్సింగ్ రావు



కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి పట్టణంలోని అయ్యప స్వామి దేవాలయానికీ, మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు గతంలో ఇచ్చిన మాట ప్రకారం అక్షరాల ఐదు లక్షల రూపాయల నగదు ఆలయ కమిటీ సభ్యులకు గురువారం విరాళంగా అందజేశారు. కమిటీ సభ్యులు నర్సింగ్ రావుకీ వేద పండితుల చేత ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు, నర్సింగ్ రావు వెంట నరేందర్ రావు, బాల్ రాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రామ్మోహన్, మాజీ సర్పంచ్ మద్దెల రాజు, %ూఎఎ% డైరెక్టర్ కొత్త అరవింద్, మాజీ ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి, సన్నీ గౌడ్, రాహుల్ గౌడ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమి సందర్భంగా శ్రీ పరంజ్యోతి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా కేంద్రంలోనిశ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో పురస్కరించుకొని శ్రీ పరంజ్యోతి భగవతీ భగవానల దివ్యపాదుకలకు అభిషేకము అర్చన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది,వంశాభివృద్ధి పూజను నిర్వహించడం జరిగింది.ఈ వంశాభివృద్ధి పూజ యొక్క మహా సంకల్పం ఈ పౌర్ణమి రోజున ఎవరైతే శ్రీ పరంజ్యోతి భగవతి భగవానులను అర్చించి ఆరాధించి ఈ పూజలో పాల్గొంటారు వారి వంశాన్ని రక్షించాలనేటువంటి మహా సంకల్పంతో శ్రీ పరంజ్యోతి అనుగ్రహంతో ఈ కార్యక్రమాన్ని గత సంవత్సరం పైగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.మాచారెడ్డి మండల కేంద్రంలో అక్కాపూర్ రోడ్డులో ఈరోజు ఆర్యవైశ్య సంఘం సహాయంతో దాదాపు 400 నుండి 500 మంది వరకు అన్న ప్రసాద వితరణ ను చేయడం జరిగింది ఈ



కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి సేవా సంఘం కామారెడ్డి సేవకులు ఎర్రం విజయ్ కుమార్ సిద్ధంశెట్టి శ్రీనివాస్ మరియు మాచారెడ్డి మండల ఆర్యవైశ్య సంగం సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో




కామారెడ్డి, మార్చ్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఉపాధి పనులు సక్రమంగా చేయించాలి చెరుల వద్ద కుంటల వద్దగుంతలు తీసుకుంటూ కార్మికులు పనిచేయాలని కామారెడ్డి జిల్లా బీబీ వేటఎంపీడీవో సూచించారు. రోడ్డుకి రెండు పక్కల గుంతలు తీస్తూ మధ్యలో రోడ్డు చేసి బాయిలర్ కాడికి పోయేదెందుకు రోడ్లు మట్టితో పోపిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్స్ ఫీల్డ్ ఆఫీసర్ గాడి ప్రశాంత్ పనులు చేపియడంతో ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు స్పాట్ పైన గత కొద్ది రోజుల నుండి ఫీల్డ్ ఆఫీసర్ కు మాజీ ఎంపీటీసీ గురు నీరజ నర్సింలు అందరికీ పని కల్పించాలని చెప్పడం బీబీపేటలో సుమారు అక్షరాల 2000 450 జాబు కాడు ఉన్నవారికి ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని చెప్పుతూ ఎండలు బాగా 36 డిగ్రీల పైన ఉన్నందున తొందరగా వచ్చే విధంగా చూడమని అలాగే లేబర్ కు ప్రతి ఒక్క జాబ్ కార్డు ఉన్నవారికి ఒక గుల్కోస్ ప్యాకెట్ ఒక టెంటు వాటర్ డాక్టర్ ను కూడా అందుబాటులో ఉంచుకోవాలని ఎవరికీ ఎలాంటి సమస్యలు వచ్చినా అక్కడనే పరిష్కారం కావాలని అలాగే ఉపాధి పనులు చేసే వారికి పనిముట్లు పార గడ్డపారలు టెంట్లు వచ్చే విధంగా చూడాలని తెల్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కొరివి నరసింహులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వాలి

## - కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను అధిష్టానం గుర్తించాలి
## - కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గంప ప్రసాద్

కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాజీ మంత్రి,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కు మంత్రి పదవి ఇవ్వాలని,45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్,ఆర్యవైశ్య జిల్లా మహాసభ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా గంప ప్రసాద్ మాట్లాడుతూ మైనారిటీ నేతగానే కాకుండా మెజారిటీ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం జరిగిందని, కామారెడ్డి మరింతగా అభివృద్ధి కావాలంటే మంత్రి పదవిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం షబ్బీర్ అలికి ఇవ్వాలని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో శాశ్వత అభివృద్ధి పనులను పూర్తిచేసిన ఘనత ఉన్నదని అన్నారు. పార్టీలు మారిన వారికి పదవులు ఇస్తున్న అధిష్టానం పార్టీనే నమ్ముకుని ఉన్న వారిపైన సరియైన నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని అన్నారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

## ఏఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్

కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని ఏ ఐ ఎఫ్ డి ఎస్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక కార్యాలయంలో విద్యార్థి సంఘం ముఖ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బర్ నాయక్ మాట్లాడుతు రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్య రంగానికి 30% నిధులు కేటాయించాలని మరియు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని అన్నారు ఈ బడ్జెట్లో విద్యారంగానికి పాత బకాయిలతో కలిపి పూర్తి బడ్జెట్ను విద్యారంగానికి కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేష్ ఫయాజ్ నరేష్ శేఖర్ రమేష్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.




# జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై తీవ్రంగా స్పందించిన కేటీఆర్

బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్ రెడ్డిని శాసన సభ నుండి సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేయడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ఉద్దేశపూర్వకంగానే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేశారని ఆరోపించారు. స్పీకర్‌ను ఉద్దేశించి జగదీశ్ రెడ్డి అగౌరవంగా ఏమీ మాట్లాడలేదని అన్నారు.ఆయన అనని మాటను అన్నట్లుగా చిత్రీకరించారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి

## - జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ డిమాండ్

కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)బడ్జెట్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి అనితెలంగాణ విద్యార్థి పరిషత్ కామారెడ్డి జిల్లా టీజీవిపి అధ్యక్షులు గంధం సంజయ్ డిమాండ్ ఈ మేరకు గురువారంబిక్నూర్ శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి – టీజీవిపిఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలి వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని %ు+ూ% కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ "విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు.చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు...విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందన్నారు. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారన్నారు రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయన్నారు. 3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలు దర్శనమిస్తున్నాయన్నారు. యూనివర్సిటీలకు %ఎజ% లను




నియమించి చేతులు దులుపుకున్నారు అని అన్నారు. వెంటనే రాష్ట్ర బడ్జెట్ లో 15% విద్యారంగానికి కేటాయించాలి అని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో విద్యార్థి, నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్ నరేందర్ పాల్గొన్నారు

# ఇంటిటింట సరదాలు హోలీ పండుగ...

## - లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)హోలీ అంటే అందరికీ సరదాని పిల్లలనుంచి పండు ముసలి వరకు రంగులు చల్లుకుంటూ ఆలింగనం చేసుకుంటూవాత్స ల్యాన్ని ప్రకటిస్తారు హోలీ ఎం త సరదానో కొన్ని సందర్భాల్లో చర్మ వ్యాధులు కృత్రిమ రంగు ల వల్ల అనారో గ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అందు చేత కృత్రిమ రంగులకు దూరంగా ఉండి హోలీ ని సరదాల కేళి గా మార్చుకుందాం. అతిగా తాగడం దురుదను పుట్టించే రంగుల చల్లుకో వడం మానుకోవాలి. హోలీ పండుగ విశిష్టతను తెలిపే కొ న్ని కథలను మనం గమనిద్దాం. మనలోని చెడును దహనం చేసేదే హోళీ ,హోళీ పండుగ జరుపుకోవడానికి కారణాలు రాక్షస రా జు హిరణ్య కశపుడి కుమారుడు ప్రహ్లాదుడు నిత్యం విష్ణు మూర్తిని స్మరిస్తుం టాడు. అదిహిర ణ్య కశపుడికి నచ్చదు. దీం తో అతని సోదరి హోలికను పిలిచి ప్రహ్లాదుడి ని మంటల్లో ఆహుతి చేయాల ని కోరుతాడు.దానికి ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చో బెట్టుకొని మంట ల్లోకి దూకు తుంది. అయితే ప్రహ్లాదుడు బతికి హోళీ మరణిస్తుంది.అం దుకే హోళీ అని పేరు వచ్చిం ది.తెలంగాణలో చాలా ప్రాంతా ల్లో హోళీకి ఒకరోజు ముందు కూడాలల్లో కట్టెలు పేర్చి కామ దహనంచేస్తారు. కామ దహనం చేసిన బూడిదని పెట్టుకొని తెల్లారి స్నానమాచరించుట ఆచారంగా ఉంది. పిల్లలు భ య పడినట్లయితే కాముని బుడిద పెడతారు. ఇంకో పురాణ కథ కూడా ఉంది. హోలీ రోజు శ్రీకృష్ణ దు గోపి కలతో కలిసి బృందావనంలోని పువ్వులతో



రంగులతో ఉత్సవాన్ని జరుపుకు న్నట్లుగా భావిస్తా రు. ఇలా రంగులు పూలుచల్లు కోవడం ద్వారా ప్రేమ సౌభాగ్యా లు వెల్లి విరుస్తా యని నమ్మకం కృతయుగంలో రఘునాథు డ నే సూర్యవంశం మహారాజు ఉండేవాడు. ఓ రోజంతా ప్రజ లు వచ్చి హోలిక అనే రాక్షసి తమ తమ పిల్లలను బాధిస్తుందని మొరపె ట్టుకుంటారు. ఆ సమయంలో అక్కడే ఉన్న నారదా మహర్షి ఏటా పాల్గుణ పూర్ణమి రోజు హోలికనుపూజి స్తే బాధలు తొలగిపోతాయని తెలుపుతాడు. ఆ పూజలుపగ టివేల చేస్తే కష్టాలు వస్తాయని రాత్రివేళ నిర్వహించాలని వివ రిస్తాడు. డోలిక అంటే ఉయ్యా ల అని అర్థం కూడా ఉంది. పాల్గుణ మాసం పూర్ణిమ తిథి లో బాల కృష్ణుని ఉయ్యాలలో వేసినట్లు పురాణా లు తెలుపు తున్నాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హోలీ రోజున శ్రీకృ ష్ణుడి ప్రతిమను ఉయ్యాలలో వేసి డోలి కోత్సవం జరుపుతా రు. కృష్ణుడు కూడా రాదను ఉయ్యాలలో పెట్టి రంగులు



పూసినట్లు చెప్తారు హిందువు లు వసంత కాలంలో వచ్చే పండుగను భారత దేశంలోనే కాకుండా నేపాల్ బంగ్లాదేశ్ ప్రవాస భారతీయులు కూడా జరుపుకుంటా రు.చెడుపై మంచి సాధించిన విజయాన్ని కూడా ఇవి సూచిస్తుంది.నేటికాలంలోనిండినస్వార్థంతో,మానవులు మృగలుగా ప్రవర్తిస్తూ న్న సంఘటనలు కోకొల్లలు.అందుకు మానవ త్వాన్ని పురికొల్పి మనలోని దాగి ఉన్న చెడు ను దాహం చేద్దాం. హోలీ అర్థానికిపారమా ర్థం చేకూర్చుదాం.పల్లెల్లో మహిళలు గ్రూప్ లు గ్రూప్ లుగా వ్యక్తుల పై వివిధ బాణీలు కడుతూ అద్భుతంగా పాటలు పాడుతూ డబ్బులు అడుక్కొని విందు చేసుకుం టారు.పట్టణాల్లో సైతం గల్లీల వారిగా డప్పు చప్పట్లతో అడి సామూహిక భోజనాలు ఏర్పా టు చేసుకుంటున్నారు.

# మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి...

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.. టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-13మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అద్భుతాలు సాధించగలరని అన్నారు. ఏ రంగంలో ఉన్న బాధ్యతలు మర్చిపోవద్దని, అందుబాటులో ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని గుర్తు చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి తెచ్చిందని, క్యాంటీన్ ల నిర్వహణ, యూనిఫాం లు కుట్టే బాధ్యతలను అప్పగించిందని అన్నారు.ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాగా, మహిళా ఉద్యోగులు ఇంటి పనులు, ఉద్యోగ విధులను సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు.ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను, వివిధ రంగాలలో ప్రముఖంగా సేవలు అందిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్



బీ, జిల్లా పౌర సంబంధాల అధికారిణి నార్ల పద్మశ్రీ, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, టీఎన్జీవో జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సుమన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత నియోజక వర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

## - రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష

కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. చర్చించిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్లను కోరారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ నియోజక వర్గాల్లో ఐ.టీ.ఐ. ల ఏర్పాటుకు అవసరమైన రెండు ఎకరాల చొప్పున భూములను గుర్తించి ప్రతిపాదనలు సమర్పిస్తామని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని బిచ్కుంద మండల కేంద్రంలో ఐ.టీ.ఐ. ఉన్నదని తెలిపారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఏం.కోటేశ్వర్లు, కలెక్టరేట్ సెక్షన్ పర్యవేక్షకులు , తదితరులు పాల్గొన్నారు.

## హెూలీ పండుగ వేళ పోలీస్ ఆంక్షలు...నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-13హెూలీ వేళ రోడ్ల మీద తిరిగే వారిపై, ఇష్టం లేని వారిపై రంగులు చల్లడంలాంటివి చేస్తే సిటీ పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని, సెక్షన్ 22 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎక్కడా కూడా రోడ్లపై గుంపులుగా ర్యాలీలు నిర్వహించొద్దని సూచించారు.అయితే ముఖ్యంగా రంజాన్ మాసం పైగా శుక్రవారం కావడంతో ఆరోజున ముస్లింలు చాలా నిష్టగా ఉంటారు. ఈ మేరకు ఎక్కడ కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి నిఘా ఉంచుతామని తెలిపారు.పండగ సందర్భంగా ముఖ్యంగా యువకులు రేసింగ్ కు పాల్పడితే వాహనాలు సీజ్ చేస్తామని చెప్పారు. అదేవిధంగా జిల్లా అంతటా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహిస్తారని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువకులు ఆన్ లైన్ బెట్టింగులను వ్యసనంగా మార్చుకుని అధిక వడ్డీలకు అప్పులు చేసి, ఆ ఊబిలో కూరుకుపోతున్నారు. జిల్లాలో ఎక్కడైనా ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ ఆడుతున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

## నగరంలో పది మంది జుదారులు అరెస్టు...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-13 నగరంలో పేకాట స్థావరంపై దాడి చేసి పది జూదారులను పోలిసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే..నగరంలోని ఒకటవ టౌన్ పరిధిలోనీ వీక్లీ బజార్, ముదిరాజ్ గల్లి లో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ అంజయ్య పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నారు.వీరి నుంచి రూ 66,410 నగదు స్వాధీనం చేసుకున్నారు.అలాగే 10 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తదుపరి చర్యలు నిమిత్తం నిజామాబాద్ ఒకటవ టౌన్ పోలీసులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## వేసవిలో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-13వేసవిలో విద్యుత్ సమస్యలు రాకుండా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని టీజీఎన్పీడీసీఎల్ ఎస్ ఈ(ఆపరేషన్స్) రవీందర్ ఆదేశించారు. గురువారం పవర్హౌ హౌజ్ లో డీఈలు, ఏఈడీలు, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రూ.6 కోట్లతో ఆర్ పవర్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశామని, రూ. 13.1 కోట్లతో 43 ఇంటర్ లింకింగ్ లైన్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే 130 అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశామని వివరించారు. 126 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ల స్థాయిని పెంచామని, అదనంగా జిల్లాలో 26 కొత్త వీసీబీలు అమర్చామన్నారు. మార్చిచివరివారం లోపు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సమీక్షలో జనరల్ మేనేజర్లు వెంకటకృష్ణ, ఎస్ ఏవో శ్రీనివాస్, డీఈలు పీవీ రాజేశ్వరరావు, ఎం. శ్రీనివాస్, ఉత్తమ్, ఎండీ ముక్తార్, వెంకటరమణ, ఏడీఈలు, ఏఈలు, ఏఏవోలు పాల్గొన్నారు.

# నేటి పరిస్థితుల్లో ప్రజల్లో మానసిక ఆరోగ్యం ప్రధాన సమస్యగా మారింది

**- డా.పి.చంద్రశేఖర్ కామారెడ్డిడి ఎం హెచ్ ఓ**





కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)నేటి సమాజంలో ప్రజల్లో ముఖ్యంగా యువతలో మానసిక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.చంద్రశేఖర్ అన్నారు. గురువారం తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో సోషల్ వర్క్ విభాగం మరియు సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టూడెంట్ సపోర్ట్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన మరియు కౌన్సెలింగ్ కేంద్రం దక్షిణ ప్రాంగణంలో పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్ లు అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఆకాంక్షించారు. ప్రస్తుత తరుణంలో శారీరక ఆరోగ్యం బాగుండేలా చూస్తున్నాం కానీ మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం అని అన్నారు. స్టూడెంట్ సపోర్ట్ కౌన్సిలింగ్ సెంటర్ క్యాంపస్ విద్యార్థులకు దొరికిన సదావకాశమని, ఇక్కడి నుంచి గ్రామాలకు సైతం విస్తరించాలన్నారు. విద్యార్థులకు మంచి మార్గాన్ని చూపేలా సెంటర్ పని చెయ్యాలన్నారు. సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ రాజేందర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ,సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ తో కలిసి పని చేయడానికి కొన్ని ముఖ్య కారణాలు ఉన్నాయన్నారు. ఈ కౌన్సెలింగ్ సెంటర్ ద్వారా విద్యార్థులు భవిష్యత్ వైపు దృష్టి పెట్టేలా ప్రయత్నం చేస్తామన్నారు.ఏ పరిస్థితి నైనాఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల శారీరక,మానసిక ఆరోగ్యం కు సంబంధించి మెరుగుపరిచే అన్ని వనరులను అందిస్తామన్నారు. యోగ ,ఫిట్నెస్ క్లాస్ లు, హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తమన్నారు. ఇక్కడ అమ్మాయిలు ఎక్కువ ఉన్నారు కాబట్టి వారి సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాల రూపకల్పన చేస్తామన్నారు. మానసిక నిపుణులు డా.రవితేజ మాట్లాడుతూ.. నేటి యువతలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. మానసిక ఆరోగ్యం నేటి ప్రధాన సమస్యగా ఉందన్నారు.ప్రేమతో మాట్లడగలిగిన వారందరూ కౌన్సిలర్ కావొచ్చు కాబట్టి సోషల్ వర్క్ విద్యార్థులకు ఈ రంగంలో చాలా భవిష్యత్ ఉందన్నారు. నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల్లో కల్తీ కల్లు వల్ల 80 శాతం మంది ప్రజలకు ప్రభావం చూపిస్తుంది అన్నారు. దాంతో మానసిక ఆరోగ్యం నశిస్తుందని వారిని కల్తీ కల్లుకు బానిసైన వారిని బయటపడేసే అవకాశం సోషల్ వర్క్ విద్యార్థులకు ఉందన్నారు.కామారెడ్డి జిల్లా మానసిక వైద్యాధికారి డా. జి.రమణ మాట్లాడుతూ మనకు వచ్చే ప్రతీ భావోద్వేగాన్ని సమతుల్యంగా ఉంచుకుంటేనే మానసికంగా ఆరోగ్యంగా ఉన్నట్టు అన్నారు. మన పట్ల చుట్టూ పక్కల వారికి సామాజిక సాంగత్యం ఉండాలి అన్నారు. మానసిక ఆరోగ్యమే నిజమైన ఆరోగ్యం అన్నారు. హెల్ప్ లైన్ సెంటర్ అవసరం లేకుండా మానసిక ఆరోగ్యం ను కాపాడుకోవాలన్నారు. చిన్న సమస్యలని వదిలేస్తే భవిష్యత్ లో మానసిక అనారోగ్యానికి దారి తీస్తాయన్నారు. క్రమశిక్షణ ,నిరంతర శ్రమ ఉంటే మానసికంగా ఆరోగ్యంగా ఉండగలమని, మన లక్ష్యం పట్ల పూర్తి స్థాయి కృషి ఉంటే జీవితంలో ఏదైనా గెలువచ్చని తెలిపారు. మొబైల్ ఫోన్ కమ్యూనికేషన్ కోసం మాత్రమే ఉపయోగించాలి కానీ అదే పనిగా వినోదం కోసం కాదని గుర్తుచేశారు. ఒక సమస్య వస్తే కుంగిపోకుండా,మొదట్లోనే దీన్ని గుర్తించాలన్నారు. అలా ఐతే ఆత్మహత్య ఆలోచనలు ఆపగలుగతామన్నారు.. ఇవి ముఖ్యంగా యువతలో పెరుగుతున్నాయని వీటిపై అవగాహన పెంచుకుంటే దూరంగా ఉంచొచ్చని తెలిపారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు విద్యార్థులు నడుం బిగించాలని తెలిపారు.గొప్ప ఆలోచనలు కలిగిన వ్యక్తులతో ఉంటే గొప్ప ఆలోచనలు వస్తాయని, భవిష్యత్ పట్ల ఆశాభావంతో మెల్లవచ్చన్నారు. విశాల మనస్తత్వంతో ఉన్న వాళ్ళతో ఉండాలి కానీ సంకుచిత మనస్తత్వం ఉన్న వాళ్ళతో దూరంగా ఉండాలి పేర్కొన్నారు. ఎటువంటి సమస్యలకైనా భయపడొద్దనీ విద్యార్థులకు సూచించారు. నిరంతరం నైపుణ్యాలను పెంచుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ఈ కౌన్సెలింగ్ కేంద్రం ను పెట్టడానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సోషల్ వర్క్ విభాగం మరియు సూర్య ఆరోగ్య సంస్థ లకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకొని ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవడమే కాకుండా సమాజం పట్ల సుహృద్భావ వాతావరణం ఏర్పరచాలన్నారు. ఏదైనా సమస్యల్లో అంటే వెంటనే విద్యార్థులు కౌన్సెలింగ్ కేంద్రం ను సందర్శించి ,పరిష్కరించుకోవాలని తెలిపారు. సోషల్ వర్క్ విద్యార్థులు మంచి కౌన్సిలర్ లుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి అధ్యక్షత వహించగా ,సోషల్ వర్క్ విభాగాదిపతి డా.అంజయ్య బందెల కౌన్సిలింగ్ సెంటర్ కార్యకలాపాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ విభాగం అధ్యాపకులు డా.యాలాద్రి, డా.నర్సయ్య,డా.రమాదేవి, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్, బాలికల హాస్టల్ వార్డెన్ డా.సునీత,%ఝా=ా% డా.సరిత పిట్ల, అధ్యాపకులు డా. జి ల లి త ౕ , డ ా . ఎ ౕ ా రి త ౕ , డా.నారాయణ,దిలీప్,డా.కిషన్,డా.కనకయ్య,శ్రీకాంత్,ఆఫ్రిన్, డా.సునీల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీకి కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల ప్రభాకర్ రావు**



కామారెడ్డి , మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) షబ్బీర్ అలీ కి కాంగ్రెస్ పార్టీ లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే షబ్బీర్ అలీషబ్బీర్ అలీ అంటేనే కాంగ్రెస్ పార్టీ అనేలా కాంగ్రెస్ పార్టీ గురించి కామారెడ్డి నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సైతం ఎల్లవేళలా గత 45 సంవత్సరాలనుండి కష్ట పడుతన్న వ్యక్తి షబ్బీర్ బాయ్ అన్నారు. ఆయనకు భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న సమయంలో ఒడుదోడుకులు వచ్చిన భయపడకుండా పార్టీ కొరకు, ప్రజల కొరకు హహర్నిశలు కష్ట పడ్డ వ్యక్తి మా షబ్బీర్ అలీ అని, ఒకానొక టైం లో బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ ఫోన్ చేసి %ఎతీం% పార్టీ లోకి వచ్చేయ్ షబ్బీర్ సాబ్ అని కెసిఆర్ పిలిచి డిప్యూటీ సీఎం ఇస్తా అని ఆఫర్ చేసిన కాంగ్రెస్ పార్టీ కి ద్రోహం చేసేది లేదన్నారు. ఇప్పటి ఐన నేను కాంగ్రెస్ పార్టీని వదిలేదు లేదని కరకంటిగా చెప్పిన నాయకులు మా షబ్బీర్ అలీ, నేను ఉన్నన్ని రోజులు పార్టీకి విధేయుడ నై ఉంట్టాను గాని పార్టీ మారనని కరకంటిగా కెసిఆర్ గారికి చెప్పిన నాయకుడు షబ్బీర్ అలీ అన్నారు. అయ్యా రాహుల్ గాంధీ, అయ్యా రేవంత్ రెడ్డి, మేడం మీనాక్షి నటరాజన్, పార్టీ గురించి కష్ట పడ్డ వాళ్లకు గుర్తించండి మా షబ్బీర్ అలీ ఒక ముస్లిం అయ్యిన మా హిందు సోదరులకు నియోజక ప్రజలకు ఎల్లా వేళల మాకు కరోనా టైం లో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకోసం ఎన్నో దాన ధర్మాలు చేస్తూ ప్రజల మన్ననలు మేపొందిన నాయకుడు షబ్బీర్ అలీ అయ్యా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మా కామారెడ్డి లో సునయసంగా గెలుపొందే సిటు మీ కొరకు త్యాగం చేసిండుఇలాంటి నాయకున్ని దూరం చేసుకోకండి మా నియోజకవర్గం కుంటూ పడతది కామారెడ్డి నియోజక ప్రజల తరపున ముఖ్య మంత్రి రాహుల్ గాంధీ మీనాక్షి నటరాజన్ పాదాభి వందనం చేస్తున్నాం మా షబ్బీర్ అలీ ని గుర్తించండి మంత్రి వర్గం లోకి సందర్భంగా కోరుతున్నామన్నారు.

# షబ్బీర్ అలీకి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవిని ఇవ్వాలి

**- దోమకొండ మండల కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)1989లో మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నుకోబడి కాంగ్రెస్ పార్టీలో 33 సంవత్సరాల వయసులోనే మంత్రి పదవిగా పని చేసి, అనంతరం తిరిగి 2004లో వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో సైతం మంత్రిగా పనిచేసి, ప్రస్తుతం పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీకి మంత్రి పదవిని కేటాయించాలని దోమకొండ కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తిరుమల గౌడ్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి. నాయకులు శంకర్ రెడ్డి నర్సారెడ్డి. సీతారాం మధుసూదన్. లు మాట్లాడారు. షబ్బీర్ అలీ పార్టీకి ఎనలేని సేవ చేస్తూ పార్టీలో చురుకైన పాత్రను పోషిస్తున్నారని వివరించారు. కామారెడ్డి నియోజకవర్గ కార్యకర్తల బాగోగులను చూసిన ఘనత సభ్యులకి ఉందన్నారు. ప్రతిపక్షంలో కొనసాగినప్పటికీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. కామారెడ్డి నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోటీ ఓడిపోవడం దురదృష్టంగా భావిస్తున్నామని. దాంతో జిల్లాకు ఎలాంటి మంత్రి పదవి లేకపోవడంతో ఇలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఏఐసీసీ నాయకులు స్పందించి షబ్బీర్ అలీ కి మంత్రి పదవిని కేటాయించాలని దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నట్లు వివరించారు. విలేకరుల సమావేశంలో సంతోష్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి గోపాల్ రెడ్డి రాజు ఎల్లం యాదవ్ సుధాకర్ యాదవ్ మల్లేష్ యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు



# రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్**



కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర వాటితో ముడిపడిన అంశాల గురించి చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ అన్నారు. జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్ లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు కూడా పంపించాలని సూచించారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సిఈఒ ఆదేశించిన మేరకు సమావేశం వివరాలు, మినిట్స్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేస్తూ, సిఈఒ కార్యాలయానికి సమర్పిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ, నాయాబ్ తహసీల్దార్ అనీల్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-13 గంజాయి తరలిస్తున్న ఇద్దరిని పట్టుకున్నట్లు నిజామాబాద్ 5వ టౌన్ పోలీసులు తెలిపారు. గురువారం బాబన్ సహబ్ పహాడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా దొడ్డి కొమురయ్య కాలనీకి చెందిన హెూనుశెట్టి రవి, నాందేడ్ జిల్లాకు చెందిన సయ్యద్ జిలానీ అనే ఇద్దరు బైక్పై పరారయ్యారు. పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వారి నుంచి 390 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

## గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

**- రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్. కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష.**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-13యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు



సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామికఅంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, జిల్లాలోని ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏ.టీ.సీ కేంద్రాల ఏర్పాటుకు అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి పూర్తి వివరాలతో కూడిన నివేదికను సోమవారం లోపు పంపిస్తామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ ఆధారిత, విత్తన శుద్ధి పరిశ్రమలకు అనుగుణంగా ఏటీసీ కేంద్రాలలో కోర్సులను ప్రవేశపెట్టేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. జూమ్ మీటింగ్ లో సంబంధిత శాఖల అధికారులు, ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..






**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)రబీ 2024-25 సీజనులో వరి ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పౌరసరఫరాలు, వ్యవసాయం, పోలీసు, రవాణా, మార్కెటింగ్, సహకార, తదితర శాఖల అధికారులతో వరి ధాన్యం కొనుగోళ్ల పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రబీ సీజన్ లో 2,61,110 ఎకరాలలో రైతులు వరి ధాన్యం సాగు చేసారని, ఇందులో 57,445 ఎకరాలలో సన్నరకం, 2,03,665 ఎకరాలలో దొడ్డు రకం వరి రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. ఇందులో 4,88,796 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం , 1,32,121 మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ఉత్పత్తి వస్తుందని తెలిపారు. జిల్లాలో వరి కొనుగోళ్లకు 424 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో 27 కేంద్రాలు మహిళా సంఘాలు, 397 కేంద్రాలు పాక్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సన్న రకాల వారి కొనుగోలుకు 63 కేంద్రాలు, 334 కేంద్రాలు దొడ్డు రకం వరి కొనుగోళ్లు చేయనున్నట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్, ఆటోమేటిక్ వరి ధాన్యం శుభ్ర పరచే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, తూకం వేసే స్కేల్, పాడి డ్రయ్యేర్స్, గన్నీ సంచులు, తదితర వాటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత ఖరీఫ్ లో ఎదురైనా సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా అవసరమైన ఏర్పాటు, కేంద్రాల పెంపు చేయాలని సూచించారు. ధాన్యం రవాణాలో అంతరాయం కలుగకుండా వాహనాలు సమకూర్చాలని తెలిపారు. మే చివరి వారంలో వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. వాతావరణ పరిస్థితుల వివరాలు రైతులకు వివరించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వి.విక్టర్ అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం...

**- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లాలో నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఉన్నారు ద్వారా అరటి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా నరసన్నపల్లి వద్ద వాహనాల తనిఖీలు మహిళా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాన్ని అతివేగం, మైనర్లు వాహనాలు అడిగితే కటింగ్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెల్మెట్ సిటీ బెల్ట్ ధరించాలని సూచించారు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని తల్లిదండ్రులు



మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.

## అక్కడ అంతా రైటర్ల' రాజ్యమే..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-13బోధన్ పట్టణంలోనిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ల హవా నడుస్తోంది. కార్యాలయంలో నిత్యం ధరఖాస్తుదారులే కాకుండా రైటర్లు హంగామా సృష్టిస్తున్నారు. ఒక్కో ప్లాట్ రిజిస్ట్రేషన్ కోసం రేటు ఫిక్స్ చేసి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. వారిని దాటి నేరుగా ఆఫీస్ కు వెళ్తే.. ఏ పని చేయకుండా అధికారులు కొర్రీ పెడుతున్నారు.సిండికేట్ గామారి..బోధన్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి సంబంధించి దస్తావేజు లేఖరులు సిండికేట్ గా మారారు. ఒక్కో డాక్యుమెంట్ కు రేట్ ఫిక్స్ చేసి అక్రమంగా దరఖాస్తుదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇంటి రిజిస్ట్రేషన్ కోసం రూ.5,000 తీసుకుంటున్నారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆశించిన స్థాయిలో లేదు. జరిగే ఆ కొద్దిపాటి డాక్యుమెంట్ల అడ్డగోలుగా దోచుకుంటున్నారు. వీరితో అధికారులు కుమ్మక్కై ఇష్టారీతిన




వ్యవహరిస్తున్నారు. తాజాగా నిజామాబాద్ అర్బన్ సబ్ రిజిస్ట్రార్ ఏసీబీకి చిక్కినా.. ఇక్కడి అధికారుల వసూళ్ల మాత్రం ఆగట్లేదు.

## పౌర్ణమి సందర్భంగా శ్రీ పరంజ్యోతి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోనిశ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆలయంలో పురస్కరించుకొని శ్రీ పరంజ్యోతి భగవతీ భగవానల దివ్యపాదుకలకు అభిషేకము అర్చన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది,వంశాభివృద్ధి పూజను నిర్వహించడం జరిగింది. ఈ వంశాభివృద్ధి పూజ యొక్క మహా సంకల్పం ఈ పౌర్ణమి రోజున ఎవరైతే శ్రీ పరంజ్యోతి భగవతి భగవానులను అర్చించి ఆరాధించి ఈ పూజలో పాల్గొంటారు వారి వంశాన్ని రక్షించాలనేటువంటి మహా సంకల్పంతో శ్రీ పరంజ్యోతి అనుగ్రహంతో ఈ కార్యక్రమాన్ని గత సంవత్సరం పైగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.మాచారెడ్డి మండల కేంద్రంలో అక్కాపూర్ రోడ్డులో ఈరోజు ఆర్యవైశ్య సంఘం సహాయంతో దాదాపు 400 నుండి 500 మంది వరకు అన్న ప్రసాద వితరణ ను చేయడం జరిగింది ఈ



కార్యక్రమంలో శ్రీ పరంజ్యోతి సేవా సంఘం కామారెడ్డి సేవకులు ఎర్రం విజయ్ కుమార్ సిద్ధంశెట్టి శ్రీనివాస్ మరియు మాచారెడ్డి మండల ఆర్యవైశ్య సంగం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా...







మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 13 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా. కె. విజయకుమార్ తెలిపారు. టిఎస్ కెసి %ఁ% ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డా తిరుపతయ్య మాట్లాడుతూ కొంగర్ కలాన్ లోని ఫాక్స్కాన్ (ఫోస్కన్) కంపెనీలో అసెంబ్లింగ్ ఆపరేటర్ గా ఉద్యోగాలు నిర్వహించుటకు 54 మంది ఎంపికైనట్లు ప్రకటించారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కి చెందిన 31 మంది తృతీయ సంవత్సర విద్యార్థులతో పాటు అర్హులైన 23 మంది ఇతర అభ్యర్థులు ఎంపికయ్యారని ఇంటర్వ్యూలు నిర్వహించిన ఎస్ కె ఎస్ ఎస్ సంస్థ ప్రతినిధులు కె ఎన్ డి మూర్తి, రేణుకలు పేర్కొన్నారు. కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్ సెల్ సభ్యులు పి.విజయ్ కుమార్, డా.ఆర్ చంద్రసాగర్ , డా.ఎల్ చంద్రకళ, ఎం మమత, పి.వెంకటేశ్వర్లు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## హెూలీ రంగుల పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

కామారెడ్డి, మార్చి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజలు హెూలీ పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు మద్యం మత్తులో వాహనాలు నడప డానికి సూచించారు హెూలీ పండుగ సందర్భంగా ఫేస్బుక్లో గాని ఇంస్టాగ్రామ్ లో గాని ఏ విధమైన సోషల్ మీడియా సైక్లలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దు అన్నారు ఈ నెల 14న 6 గంటల నుండి 12 గంటల వరకు పండగ జరుపుకోవాలని ఆయన సూచించారు సురక్షితమైన రంగులను ఉపయోగించాలని హానికరమైన రసాయనాలు ఉన్న రంగులను వాడవద్దని కోరారు ఇష్టపడని వ్యక్తుల వేదనకు గురి చేయవద్దన్నారు పబ్లిక్ రోడ్ల బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం అసాధ్యంగా ప్రవర్తించడం మద్యం మత్తులో అల్లర్లు చేయడం నారు అత్యవసర పరిస్థితుల్లో100 నంబర్కు కాల్ చేయాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులు



సమాచారం అందించాలని సూచించారు శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రజలకు అసహ్యం లేదా ప్రమాదం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు చెరువులు కుంటల్లో లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని కోరారు ప్రార్థన మందిరాల వద్ద రంగులు చల్ల వద్దని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలగకుండా పండగను మంచి వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు.

## ఉప్పల్ హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి బిజెపి పార్టీ మెరుపు ధర్నా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 13 ( తెలంగాణ పత్రిక )గత పది రోజుల క్రితం కాలనీలో ఏర్పాటు చేసినటువంటి షెడ్డుని కొందరు ప్రైవేటు వ్యక్తులు మాయం చేసిన విషయం తెలుసుకొని జిహెచ్ఎంసి అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. పది రోజులు గడుస్తున్నా జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి స్పందన లేకుండా ఉండటాన్ని నిరసిస్తూ గురువారం కాలనీ ప్రతినిధులతో కలిసి భారతీయ జనతా పార్టీ నాయకులు జిహెచ్ఎంసి కమిషనర్ చాంబర్లో నెల పై కూర్చుని నిరసన తెలుపడం జరిగింది. వెంటనే స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు సంఘటనపై పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మార్నేని ఫణిందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు,



కార్యదర్శి ఆడేపు రమేష్ రేవెల్లి రాజు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మంగ సుధాకర్, కంచర్ల పరుశురాం, వెంకట్ ముదిరాజ్, జయరాం, వినయ్, విక్రమ్ శుభం,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మి దేవి ప్రధమ వార్షికోత్సవంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చు 13 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మి దేవి ప్రధమ వార్షికోత్సవంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ భూలక్ష్మి కటాక్షం అందరి మీద వుండాలి అని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కడిగే శేఖర్, గంధం హరిశంకర్, వేముల దుర్గరెడ్డి సుంకరి ప్రభాకర్, దాడిగే లక్ష్మణ్, బ్రాహ్మచారి జాజుల నగేష్ గౌడ్, చెలపతి రావు, మధుసూదన్ రెడ్డి, రఘునాథ్, శ్రీహరి గౌడ్, ప్రేమ్ కుమార్, వెంకటేష్, సల్ల ప్రభాకర్ రెడ్డి, గొరిగే మహేష్. నవీన్ గౌడ్,కృష్ణ, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పూరీ తీరాన ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను నిర్వహించిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్..

- ఎమ్మెల్సీ కవిత సైకత శిల్పంను ఏర్పాటు చేసిన రవీందర్ యాదవ్..ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు..కళాకారులతో కలిసి రవీందర్ యాదవ్ బర్త్ డే వేడుకలు నిర్వహణ..వారికి నూతన వస్త్రాలను అందించిన రవీందర్ యాదవ్..
- పర్యాటకులను ఆకట్టుకుంటున్న సైకత శిల్పం..
కవిత ది ఫేస్ బిహైండ్ బతుకమ్మ గ్లోబల్ రీచ్..
- ఎమ్మెల్సీ కవితపై ఉన్న అభిమానంతో స్వయంగా పూరీ వెళ్లి సంబరాలు..
- స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తున్న డ్రోన్ వీడియో..












రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 14( తెలంగాణ పత్రిక)పూరీలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఘనంగా నిర్వహించారు. పూరీ తీరాన ఎమ్మెల్సీ కవిత సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశారు. జన్మదినం సందర్భంగా ఒడిశా కళాకారుల నృత్యాలు స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. పూరీ సముద్రం చెంద రూపుదిద్దిన సైకత శిల్పం చూపరులను ఆకట్టుకుంటుంది. సైకత శిల్పంలో కవిత ది ఫేస్ బిహైండ్ బతుకమ్మ గ్లోబల్ రీచ్ అని అందులో పేర్కొన్నారు. అచ్చం ఎమ్మెల్సీ కవితలా రూపుదిద్దిన సైకత శిల్పం చెంత కళాకారులతో కలిసి భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవిత బర్త్ డే వేడుకలను జరుపుకున్నారు. కళాకారులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. పలువురు కళాకారులకు నూతన వస్త్రాలను అందజేశారు. వారితో కలిసి శుభాకాంక్షలను తెలుపుతూ వీడియోను రూపుదిద్దారు. డ్రోన్ తో సైకత శిల్పాన్ని, కళాకారుల నృత్యాలను చిత్రీకరించారు. బర్త్ డే సందర్భంగా ఎమ్మెల్సీ కవితపై ఉన్న అభిమానాన్ని రవీందర్ యాదవ్ చాటుకున్నారు. హైదరాబాద్ లోనూ పలు చోట్ల బర్త్ డే వేడుకలను రవీందర్ యాదవ్ అనుచరులు నిర్వహించారు. రాణిరుద్రమ లాంటి రాజసం ఎమ్మెల్సీ కవితదని ఈ సందర్భంగా కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మలి దశలో కీలక పాత్ర పోషించారని వెల్లడించారు. తెలంగాణ బతుకమ్మను, సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్సీ కవిత అని స్పష్టం చేశారు. నాడు ఎంపీగా, నేడు ఎమ్మెల్సీగా రాష్ట్రం అభివృద్ధి కోసం, ప్రజా సేవ కోసం నిరంతరం తపిస్తారన్నారు. ఆపద వస్తే ముందుండే వ్యక్తి ఎమ్మెల్సీ కవిత అని రవీందర్ యాదవ్ అన్నారు. కేసీఆర్ అడుగు జాడలో నడుస్తూ తండ్రికి తగ్గ తనయగా రాణిస్తున్నారని స్పష్టం చేశారు..

## చిల్కానగర్ డివిజన్లోని అన్ని గ్రవేయర్డ్ లోకు పార్కులకు నిధులు కేటాయిస్తాం,ఎమ్మెల్యే బండారి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 13 (తెలంగాణ పత్రిక)చిల్కానగర్ డివిజన్ లో నీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారితో కలిసి కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ పార్కులో కాంపౌండ్ వాల్ పెయింటింగ్, బెంచీలు, గార్డెన్ గ్రాసింగ్, గజాబొ ల ఏర్పాటు కు శంకుస్థాపన చేయడం జరిగింది, అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి గ్రేవ్ యార్డ్ లో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్, గ్రేవ్ యార్డ్ ఫ్లోరింగ్ స్టోర్ రూమ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లోని అన్ని పార్కులకు, గ్రేవ్ యార్డ్ ల మౌలిక సదుపాయాల కొరకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని కొనియాడారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో అన్ని గ్రేవ్ యార్డ్ ల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని, డివిజన్లోని అన్ని పార్కులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పార్కుల అభివృద్ధి ఓపెన్ జిమ్ ల ఏర్పాటు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బాలాజీ ఎంక్యూ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కుమ్మరి సంఘం అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యులు డివిజన్ మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈసీఐఎల్ కంపెనీ చైర్మెన్ - మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్ ను కలిసిన ఈటల ,బండారి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 13 ( తెలంగాణ పత్రిక ) ఈసీఐఎల్ కంపెనీ చైర్మెన్ %d% మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్ ను తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలు సీస్సార్ ఫండ్స్ గురించి చర్చించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల అభివృద్ధి,సీసీ కెమెరాలు అభివృద్ధికి నిధుల కోసం చర్చించడం జరిగింది.అలాగే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు మొదలైన విషయాలు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మహేష్ గౌడ్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ కమిషనర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 13 ( తెలంగాణ పత్రిక )ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి పెండింగ్ లో ఉన్న సమస్యల వారి పరిష్కార కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, గీత ప్రవీణ్ ముదిరాజ్, శిరీష సోమ శేఖర్ రెడ్డి , పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ లక్ష్మీ నారాయణ కాలనీ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్= మార్చి 13 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ డివిజన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఉప్పల్ లోని లక్ష్మీనారాయణ కాలనీ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.కాలనీల్లోని మహిళలందరూ ఒక చోటికి చేరుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.లక్ష్మీనారాయణ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లూకాస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రావు, మధు బాబు, సురేందర్ రెడ్డి , చిన్నా రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగరాజ్, శ్రీధర్, ప్రసాద్, పూర్ణచంద్రా రెడ్డి,మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, ప్రతిభ,లక్ష్మి పుష్ప, పుష్పలత, సత్యవతి, శ్వేత, స్వాతి, అనురాధ, భార్గవి, పార్వతి తదితరులు పాల్గొన్నారు

## సుల్తాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మా ఇళ్లకు ముగ్గు వేసి ప్రారంభించిన మాజీ సర్పంచ్ దండు ఇస్త్రారి

రాజేంద్రనగర్ ప్రతినిధి,మార్చి 13,తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహకల్ప పథకం లో భాగంగా గురువారం నాడు సుల్తాన్ పల్లి గ్రామం మాజీ సర్పంచ్ దండు ఇస్త్రారి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేసి ప్రారంభోత్సవం చేశారు సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన కల్లే ఎర్రమ్మ, మేకల కొమరమ్మ, సాఫియా బేగం ఇళ్లకు ముగ్గు వేసి ప్రారంభోత్సవాన్ని చేశారు ఈ సందర్భంగా దండు ఇస్త్రారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన ఎల్లాని ప్రభాకర్ గౌడ్, మల్లికార్జున్, ఎల్లని యాదయ్య గౌడ్, శివ గౌడ్ , మల్యారాజ్,కృష్ణ,మేకల శ్రీశైలం, హరిచందర్,కల్లే కుమార్, కారోబార్ బాలరాజ్ గ్రామస్తులు పాల్గొన్నారు.







## శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి





- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 13 ( తెలంగాణ పత్రిక)శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం నాచారం డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ లో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మహా లక్ష్మీ దేవి ప్రధమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చు 13 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ మహా లక్ష్మీ దేవి ప్రధమ వార్షికోత్సవంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహా లక్ష్మీ కటాక్షం అందరి మీద వుండాలి అని ఆయన అన్నారు.ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వచ్చేవరకు ఉద్యోగాల నియామకాలు ఆపాలని దీక్ష



మునగాల – ప్రతినిధి, మార్చి 13, (తెలంగాణ పత్రిక)మునగాల మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు, విగ్రహాల వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, లంజపల్లి శ్రీను మాదిగల ఆధ్వర్యంలో నిరసన దీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ, ఎం.ఎస్.పి జిల్లాఅధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ లు దీక్షను ప్రారంభించి మాట్లాడుతూ, ఎస్సీవర్గీకరణ చట్టాన్ని అమలు చెయ్యకుండా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలను మోసం చేస్తున్నాడని, దీనికి సాక్ష్యం నిండు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు మీద నిలబడకపోవడమని తెలియచేయడం జరిగింది. ఆగస్టు 1 న సుప్రీం కోర్టు వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును స్వాగతించి, గతంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పింది వాస్తవం కదా అని ప్రశ్నించారు. ఒకవైపు మాదిగల మీద ప్రేమ ఉన్నది అంటూనే ఇంకో వైపు మాదిగలకు అన్యాయం చేస్తూ ఉద్యోగ నియామకాలు జరపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించడం జరిగింది. మాదిగలను, మాదిగ ఉపకులలను మోసం చేసిన రాజకీయ పార్టీలు చరిత్రలో నిలబడినట్లు లేదని హెచ్చరించడం జరిగింది. ఇప్పుడు నిరసన దీక్షలు టెంట్ కిందనే ఉన్నవని, భవిష్యత్తులో మాదిగల నిరసనకార్యక్రమాలు రోడ్ల మీదకు వచ్చేలా రేవంత్ రెడ్డి చేస్తున్నారని తెలియచేయడం జరిగింది. అనంతరం నిరవధిక నిరాహార దీక్షలనుఇరమింపజేసిన ఎమ్మార్పీఎస్ మండలనాయకులు మాజీ యూత్ కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు సోమపంగు గోపి, పాల్గొని నిరసనదీక్షను ఇరమింపచేశారు. ఈకార్యక్రమంలో ఎం.ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మండలఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, మొలుగూరి వెంకటేశ్వర్లు, మిట్టగనుపుల రోశయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లపల్లి సైదులు, చిర్రా గణేష్, వీరబాబు, సూరి, కొండలు, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో హోలీ పండుగ వేడుకలు




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 13 రాజాపేట మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో గురువారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో ప్రత్యేక ఉపాధ్యాయురాలు సంధ్యారాణి ఫిజియోథెరపిస్టు ప్రవంతి లు హోలీ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాల పిల్లలు టీచర్ ఫిజియోథెరపిస్ట్ లపై రంగులు చల్లారు. మోదుగు పూలతో ప్రత్యేకంగా రంగులు తయారు చేశారు.పిల్లలకు హోలీ పండుగ శుభాకాంక్షలు వారు చెప్పారు.ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల ఎంఈఓ చందా రమేష్ సంతోషం వ్యక్తం చేసి వారికి మండలంలోని ఉపాధ్యాయులందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు చెప్పారు.సాంప్రదాయ రంగులతో హోలీ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు : కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 13 హోళీ పండుగను పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు జిల్లా ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు.సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

## బిజెపి రైతు నిరసన ర్యాలీ




సూర్యాపేట,మార్చ్ 13,(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల కేంద్రంలో లో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు వంగూరి రమేష్ మాట్లాడుతూ వేసవికాలం లో సాగు, త్రాగు నీటీ అవసరాలు తీర్చే విధంగా రైతులకు %బా=వ్రా% నీళ్లు వేట్టనే విడుదల చెయ్యాలి డిమాండ్ చేసారు.ప్రతి రైతుకు వడ్ల బోనస్ వేయాలి మరియు రైతు రుణమాఫీ చెయ్యాలి అని మద్దిరాల లో ధర్నాలో పాల్గొన్నారు. అనంతరం మద్దిరాల తహసీల్దార్ అమిన్ సింగ్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల నాయకులు యతి రాజా రావు తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి 13, (తెలంగాణ పత్రిక)పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండల కేంద్రాలలో 4 వరోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు చింతిరాల నాగయ్య మాదిగ. నియోజకవర్గ ఎంఎస్పి ఇన్చార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ వర్గీకరికరణ ఆమోదం తెలిపిన తరువాతనే ఉద్యోగ నియమకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ మాదిగ. అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడుమీసాల శరత్. మాజీ జెడ్పిటిసి గల్ల వెంకటేశ్వర్లు మాదిగ,సీనియర్ నాయకులు.మంద వెంకటేశ్వర్లు మాదిగ, రెడపంగు వెంకటేశ్వర్లు మాదిగ,నియోజకవర్గ ఎం జె ఎఫ్ అధ్యక్షుడు బయ్యారపు రవీందర్ మాదిగ మండల అధ్యక్షుడు మెరుగ. మట్టపల్లి మాదిగ , మఠంపల్లి మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాదిగ, ఎం ఎస్ పి పార్టీ మండల అధ్యక్షులు కష్టాల వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వీరస్వామి కుర్రి శ్రీను కురాకుల నరసయ్య ,సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాగృతి అధ్యక్షురాలు కవిత జన్మదిన వేడుకలు అనాధాశ్రమంలో అన్నదానం చేసిన ఎస్కే మస్తాన్

హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి 13 (తెలంగాణ పత్రిక) తెలంగాణ మలిదశ ఉద్యమంలో జాగృతి ద్వారా మహిళలందర్ని ఏకం చేస్తూ స్వరాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించిన తెలంగాణ రుద్రమాదేవి,తెలంగాణ జాగృతితో జనమందరిని ఏకం చేసి తెలంగాణ బతుకమ్మను విశ్వవ్యాప్తంగా చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు ఎస్.కె.మస్తాన్ అధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద కవిత పేరుతో అర్చన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తర్వాత అనాథలు, పేదలు, వృద్ధులు మరియు భక్తులకు సుమారు నాలుగు వందల మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలోజాగృతి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూతెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కై కవిత కృషి చేస్తున్నారని బడుగు బలహీనర్గాల హక్కుల కోసం జనాభా ప్రాతిపదికన బీసీ లకు స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ ల కల్పనకై చట్టబద్ధత కల్పించాలని పోరాడుతున్నారని నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న కవిత కు ఆ భగవంతుడు మరిన్ని శక్తి సామర్థ్యాలను , అయు రారోగ్యాలను ప్రసాదించాలని కోరుకున్నారు. తదనంతరం కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ అనాద విద్యార్థి



గృహం సందర్శించి, కొంత ఆర్థిక సహాయం చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు కుక్కునూరు గోవర్ధన్, సుధాకర్, లక్ష్మన్, నర్సింహరావు, రాజేష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, శంకరా చారి, వేణు, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ములకలపల్లి రాంబాబు, బీఆర్ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు లంకెపల్లి నాగార్జున,బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు తోట బిక్షం, అభిమళ్ళ నాగరాజు, కడారి రవి కుమార్, మెరిగ సాయి, మొక్కా వెంకటేష్, మరియు బీఆర్ఎస్ నాయకులు బచ్చలకూరి శ్రీను,వెంకటేష్,ప్రభాకర్,వీరాస్వామి,పన్నీరు,యాకయ్య, నజీర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుమ్మర కవయిత్రి మొల్లమాంబ జయంతి



తుర్కపల్లి మార్చి 13( తెలంగాణ పత్రిక)కుమ్మరి శాలివాహన ఆడపడుచు తెలుగు రామాయణం రచయిత తొలి తెలుగు మహిళా కవిత్రి శ్రీ ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు.తొలి తెలుగు కవయిత్రి,రామాయణాన్ని తొలిసారిగా తెలుగులో రచించిన మొల్లమాంబ 15వ శతాబ్దానికి చెందిన మహోన్నతమైన వ్యక్తి అని,బడుగు బలహీన వర్గాల నుండి ఉద్యమించిన తొలి తెలుగు కవయిత్రి 25వేల శ్లోకాలతో, 7 ఖండాలతో ఉన్న రామాయణాన్ని 871 శ్లోకాలతో 8 ఖండాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సంక్షిప్తంగా సరళంగా తెలుగు భాషలో కేవలం 5 రోజుల్లోనే తెలుగులోకి అనువదించి అందరికీ అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించిన తెలుగు తొలి కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ అని కొనియాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలని,కుమ్మరుల అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వాన్ని కోరారు.మండల అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య. ఆలేరు నియోజకవర్గ కన్వీనర్లు జీవిలికపల్లి ఆంజనేయులు, దేవరుప్పుల మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు,మండల ఉపాధ్యక్షులు రేణికుంట భాస్కర్, బేతాల భిక్షపతి,ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్,ఇంద్రపాల కృష్ణ,పేరాల రాజు,అల్లదుర్గం సత్యనారాయణ,అన్నారం రామస్వామి,సీపీఐ మండల కార్యదర్శి సిల్వెరు దుర్గయ్య,నాయకులు భూమయ్య,పెద్దులు,వల్లపు భగవంతు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాభివృద్ధికి మోక్షం..!

సిరిసిల్ల: రాష్ట్రంలో అతి సనాతన, సంప్రదాయ శైవక్షేత్రం.. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. విస్తరణ నమూనాలపై శృంగేరి పీఠం అనుమతి తీసుకోవాల్సి ఉంది. దీనికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ అర్చకులు, ఉన్నతాధికారులతో కలిసి వీటీడీఏ ఛైర్మన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ఇప్పుడున్న ధర్మగుండంతోపాటు మరో గుండాన్ని నిర్మించనున్నారు. శివ కల్యాణం, సీతారాముల కల్యాణాలకు రెండు వేర్వేరు మండపాలు నిర్మిస్తారు. ఆలయ సమీపంలో సంస్కృత, వేద ఆగమ, సంగీత నాట్య బడ్జెట్‌లో కేటాయించిన రూ.50 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధిపై ముఖ్యమంత్రికి వివరించారు. దీనికి ముందుగా శృంగేరి పీఠాధిపతి అనుమతి తీసుకోవాల్సి ఉంది. పీఠాధిపతి అనుమతితో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దాని తర్వాత తితిదే తరహా ఆలయ బోర్డును కూడా ఏర్పాటు చేయనున్నారు.ఆసక్తిగల అర్హులైన వారు ట్రస్టు బోర్డు సభ్యులుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీనికోసం పలువురు ఉత్సాహం చూపించినా ఈ ప్రక్రియ అక్కడితోనే నిలిచిపోయింది. వారం రోజుల్లో శృంగేరి పీఠాధిపతి అనుమతితో ఆలయాభివృద్ధికి బీజం పడనుంది. జిల్లా ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంది. గత ప్రభుత్వంలో ఆలయాభివృద్ధి పనుల్లో భాగంగా ఆరోఫాం అర్కిటెక్ సంస్థతో నమూనాలు, ఊహా చిత్రాలు సిద్ధం చేశారు. రెండు అభిషేక మండపాలు, నిత్యనివేదన, రాజన్న ఆలయ ధర్మకర్తల మండలి 2014 వరకు ఉంది. ఆ తరువాతి నుంచి ఉత్సవాల సమయంలో మాత్రం తాత్కాలిక ఆలయ పునరుద్ధరణ కమిటీలు.. ఉత్సవ కమిటీలను నియమిస్తున్నారు. నవంబరు 2022లో దేవాదాయ శాఖ కమిషనర్ ఆలయ ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనికి స్పందించిన అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డిసెంబరు 14న ఉత్తర్వులు జారీ చేశారు. ఆసక్తిగల అర్హులైన వారు ట్రస్టు బోర్డు సభ్యులుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీనికోసం



పలువురు ఉత్సాహం చూపించినా ఈ ప్రక్రియ అక్కడితోనే నిలిచిపోయింది. వారం రోజుల్లో శృంగేరి పీఠాధిపతి అనుమతితో ఆలయాభివృద్ధికి బీజం పడనుంది. జిల్లా ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంది. గత ప్రభుత్వంలో ఆలయాభివృద్ధి పనుల్లో భాగంగా ఆరోఫాం అర్కిటెక్ సంస్థతో నమూనాలు, శివ కల్యాణం, సీతారాముల కల్యాణాలకు రెండు వేర్వేరు మండపాలు నిర్మిస్తారు. ఆలయ సమీపంలో సంస్కృత, వేద ఆగమ, సంగీత నాట్య కళాశాలలు నిర్మించనున్నారు. ప్రస్తుతం బద్ది పోచమ్మ ఆలయ ప్రహరీ, శివార్చన వేదిక నిర్మాణం, గుడిచెరువు ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయి.మానేరు జలాశయం.. రాజన్న ఆలయ పట్టణాన్ని కలిపి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేలా గతంలోనే ప్రణాళికలు చేశారు. వీటీడీఏతోపాటు ప్రత్యేక నదీతీర అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలి. ఆధ్యాత్మిక పర్యాటకంలో భాగంగా రూ.15 కోట్లతో మూలవాగు సమీపంలో కాటేజీలు, రూ.29.50 కోట్లతో నాంపల్లిగుట్టపై రహదారులు, రూప్‌వే, ధ్యాన మందిరం, పార్కులు, కాటేజీల నిర్మాణాలకు ప్రతిపాదనలు చేశారు కానీ.. అవేవీ కార్యరూపం దాల్చలేదు.

## వడదెబ్బకు ఉపాధి కూలీ నర్సమ్మ మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 13 :రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన ఉపాధి కూలీ బొల్లారం నర్సమ్మ (55) గురువారం సాయంత్రం మృతి చెందారు.ఎప్పటిలాగే భర్త ఎల్లయ్య నరసమ్మలు ఉపాధి కూలీ పని చేసేందుకు వెళ్లి ఇంటికి వచ్చిన నర్సమ్మ మంచినీళ్లు తాగి కుప్పకూలిపోయింది. ఆపస్మారక స్థితికి చేరుకున్న నరసమ్మను హుటాహుటిన రాజపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సదరు డాక్టర్ సూచనల మేరకు రాజపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే నరసమ్మ మృతి చెందింది. నరసమ్మ ఎల్లయ్యల కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలుండగా దళిత కుటుంబానికి చెందిన వారు పేదరికంలో కొట్టుమిట్టాడుతూ పూర్తిగా కూలి పైనే ఆధారపడి జీవిస్తున్నారు.ప్రభుత్వం ఆ కుటుంబానికి తక్షణమే సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గరిమెళ్ళ కు ఘన నివాళి



నేరేడుచర్ల ( తెలంగాణ పత్రిక) మార్చి 13:తిరుమల తిరుపతి దేవస్థానం అన్నమయ్య ప్రాజెక్టు ఆస్థాన గాయకుడు ప్రముఖ సంగీత విద్వంసుడు స్వర్గీయ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ ఆకస్మిక మృతి పట్ల నేరేడుచర్ల అన్నమయ్య బావ వాహినిలు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళు లర్పించారు. అన్నమయ్య భావవాహిని నేరేడుచర్ల గాయకులు బట్టు మధు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గరిమెళ్ళ సంగీతం, అన్నమయ్య సంకీర్తనలు సాహిత్యానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కొనతం సత్యనారాయణరెడ్డి, సుంకర క్రాంతి కుమార్ , ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు చల్ల ప్రభాకర్ రెడ్డి, మూలగుండ్ల వెంకటరెడ్డి, కోటేశ్వరరావు, బికోజి, రామ్మూర్తి, బాలు, గూడూరు చంద్రయ్య, బాలన కృష్ణయ్య, హుస్సేన్, ఆలక సైదిరెడ్డి, సతీష్, దొంతగాని వెంకటేశ్వర్లు, శ్రీను, యాదగిరి ఆర్టిస్ట్ చందు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.


## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో సిసి రోడ్లు ప్రారంభం



హుజూర్ నగర్ (చింతలపాలెం)మార్చి 13 (తెలంగాణ పత్రిక) చింతలపాలెం మండలం గుడిమల్కాపురం గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన సిసి రోడ్లను గురువారం ప్రారంభించడం జరిగిందని గ్రామ ప్రజలు గతంలో రోడ్లు లేక చాలా ఇబ్బందులుకు గురి అయినామని నేటితో ఆ ఇబ్బందులు తొలగిపోనున్నాయని మండల పార్టీ అధ్యక్షుడు నరాల కొండారెడ్డి తెలిపారు. గ్రామంలో ఉన్న రోడ్ల పరిస్థితులను మంత్రి ఉత్తమ్ కు తెలియజేసిన వెంటనే స్పందించి సిసి రోడ్లు మంజూరు చేయడం జరిగిందని గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు వారికి అండగా ఉంటామని వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాసరెడ్డి, పీసీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు బోధ లక్ష్మి చక్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిత, గ్రామ శాఖ అధ్యక్షులు గోపిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగను జరుపుకోవాలి : ఎస్సై చలికంటి నరేష్

గరిడేపల్లి,మార్చి 13(తెలంగాణ పత్రిక):మండల ప్రజలు శుక్రవారం జరుపుకునే హోలీ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఎవరిని ఇబ్బందులకు గురి చేయకుండా, ఇతరుల మనోభావాలు దెబ్బ తీయకుండా హోలీ ని నిర్వహించుకోవాలన్నారు.యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని,ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంప్రదాయ రంగులను మాత్రమే వాడాలని కోరారు.పండుగ వేళ ఎవరైనా గొడవలు పడిన,అసత్య ప్రచారం చేసిన,ఇతరులను పట్ల అసభ్యంగా ప్రవర్తించిన,మహిళలను వేధించిన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు.



## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి
# 30 శాతం నిధులు కేటాయించాలి

### ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 13తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ లను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం అన్నారు.గురువారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని,కొటారి కమిషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు, కేంద్ర బడ్జెట్లో 10 శాతం నిధులు కేటాయించాలని చెబుతుంది కానీ దానికి అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించడం లేదు గత బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం జరిగింది, ఈ బడ్జెట్ సమావేశాల్లో పెండింగ్ లో ఉన్నటువంటి 4300కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేయడం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించాలని అదేవిధంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల, చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల , మండలానికో జూనియర్ కళాశాల, నియోజకవర్గానికి ఇంటిగ్రేషన్ పాఠశాలకు,సంక్షేమ హాస్టళ్లకు సొంతభవనాలకు,గురుకులాల సొంత భవనాలకు తగిన నిధులు ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఎన్నికల మేనిఫెస్టో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని అన్నారు కానీ 15% నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తుంది అదేవిధంగా రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు చెప్పుకుందాం అంటే విద్యాశాఖ మంత్రి లేక సంవత్సరం కాలం గడుస్తుంది.తక్షణమే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని అదేవిధంగా జిల్లాకు వచ్చిన మెడికల్ కళాశాలను ఈ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని అదేవిధంగా నియోజకవర్గానికి ఇంటిగ్రేషన్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం,దానికి నిధులు కేటాయించలేదన్నారు జిల్లాకు పక్కనే ఉన్నటువంటి సూర్యాపేట నల్లగొండ జిల్లాలకు నిధులు కేటాయించారు కానీ యాదాద్రి భువనగిరి జిల్లాకు మాత్రం నిధులు కేటాయించలేదు.తక్షణమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాక ప్రైవేటు అధ్యాపకులు రోడ్ల పాలు అవుతున్నారని, ప్రైవేటు కళాశాలాలు మూసివేస్తున్నారు,స్కాలర్షిప్ రాక విద్యార్థులకు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొల్పిందన్నారు కావున ప్రభుత్వం ఈ రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కోసం బడ్జెట్ కేటాయించాలని, విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు లేనివెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ ,జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల కార్తీక్,భవాని శంకర్, పూజిత ,ఇందు, నేహాల్ ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల లో చదివే నిరుపేద విద్యార్థినులకు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారి ఆధ్వర్యంలో 15 ఉచిత సైకిళ్ల పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్ 13రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో భువనగిరి,పట్టణంలో ని గర్ల్స్,హై స్కూల్ ,గంజ్ హై స్కూల్,భాగయత్ హై స్కూల్, మరియు,ఇతర ప్రభుత్వ పాఠశాలలో,చదివే నిరుపేద విద్యార్థులకు,డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సౌజన్యంతో 7,8,9,10వ తరగతి విద్యార్థి నులకు,15 సైకిళ్ళను,ఉచితంగా పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు హనీఫ్ మెమన్ ఆధ్వర్యంలో పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్స రాల,నుండి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ద్వారా ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా సహాయ,సహకారాలు అందిస్తున్నామని ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థి నులు కష్టపడి కాకుండ ఇష్టపడి బాగ చదువుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిర పడాలని అన్నారు.రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ పేద ప్రజలకు విద్యార్థుల కు సేవలు అందిస్తూనే ఉంటుందని తెలిపారు.అలాగే లినేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ..విద్యార్థులు దూర ప్రాంతాల నుండి,పాఠశాలలకు వస్తున్న క్రమంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని రోటరీ క్లబ్ అధ్యక్షులు హనీఫ్ కి తెలిపిన వెంటనే స్పందించి,ఎంపల్లి బుచ్చి రెడ్డి సౌజన్యంతో మానవతా,దృక్పథంతో విద్యార్థినులకు సైకిళ్లు అందజేశరని వారికి ప్రత్యేక, ధన్యవాదములు తెలిపారు.అదే విధంగా పాఠశాల ప్రధాన,ఉపాధ్యా యులు సీ హెచ్,నర్సింహులు మాట్లాడుతూ పేద విద్యార్థి నులకు వేల రూ.విలువ చేసే సైకిళ్లు అందజేయడం నిజంగా సంతోషకరమైన విషయమని అన్నారు.అదే విధంగా రోటరీ క్లబ్ చేసే సేవ కార్యక మాలు పేద ప్రజలకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడ తాయని అన్నారు.ఇటువంటి సేవ కార్యక్రమాలు మున్ముందు ఇంకా చేయాలనీ ఆకాంక్షిం చారు.అలాగే మాజీ అధ్యక్షులు పక్కీర్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ భువనగిరి వారు నిరు పేద విద్యా ర్థులకు ప్రజలకు అందించే ఉచిత సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రో,క్లబ్ కోశాధికారి,గుమ్ముల మల్లేష్ ఉపాధ్యాయులు ఖాలేదా ఫాతిమా రేణుక,సబితా,జాన్సీ రజిత,శైలజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన, పంపిణీ



తుర్కపల్లి ,మార్చ్ 13 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామంలో గురువారం జాతీయ పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన, పంపిణీ కార్యక్రమాన్ని జాతీయ మాంస పరిశోధన సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో 130 మందికి ఒక మనిషికి 24 కోళ్లు, 20 కిలోల దాన, నీటి తొట్లు, దానా తొట్లు ఉచితంగా సరఫరా చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బర్నైండ్ మాట్లాడుతూ రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోశాస్త్రవేత్త బసవ రెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాస్, డాక్టర్ రామచంద్రారెడ్డి, చంద్రారెడ్డి ,సునీత, పశు వైద్య సిబ్బంది శంషుద్దీన్, రాఘవేందర్ పెండెం ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి
# శంకుస్థాపనగ్రామ శాఖ ఆధ్వర్యంలో



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 13. మండల పరిధిలోని వెలువర్తి గ్రామ ప్రజల కోరిక మేరకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్, నుంచి రూ.15 లక్షలు నిధులు మంజూరు చేశారని వెలువర్తి గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల తో కలిసి సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం స్వామి మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని,రోడ్లపై వర్షం నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. అనంతరం మా గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే కు గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు సులోచన మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య మాజీ సర్పంచులు బత్తెపు అంజయ్య మల్లం శ్రీనివాస్ గౌడ్ బూడిద బిక్షం పిట్టల గణేష్ కలుకూరి చంద్రయ్య భైరు సైదులు గంజి అశోక్ దుడ్డు రమేష్ చేగూరి ఎల్లయ్య ఉక్కుర్తి మల్లేశం బాల గంగధారి చంద్రయ్య చెవ్వ చిన్న వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## వెల్దుర్తి లో ఘనంగా హోలీ పండుగ సంబరాలు

వెల్దుర్తి మండల ప్రతినిధి మార్చ్ 13 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో హోలీ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. హోలీ పండుగ పురస్కరించుకొని రాత్రి గ్రామంలో కామ దహనం కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి గ్రామంలో హోలీ సంబరాలు ప్రారంభమయ్యాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ హోలీ సంబరాలు నిర్వహించారు. చిన్నారుల కేరింతలు మధ్య హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.



# అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన

### ప్రిన్సిపాల్ డా.జె.ప్రసన్న కుమారి





గరిడేపల్లి,మార్చి 13 (తెలంగాణ పత్రిక):అగ్ని ప్రమాదాల నియంత్రణ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ డా,జె. ప్రసన్న కుమారి అన్నారు గురువారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ నందు ప్రసన్న కుమారి సూచనల మేరకు హుజూర్ నగర్ అగ్నిమాపక శాఖ వారితో అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల సమయంలో ఎలా వ్యవహరించాలో విద్యార్థులకు వివరించారు.నిర్లక్ష్యం గా పొగతాగటం,విద్యుత్ షార్ట్ సర్క్యూట్,వంట గ్యాస్ లీకేజీ ల వల్ల ప్రమాదాలు జరుగుతాయాన్నారు.ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి పడకుండా, నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు అందుబాటులో ఉన్న పరికరాలను ఎలా వినియోగించాలో విద్యార్థులచే స్వయంగా డ్రిల్ చేయించారు. అలాగే అగ్నిని నియంత్రించడం తమను కాపాడుకోవడంతో పాటు,ఇతరులను రక్షించడంపై మాక్డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఏదైనా అగ్నిమాపక అత్యవసర పరిస్థితిలో అప్రమత్తంగా మరియు బాధ్యతాయుతంగా ఉండటం యొక్క ప్రాముఖ్యతను కూడా ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది రవి బాబు,ప్రశాంత్, నాగేష్,డిఓపి నరసింహారావు, ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతు, దంత వైద్య పరీక్షలు




నంగునూరు, మార్చి 13 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో గురువారం శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల, బాలాజీ చెవి,ముక్కు, గొంతు వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు ఉచితంగా దంత, ముక్కు ,చెవి, గొంతు పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ల బృందం విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, విద్యార్థులకు అవసరమైన మందులు, టూత్ పేస్ట్ లతో పాటు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం పాఠశాలలో నిర్వహించినందుకు పాఠశాల తరపున శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పటల్, బాలాజి చెవి, ముక్కు, గొంతు, హాస్పిటల్ వైద్య బృందాన్ని పాఠశాల యాజమాన్యం సన్మానించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్యుడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ నోటి క్యాన్సర్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్.శ్రీనివాస్ నాయక్, డాక్టర్ సాహితీ, డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు నిర్వహించారు. రాజగోపాలపేట ఎస్ ఐ ఆసిఫ్, పాఠశాల ప్రిన్సిపాల్ వర్గీస్, డైరెక్టర్ పబ్బోజు సత్యనారాయణ, పాలమాకుల మాజీ సర్పంచ్ పంగ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సంస్కారం నేర్చుకోవాలి

### - వ్యక్తిగత విమర్శలు సరియైనవి కావు -రేవంత్ రెడ్డి భాష నేర్చుకోవాలి -ప్రాజెక్టులన్ని ఎడారిగా మారాయి - హామీల అమలుపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి -బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 13,(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై కుసంస్కారంగా, సంస్కారహీనులుగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. కేసీఆర్ తో రాజకీయ రణం చేయడం చేతకాక మరణం కోరడం దారుణమన్నారు. ఇలాంటి పిచ్చికూతలు కూయడం రేవంత్ రెడ్డికి అలవాటైపోయిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టులను ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మర్కుక్ జడ్పిటిసి రామచంద్రం, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, మరికంటి కనకయ్య గంగిశెట్టి రవీందర్, మామిడి శ్రీధర్, పంబాల శివ, శ్రీనివాస్ రెడ్డి నాయకులు ఆకుల దేవేందర్, భూపాల్ రెడ్డి, కాసిం రఘుపతి రెడ్డి, దయానంద రెడ్డి తదితరులున్నారు.

## తహసీల్దార్ కు వినతిపత్రం అందించిన ఏబివీపీ నాయకులు



గజ్వేల్ టౌన్, మార్చి 13,(తెలంగాణ పత్రిక):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం లో తహసిల్దారుని కలిసి బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ నాయకులు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాల ర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని, విశ్వవిద్యాల యాలకు బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాండ్ కేటాయించాలన్నారు. ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి మహేందర్, నగర ఉపాధ్యక్షులు నవీన్,చందు, గురు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షా శిబిరాన్నిసందర్శించిన సింగరేణి డైరెక్టర్, డాక్టర్ మట్టా దయానంద్



సత్తుపల్లి మార్చి 13(తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామం వద్ద సింగరేణి సైలో బంక్ ద్వారా వస్తున్న కాలుష్యం వల్ల కిష్టారం గ్రామ ప్రజలు ప్రాణాలు పోతున్నాయి అని 32 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న శిబిరాన్ని గురువారం సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, సింగరేణి జీఎమ్, సింగరేణి పీవో లు సందర్శించారు. కిష్టారం ప్రజలను కలుసుకుని సైలో బంక్ వద్ద వస్తున్న కాలుష్యన్ని మరియు సింగరేణి వల్ల కిష్టారం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందుల ను స్వయం గా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కిష్టారం గ్రామ ప్రజలు తో మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కాంగ్రెస్ ప్రభుత్వం లో గెలిచిన నాడు నుండి ఈనాటి వరకు అవకాశం వచ్చినప్పుడల్లా అసెంబ్లీ సమావేశం లో మరియు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు బట్టి తో, తుమ్మల తో, పొంగులేటి తో మీ సమస్యలు గురించి అను క్షణం మాట్లాడుతూనే వున్నారన్నారు. ఈ సందర్భంగా వారు కిష్టారం గ్రామ ప్రజలు తో మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కాంగ్రెస్ ప్రభుత్వం లో గెలిచిన నాడు నుండి ఈనాటి వరకు సింగరేణి డైరెక్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికీ మరియు జిల్లా మంత్రులకు నివేదిక అందిస్తారు అని త్వరలో నే కిష్టారం ప్రజల సైలో బంక్ సమస్య పరిష్కారం కోసం మాట్లాడతాము అని తెలిపారు... కిష్టారం గ్రామం వద్ద వున్న సైలో బంక్ ను పూర్తి సింగరేణి వాళ్ళు తీసి వేయ్యటం లేదా కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీ ప్రజలను 2013 యాక్ట్ ప్రకారం ప్యాకేజి ఇవ్వటం గురించి ప్రభుత్వం తో మాట్లాడతాము అని హామీ ఇచ్చారు. తాత్కాలికంగా రిలే నిరాహార దీక్ష విరమించండి అని తెలియజేసారు. కిష్టారం గ్రామ ప్రజలకు న్యాయం జరగకపోతే మేమే ముందుండి పోరాటంచేస్తాము డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తెలిపారు.



# ఎలాంటి పర్మిషన్లు లేకుండా అర్ధరాత్రి పూట తోలకాలు
# డ్రైవర్లకు లైసెన్సులు లేవు, టిప్పర్లకు నెంబర్ ప్లేట్లు కూడా ఉండవు...



## - అర్ధరాత్రి తోలకాలకు జిల్లా భూగర్భ గనుల శాఖ మరియు కోదాడ హుజూర్ నగర్ అధికారులే పరిమిషన్లు ఇచ్చారంటున్న మట్టి మాఫియా





సూర్యాపేట జిల్లా బ్యూరో, గురువారం 13 (తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం సాయంత్రం 6 గంటల నుండి గురువారం తెల్లవారు జాము వరకు విచ్చలవిడిగా కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు మండలం నుండి ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమంగా మట్టిని సుమారు 18, 20 టిప్పర్లతో తరలిస్తూ మట్టి మాఫియా అమ్మకాలు జరుపుతుండడం, ఎలాంటి పర్మిషన్లు లేకుండా అర్ధరాత్రి పూట తోలకాలు జరుపుతూనే మరోపక్క కనీసం డ్రైవర్లకు లైసెన్సులు లేవు, టిప్పర్లకు నెంబర్ ప్లేట్లు కూడా కనబడకుండా (లేకుండా) నిబంధనలకు విరుద్ధంగా భారీ ఎత్తున మట్టి తోలకాలు జరుగుతున్న కనీసం కన్నెత్తి చూడని పోలీస్, రెవిన్యూ యంత్రాంగం ఒకపక్క జిల్లాస్థాయిలో మైనింగ్ భూగర్భ గనుల శాఖ జిల్లాకే పరిమితమై ఉండడం మరోపక్క, కింది స్థాయిలో ఏ స్థాయి అధికారి ఉన్నా ఖద్దర్ చొక్కాకి సలాం చేస్తూ ఉండడం రెడ్డి గారి తాలూ కా అంటే వదిలేసే బదులు అక్రమాలు కళ్ళకు కనబడ్డ కనపడనట్లు వదిలేయడం పరిపాటిగా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో కొనసాగుతుంది కొంతమంది 100 కు కాల్ చేసి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఆటో డ్రైవర్ నాలుగు రోజుల క్రితం నుండి లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ అర్ధరాత్రి పూట అక్రమ మట్టి తోలకాలు జరిపే లారీలకు ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశతో డ్రైవింగ్ లైసెన్స్ లు కూడా లేకుండానే టిప్పర్ కి డ్యూటీ ఎక్కి గురువారం తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో హుజూర్ నగర్ పట్టణంలోని మల్లన్నగర్ సమీపంలో ఆగి ఉన్న లారీని అర్ధరాత్రి పూట అక్రమ మట్టి తోలకాలు జరుపుతున్న టిప్పర్ డ్రైవర్ ఢీకొనడంతో డ్రైవర్ కి రెండు కాళ్లు దెబ్బతిన్నాయి.డ్రైవర్ మెరుగైన వైద్యం కోసం కోదాడ ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడు. తెల్లవారుజామున నాలుగు గంటల సమ యంలో భారీగా దెబ్బతిన్న టిప్పర్ను క్రేన్లతో తొలగిస్తూ రోడ్డు నుంచి తొల గించి హుజూర్ నగర్ కొత్త బస్టాండ్ కు తరలించి పోలీసులు భద్రపరిచారు.



## మోడల్ స్కూల్ ఎంట్రెన్స్ దరఖాస్తు గడువు పెంపు

మునగాల – ప్రతినిధి, మార్చి 13, (తెలంగాణ పత్రిక)తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యార్థుల అడ్మిషన్ కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్ష దరఖాస్తు గడువు తేదీ ఈ నెల 20 వరకు పొడగించినట్లు మోడల్ స్కూల్ ప్రినిసిల్ సైదయ్య గౌడ్ తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20 న నిర్వహించడం జరుగుతుంది. ఆరవ తరగతిలో 100 సీట్లు ఉన్నట్లు, ఏడు నుండి పది తరగతుల్లో ఖాళీ సీట్లు భర్తీ చేయబడతాయన్నారు. పిఎంశ్రీ పథకంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం మోడల్ స్కూల్లో కార్పొరేట్ స్థాయి సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. వచ్చే విద్యా సంవత్సరం మరిన్ని సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. నిబంధనల మేరకు ఇతర మండలాల వారికి కూడా అడ్మిషన్ పొందే అవకాశం ఉంటుంది. అదేవిధంగా స్థానికంగా ఉన్న ఎస్సీ ఎస్టీ హాస్టల్లో అడ్మిషన్ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులు కూడా నిబంధనల మేరకు అడ్మిషన్ పొందవచ్చుఅన్నారు. అవకాశాన్ని మునగాల మండలంతో పాటు ఇతర మండలాలవారు కూడా సద్వినియోగం చేసుకోవచ్చునని తెలిపారు.

## బూర్గుల తండ లో ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వ పరిపాలన దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల (తెలంగాణ పత్రిక) మార్చి 13 నేరేడుచర్ల మండలం బూర్గుల తండా ప్రాథమిక పాఠశాల లో గురువారం స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ గా భవ్య ఎం ఈ ఓ గా సాన్విక్ హెచ్ఎంగా యశ్విత బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్ గోపి ఉపాధ్యాయులు ఆర్ శైలజ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## హెూళీ పండుగకు తారతమ్యం ఉండదు..

### వాగ్దేవి కరస్పాండెంట్ కట్టయ్య.



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 13: రంగుల కేళి హెూళీ పండుగకు చిన్న పెద్ద తారతమ్యం ఉండదని అందరూ ఉత్సాహంగా జరుపుకునే వేడుకని మండల కేంద్రం ఇనుగుర్తి వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ చిన్నారి కట్టయ్య యాదవ్ స్టూడెంట్స్ కు ఉద్బోధించారు.గురువారం హెూలీ ఫ్రీ ఫెస్టివల్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు టీచర్స్ రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ..హెూలీ కి సహజమైన పువ్వులతో తయారుచేసిన రంగులను వాడాలని చెప్పారు.కార్యక్రమంలో టీచర్స్ అప్సర నవ్య,శిరీష,సైనస్ పాల్గొన్నారు.

## కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వాక్యాలను ఖండించిన వద్దిరాజు రవిచంద్ర

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 13మార్చ్ ( తెలంగాణ పత్రిక)తెలంగాణ జాతిపిత,రాష్ట్ర సాధకులు,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, అభివృద్ధి ప్రధాత కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.తెలంగాణ ప్రజల 70 కలను సాకారం చేస్తూ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసి బంగారుమయంగా తీర్చిదిద్దిన మహానేత కేసీఆర్ గారిని రేవంత్ దూషించడం ఏమాత్రం క్షమించరానిదన్నారు.అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందడంతో ప్రజలు ఛీత్కరిస్తున్నారని తెలుసుకుని అర్థంపర్థం లేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడుతూ "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అహంకారపూరితమైనవి,బాధ్యత గల ముఖ్యమంత్రి పదవిలో ఉండి సంస్కారహీనంగా వ్యవహరిస్తున్నాడని, వెంటనే ఆయన కేసీఆర్ గారిని క్షమాపణలు కోరాలన్నారు.



## సీసీ రోడ్ల నిర్మాణానికి ఉపాధి నిధుల మంజూరు ఎంపీ ఆర్ఆర్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన చీకటి కార్తీక్

కొత్తగూడెం టౌన్ మార్చి 13( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం ( ) నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం 1కోటి 26లక్షల 50వేలు మంజూరైనట్లు యూత్ కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తెలిపారు. సుజాతనగర్ మండలానికి 48లక్షలు, చుంచుపల్లి మండలానికి 29 లక్షలు, లక్ష్మీదేవిపల్లి మండలానికి 49లక్షల 50వేలు చొప్పున ఈ మేరకు నిధుల మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నిధుల మంజూరు కోసం కృషి చేసిన ఎంపీ రామ సహాయం రాఘురాంరెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం నుండి ఓ ప్రకటన విడుదల చేస్తు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద 1కోటి 26లక్షల 50వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా సిమెంటు రోడ్లు మంజూరు చేసిన ఎంపీ ఆర్ఆర్ఆర్ కు ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.



## బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



కొత్తగూడెం టౌన్ మార్చి 13( తెలంగాణ పత్రిక)గౌతమ్ పూర్ లో బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు స్వప్న ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సహాయ కార్యదర్శి బైరి నిర్మలదేవి ముఖ్యఅతిథిగా విచ్చేసినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉన్నారని రాబోవు రోజులలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బడే రమేష్ బిజెపి నాయకులు రంజిత్ .శివ . గ్రామ మహిళలు పాల్గొన్నారు

## మద్దిశెట్టిని పరామర్శించిన బిజెపి జాతీయ నాయకులు

సత్తుపల్లి మార్చి13 (తెలంగాణ పత్రిక) గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామంలో మద్దిశెట్టి సామేలు నివాసానికి బీజేపీ జాతీయ నాయకులు ఎస్సీ మోర్చా నేషనల్ జనరల్ సెక్రటరీ, ఆల్ ఇండియా దళిత్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు డా. చి నా రాము, జాతీయ మీడియా కన్వీనర్ ఎన్. శివ కుమార్, ఆంధ్రప్ర దేశ్ లోని కారంచేడు నుండి రోశయ్య, మహారాష్ట్ర నుండి శర్మ తదితరులు పరామర్శించారు. అదే విధంగా రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి మద్దిశెట్టి తన వంతు కృషి చేస్తారని తెలిపారు. 17 రాష్ట్రాలలో బీజేపీ లో మద్దిశెట్టికి అండదండలు ఉన్నాయని, ఎవరైనా మద్దిశెట్టిని ఇబ్బంది పెట్టాలని చూసినా ఊరుకొనేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య, ముక్తి మల్లేష్,



పొణక రాందాస్, కుదురుపాక నిర్మల, పలగాని శ్రీనివాసరావు గౌడ్, ఈవి రత్నం, ఊకే వెంకన్న, పైదా సోము, నాగేంద్రబాబు, బానోత్ జ్యోతి, పుట్టబంతి హరిబాబు, కొట్టే కృష్ణ, ఈదుల్ల రవి, పాల్గొన్నారు.

## ఘనంగా మొల్లమంబ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక ఖమ్మం / వైరా మార్చి 13ఖమ్మం జిల్లా వైరా పట్టణ కేంద్రంలో తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను వైరా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రానున్న మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరుపాలని డిమాండ్ చేశారు. కుమ్మరి కులస్థులకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలతో పాటు కుండల తయారీకి ఆధునిక పరికరాలను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల వెంకటనారాయణ,సంగేపు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,సంగెపు కృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ఇనగంటి ప్రసాద్, విలాసాగరం నరేష్, దరిపల్లి మధు,గుడిమెట్ల రవి, బాడిశ రవి చరణ్, వెలిశాల కరీం , విలాసాగరం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించినరాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి మార్చి 13 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలంలో పలు ప్రాంతాల్లో గురువారం రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, విస్తృతంగా పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శించారు. పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోర ఎస్సీ. కాలనీలో, కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి, ఆ ప్రాంత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి కాంగ్రెస్ నాయకులు కోలేటి రాంబాబు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయనను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. బంద్రుగొండలో. ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించిన నిమ్మల ప్రసాద, దశదిన కర్మల సందర్భంగా,కొత్వాల,పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో,పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ బర్ల వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు,



వై,వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పిలకా రమేష్, పైడిపల్లి మహేష్, పులి సత్యనారాయణ, కోలేటి రాంబాబు, బర్ల వెంకటేశ్వర్లు, కోలేటి ఆదిలక్ష్మి, వంగుర వెంకటేశ్వర్లు, బొంగిర శ్రీనివాస్, ప్రియాంక, తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు తగ్గించటం అన్యాయం
## మార్చి 17 నుంచి గిరిజన హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె

సుజాతనగర్ మండలం మార్చి 13 (తెలంగాణ పత్రిక ) 26 వేల రూపాయలు వస్తున్న నెల జీతాన్ని 11700/–కు తగ్గించటాన్ని నిరసిస్తూ గిరిజన ఆశ్రమ పాఠశాల లు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లు మార్చి 17వ తేదీ నుంచి జరుగుతున్న నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలంటూ సమ్మెకు సిద్ధం కండిలి ప్రచార కార్యక్రమం లో భాగంగా గిరిజన ఆశ్రమ పాఠశాల లు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుల కే బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. సమ్మె ప్రచార కార్యక్రమంలో భాగంగా సర్వారం ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. 1998 నుంచి అమలవుతున్న జిల్లా కలెక్టర్ కనీస వేతనాల గెజిట్ కాదని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో 64 అమలు చేయడం డైలీ వేజ్ వర్కర్లకు తీవ్ర అన్యాయం చేస్తుందని కే బ్రహ్మాచారి విమర్శించారు. ఎక్కడైనా ప్రభుత్వాలు వేతనాలు పెంచాలి గాని కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలను తగ్గిస్తుందని ఇంతకంటే అన్యాయం మరొకటి ఉండదని పేర్కొన్నారు. జీవో 64 అమలు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు గెజిట్ ను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 15వ తేదీలోగా ఆరు నెలల బకాయి వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం చెల్లించాలని లేదంటే 17వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. సమ్మె వల్ల మొత్తం హాస్టల్స్ లో వంటలు పూర్తిగా బంద్ అవుతాయని తెలియజేశారు. వేతనాలను తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 30 సంవత్సరాలుగా లేని ఆంక్షలు ఇప్పుడు విధించడం గిరిజన కార్మికుల పొట్ట కొట్టడమే అవుతుందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. జనవరి 15వ తేదీ నుండి వేతనాల తగ్గింపు ప్రక్రియను విరమించుకోవాలని దశలవారీగా అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించామని, మంత్రులు అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశామని అయినప్పటికీ ప్రభుత్వం స్పందించని కారణంగానే సమ్మె చేయాలని నిర్ణయానికి వచ్చామని సిఐటియు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ స్పష్టం చేసింది. ఇప్పటికే ఆరు నెలల జీతాలు పెండింగ్లో ఉన్నాయని ట్రెజరీ అధికారులు జీతాల బిల్లులు అన్నింటిని తిరస్కరించటం లేదా పెండింగ్ లో పెట్టడం చేస్తున్నారని దీనివల్ల కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని సిఐటియు పేర్కొన్నది. సమ్మెలోకి వెళ్లకుండా ఉండాలంటే 16వ తేదీ లోపు సమస్యను పరిష్కారం చేసి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మె జరిగితే అందుకు రాష్ట్ర ప్రభుత్వము, మంత్రులు ఎమ్మెల్యేలు బాధ్యత వహించవలసి ఉంటుందని సిఐటియు హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల సిఐటియు నాయకులు కాట్రాల తిరుపతిరావు సర్వారం గ్రామ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రామకృష్ణ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హరికృష్ణ హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు దేవా, బాలు పుల్లారావు, విజయ ,రోహిణి తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు లో ఎస్సీ వర్గీకరణ చట్టం తక్షణ అమలుకై రిలే నిరహార దీక్షలు ప్రారంభం



కల్లూరు మార్చి 13(తెలంగాణ పత్రిక)ఎస్సీ వర్గీకరణ కు ఏ బి సి డి లు గా వర్గీకరించి అసెంబ్లీలో తక్షణం చట్టం చేయాలని, ఎస్సీ వర్గీకరణ చట్టం అమలయ్యే వరకు గ్రూప్ 1, గ్రూప్ 2 వంటి ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని డిమాండ్ చేస్తూ... పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాన్య శ్రీ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో...కల్లూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ ల్లో ఏ బి సి డి వర్గీకరణ చేసి, ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అలా జరిగితేనే సమ న్యాయం జరిగినట్లు అవుతుందని అన్నారు.కార్యక్రమంలో... ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు ఆదూరి కిరణ్, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు బొక్క వెంకటేశ్వర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వెంగళ వెంకటేశ్వర్లు, కొరకొప్పు ప్రసాద్ ,మరియు తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రజలు బీఎస్పీకి అధికారం ఇస్తే..
# గోదావరి పరివాహక ప్రాంత సమస్యలు పరిష్కరిస్తాం...

- కరకట్ట కట్టి కోరేగడ్డ భూములు ముంచేలా చేసింది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే
- పట్టా భూముల నిర్వాసితులకు మాత్రమే న్యాయం జరగాలని పోరాడింది నాటి కాంగ్రెస్ నాయకత్వం
- నీతి....నిబద్ధతతో....నిజాయితీగా ప్రజలకు సేవ చేస్తాం...
- బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్



చర్ల మార్చి 13 (తెలంగాణ పత్రిక)చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో బీఎస్పీ మండల కమిటీ సమావేశం గురువారం పార్టీ చర్ల మండల ఇన్చార్జి సామల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండల గోదావరి పరివాహక ప్రాంత సమస్యలు పరిష్కారం కావాలంటే ఆప్రాంతంలోనీ ప్రజలు బీఎస్పీ పార్టీకి అధికారం ఇవ్వాలనీ అన్నారు. కరకట్ట కట్టి కోరేగడ్డ భూములు ముంచి ఆ భూమిపై ఆధారపడుతున్న రైతు కూలీలని నాశనం చేయాలని కుట్రలు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని విమర్శించారు. కోరేగడ్డ నిర్వాసితుల కోసం కాకుండా కేవలం పట్టా భూముల నిర్వాసితులకు మాత్రమే న్యాయం జరగాలని కాంగ్రెస్ పోరాడిందని, కోరేగడ్డ నిర్వాసితుల గురించి కాంగ్రెస్ పార్టీ నాడు ఏ మాత్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. వరద బాధితులకు ఇళ్ల స్థలాల ఇవ్వకుండా ఆ పోరాటాన్ని నిర్బంధించి, ఆ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న నాయకులను నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టించి అరెస్టులు చేయించారని, వరద బాధితుల పోరాటానికి నాడు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలో ఉండగా ఎందుకు వరద బాధితులకు 5 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వడం లేదనీ ప్రశ్నించారు. ఇన్నేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు ఈత వాగు వంతెన పై హై లెవెల్ బ్రిడ్జి కట్టడం లేదని మండిపడ్డారు. దండుపేట నుండి సీ కత్తిగూడెం వరకు ఉన్న రోడ్డు నాశనం చేసి మళ్ళీ పునర్నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఈ రోడ్డుని త్వరితగతిన వేయడం లేదని, ప్రజా సమస్యల పరిష్కారం చేయని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఎందుకు నాయకత్వం వహించాలో, ఎందుకు ఆ పార్టీలలో ఉండాలో ఆలోచించండి గోదావరి ప్రభావిత ప్రాంత ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. గోదావరి పరివాహక ప్రాంతం మన పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేని రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలని ప్రజా సమస్యలను పరిష్కరించలేని కాంగ్రెస్ బిఆర్ఎస్ లను రానున్న స్థానిక ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించండనీ గోదావరి బెల్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను వీడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. బీఎస్పి కి అధికారమిస్తే గోదావరి పరివాహక ప్రాంతంలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామని నీతి నిజాయితీగా నిబద్ధతగా ప్రజలకు సేవ చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ , పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యేకుల వెంకటేశ్వర్లు, పార్టీ మండల కోశాధికారి పంబి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రమైన పండుగలకు మతోన్మాద శక్తులు కలుషితం చేస్తున్నాయి. మొహమ్మద్ సలాం...

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 13): రాజకీయ లబ్ధి అధికారాలు కపాడు కోవటం కోసం దేశంలో మతోన్మాదాన్ని బీజేపీ, బజ్రాంగ్దల్, లాంటి సంస్థలు అధికారాన్ని అడ్డం పేట్టుకొని పవిత్రమైన పండుగలను ఇష్టం వచ్చినట్లు హిందూ, ముస్లిం అని రెచ్చగొడ్తూ కలుషితం చేస్తున్నారని తంజీమ్ ఎ ఇన్సాఫ్ రాష్ట్ర నాయకుడు సీపీఐ మాస్ లీడర్ మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. ఈ రోజు స్థానిక బాలాజీ నగర్ లోనీ ముస్లిం మైనార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సలాం మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని రాజస్థాన్,%ఖూ,పీ%, బెంగాల్, అస్సాం లాంటి రాష్ట్రాల్లో ప్రజా సమస్య లను ప్రక్కదోవ పట్టిస్తూ దేశం ఎదురుకుంటున్న ఆర్థిక ఇబ్బందులు విదేశీ వత్తిళ్ళు ఇవ్వని ప్రజలను తెలివకుండ కేవలం పండుగల పేరుతో రెచ్చ గొడుతు ప్రక్కదోవ పట్టిస్తున్నారని పది రోజుల నుండి అధికారులు మంత్రులు ప్రజాప్రతినిధులు ఇష్టం వచ్చినట్లు మైనార్టీలను ఉద్దేశించి కించపరుస్తూ అద్వనంగ మాట్లాడుతూన్న ఎ ఒక్క రాజకీయ పార్టీ మాట్లాడే పరిస్థితి లేదని కమ్యూనిస్టు పార్టీలు కూడా మాకు ఎందుకులే అని చేతులు



దులుపుకుంటున్నారని మతోన్మాద శక్తులతో నాలుగు ఓట్లు వునికి కాపాడుకోవటం కోసం నాయకులు తలవంచుతున్నారని ముస్లిం మైనార్టీలు తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని పండుగలు వచ్చేది శాంతి, సంతోషం, ఐక్యత కోసమే దాని కాపాడాల్సిన అవసరం అందరిపైనా ఉందని మత సామరస్యాన్ని కాపాడాలని ఐక్యత ఏజండా గా పని చెయ్యాలని సలాం అన్నారు. ఈ కార్యక్రమంలో రహ్మాన్,. ఖాసిం పాషా, అబ్దుల్, మీరా,md జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల

### పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.



సత్తుపల్లి తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ యాతాలకుంట టన్నెల్ పనులను వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు.. అనంతరం అక్కడ అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ ను పూర్తి చేయడమే తుమ్మల లక్ష్యమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు.. సీతారామ ప్రాజెక్ట్ తో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలమవుతుందన్నారు.. సీతారామ ప్రాజెక్ట్ లో యతాలకుంట టన్నెల్ ప్రధానమైనదని,సీతారామ ప్రాజెక్ట్ జిల్లా ప్రజల ఆశా.. ఆకాంక్ష అన్నారు.. అధికారులు రేయింబవళ్ళు కష్టపడ్డారని అభినందించారు..ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ,రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్,సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## హెూలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 13): హెూలీ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఒకటిగా కలసి జరుపుకునే హెూలీ పండుగలో ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తుందని నామ పేర్కొన్నారు. ఐక్యత, సామరస్యం, పరస్పర అభిమానానికి హెూలీ ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ సందర్భంగా పర్యావరణానికి హానికరమైన కెమికల్ రంగులను ఉ పయోగించకుండా సహజమైన రంగులతో హెూలీ జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని, ఆకాంక్షిస్తూ మరోసారి హెూలీ పండుగ శుభాకాంక్షలు నామ తెలిపారు.

## పక్కృతి ఆశ్రమ కోఆర్డినేటర్: జి సుగుణ రావు

కొత్తగూడెం ఆర్ సి మార్చి 13 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో, ఈ నెల 23వ తేదీన జరుగనున్న ప్రకృతి ఆరోగ్య మహాసభలకు హాజరు కావాలని కోరుతూ.. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ప్రకృతి ప్రేమికులు మొక్కను అందించి ఆహ్వానం పలికారు.జిల్లాలోనే ప్రకృతి పర్యావరణం పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న కలెక్టర్ ని సభలకు వచ్చి సందేశం ఇవ్వాలని సభ్యుల విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆశ్రమ సభ్యులను అభినందించారు. సభలో పాల్గొంటానని తెలియజేశారుజిల్లా కలెక్టర్ కు ఆహ్వానం పలికిన వారిలో కొత్తగూడెం మున్సిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య,సభల కో -ఆర్డినేటర్ జి సుగుణ రావు, మొక్కల రాజశేఖర్, బంగారి శంకర్, దయానంద సాగర్, రాజేష్ లు ఉన్నారు.



## వీకే ఓ సి ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా




కొత్తగూడెం టౌన్ మార్చి 13( తెలంగాణ పత్రిక)ఈరోజు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు వీ కే ఓ సి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జి ఎం శాలేం రాజు కు మెమొరాండం అందించడం జరిగింది బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు అధ్యక్షతన సమావేశం జరుగగా ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ కొత్తగూడెం వీకేఓ సి లో బొగ్గు వెలికి తీసే పనిని ప్రైవేటువారికి అప్పగిస్తే కొత్తగూడెం ఏరియా పరిస్థితి ఏమైపోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. వీ కే ఓ సి ప్రైవేటీకరణ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు సింగరేణి మనుగడ కార్మికుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రైవేటీకరణ ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సంస్థకు రావాల్సిన 35వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి నీ నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వం పునరాలోచించుకోవాలని కోరారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏటువంటి పోరాటాలకు అయిన సిద్ధమని తేల్చిచెప్పారు. అన్ని కార్మిక సంఘాలు తమతో కలిసి వచ్చి ప్రైవేటీకరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ మీద అనేక ఉ ద్యమాలు చేస్తున్న సంఘం ఏఐటీయూసీ అని రాష్ట్ర ప్రభుత్వం మరియు యాజమాన్యం ప్రైవేటీకరణ కు ముందుకు పోతే సహించేది లేదని ప్రైవేటు వాళ్ళతో బొగ్గు తీస్తే ఇక్కడి కార్మికులు ఎమైపోవాలని ఇప్పటికే కొత్తగూడెం లో బొగ్గుగనుల లేక వివిధ ఏరియా లకు డిపుటేషన్ ల మీద వెళ్లి పని చేస్తున్నారు ప్రైవేటీకరణ ను అడ్డుకోవడానికి తమ యూనియన్ సిద్ధంగా ఉన్నదని తెలిపారు ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగా వెంకట్ , కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, కార్పోరేట్ కార్యదర్శి రమణమూర్తి, ఆఫీస్ బేరర్ లు పిట్ సెక్రటరీ లు ,కార్మికులు పాల్గొన్నారు.

## మూడో రోజు చేరుకున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

### దీక్షలో పాల్గొన్న, తేనేటి పవన్ కుమార్ మాదిగ.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 13 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బస్టాండ్ సెంటర్లో. మూడు రోజుకు చేరుకున్న నిరాహార దీక్ష బస్టాండ్ సెంటర్ లో తెన్నేటి పవన్ కుమార్ మాదిగ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. దాసరి శ్రీనివాస్ మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందర్భంగా దీక్ష శిబిరాన్ని ముఖ్యఅ తిథిగా పాల్గొన్నారు . ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగాలు నియమిస్తూ... మాదిగలకు ద్రోహం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఖబర్దార్. ముఖ్యమంత్రి హెూదాలో రెండు శాసనసభ సాక్షిగా మా ట్లాడుతూ ఇంతకుముందు ఇచ్చిన హామీలను నోటిఫికేషన్ లో కూడా ఆర్డినెన్స్ తీసుకువచ్చి అయినా వర్గీకరణ అమలు చేస్తానని. చూస్తున్న రాజకీయంగాలకు హామీ ఇచ్చి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధం కల్పించకుండా గ్రూప్1 గ్రూప్2 గ్రూప్ 3 మరియు తదితర పోటీ పరీక్షల ఫలితాలను విడుదల చేస్తూ మాదిగలకు మరియు ఉప కులాలకు విద్యార్థి నిరుద్యోగులకు మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసపూరిత వైఖరిత నమ్మకద్రోహాన్ని నిరసిస్తూ తక్షణమే పరీక్ష ఫలితాలను డిమాండ్ చేయడం జరిగింది. మాలల ఒత్తిడికి తలొద్దు మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తూ రాజకీయంగా కాంగ్రెస్ ని బొంద పెడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు దాసరి సారథి విద్యా సంఘం జిల్లా ఇన్చార్జ్. జై శీను మాదిగ. దాసరి సంజీవి మాదిగ చర్మకాల సంఘం. రాజు మాదిగ,నవీన్ కుమార్ మాదిగ, రాజేష్, కిరణ్ కుమార్, ,బాబు మాదిగ దాసర రమేష్ మాదిగ, దాసరి చక్రి. రోడ్డ రమేష్ మాదిగ, మింటు, గోపి, షఫీ, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.


## పివికే 5 ఇంక్లైన్ గేట్ మీటింగ్ ముఖ్య అంశాలు

కొత్తగూడెం టౌన్ మార్చి13( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం వీకే-7 ఓసి ప్రైవేటీకరణ కి వ్యతిరేకిస్తూ సింగరేణికే అప్పగించాలని గేట్ మీటింగ్లో తెలియజేయడం జరిగినది.ఈ యొక్క మీటింగ్కి అధ్యక్షత వహిస్తున్నటువంటి పిట్ సెక్రెటరీ హుమాయిన్ అలాగే ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి వాసిరెడ్డి సీతారామయ్య.తదుపరి ఈనెల 7,8 తేదీలలో సి%డ%యండి స్థాయి లో జరిగిన మీటింగ్ నందు ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా సొంత ఇంటి పథకం, వడ్డీ లేని ఋణం, కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు, ప్లే డేలలో ఎన్-1 ఎత్తి వేయాలని, ప్రస్తుతం వున్నా జనరల్ మజ్దూర్, బదిలీ వర్కర్ హెూదా పేర్లను మర్చి జనరల్ అసిస్టెంట్ గా చేయాలనీ, ఇంకమ్ టాక్స్,సోంత ఇంటి.పథకం, తదితర అంశాలపై మీటింగ్లో పూర్తి స్థాయి లో మాట్లాడడం జరిగిందని.మీటింగ్



అనంతరం కొత్తగా చేరిన ఉద్యోగస్తులు 44 మంది ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ సెక్రెటరీ సాబీర్ పాషా బ్రాండ్ సెక్రెటరీ వి మల్లికార్జున రావు జి వీరస్వామి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య

# ప్రభుత్వ పనులకు సహజ వనరులా ఇసుక ఉచితం
# వర్క్ ఐడియా లో గోదావరి ఇసుకకే ప్రాధాన్యత!


GOVERNMENT OF TELANGANA
Sand Coupon for NREGS Works
(See Rule 23(1) (a) of WALTA Rules, 2004
& Rule 3(1) & 3(2)(b) of TSSMR Rules, 2015)

Coupon No: 05/38 Date: 05.03.2025
Reference Lr. No & Date: 35/MGNREGS/Sand coupon work /2024-25
4. Name of the NREGS work & NREGS work ID No:3630009013/RC/7231184113
5. Name & Address of the Delivery location: Naravarigudem (vi) of Aswaraopeta (M
6. Location & Name of the Stream (From Where): Ananthram
1. a. Village : Ananthram
q. Mandal : Aswaraopeta
2. Destination (To Whom) : Ramesh Contractor 9297057040
y. Village : Naravarigudem
z. Mandal : Aswaraopeta
3. Date & Time of issue : 06.03.2025 &
4. Name of the Driver : N.Siva
y. Vehicle No. (Only: Tractor/Trolly) : TS 28 TB 1335 : 1 Tractor
z. Driver Cell No. : 9502379231
5. Quantity : 3 Cubic Meters.(1 Tractor)

Signature of the Consignor/ Authorized person.
05/03/2025
Panchayathi Secretary
Signature of the Issuing Authority
TAHSILDAR

1. This Coupon is valid for only one trip and up to 4 Hours.
2. Overwriting in any form in the Coupon bills makes it invalid.
3. The Driver shall carry the duplicate stamped copy of the coupon form and hand it over to consignee.
4. The original Transit Form shall be surrendered by the consignor to the issuing authority.

- గ్రామాలలో దుబ్బ ఇసుకతో సీసీ రోడ్ల నిర్మాణాలు?
- ఏ ఇసుక అయినా వాడొచ్చులే అంటూ సమర్థిస్తున్న వైనం?
- ఒకపక్క నిర్మాణం మరోపక్క పగుళ్ళతో దర్శనాలు!
- కోట్ల రూపాయలు ప్రజాదానాన్ని మింగేస్తున్న తిమింగలాలు?
- వాగుల్లో ఇసుకకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా వినియోగం
- కాంట్రాక్టర్లకు ఉచితంగా ఇసుక పంపిణీల అంటూ విమర్శలు
- సామాన్యుడికి ఒక న్యాయం కాంట్రాక్టర్లకు మరో న్యాయమా.. అంటు ప్రజలు ?





అశ్వరావుపేట మార్చి 13 . (తెలంగాణ పత్రిక):అదొక గ్రామీణ అభివృద్ధి పని అటువంటి పనికి నాసిరకం మెటీరియల్సు వినియోగిస్తూ తూతూ మంత్రంగా పూర్తి చేసి కోట్ల రూపాయలను మింగేస్తున్న గనులు ప్రభుత్వ పనులకు సహజ వనరులుగా దొరికే ఇసుకను సైతం ఉచితంగా దొంగలిస్తూ ప్రభుత్వ వర్క్ ఐడియా లో మాత్రం అధికారులు గోదావరి ఇసుకకే ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ గ్రామాలలో దొరికే దుబ్బ మరియు సాల్టు కలిగిన ఇసుకతో సిసి రోడ్ల నిర్మాణాలను జరిపిస్తున్న అటువంటి ఇసుకనే వాడొచ్చులే అంటూ అధికార యంత్రాంగం సైతం కాంట్రాక్టర్లను సమర్థిస్తున్న తీరు ఒకపక్క నిర్మాణం జరుగుతుంటే మరోపక్క సిసి రోడ్లు పగుళ్ళతో దర్శనమిస్తున్న అధికార యంత్రాంగం మాత్రం క్వాలిటీ కంట్రోల్ అధికారులు నిర్ధారణ జరుగుతుందిలే వారు ఎలా నిర్మాణాలు జరిపించినప్పటికీ అంతా పైవారు చూసుకుంటారులే అంటూ సమర్థిస్తున్న తీరును చూస్తే కాంట్రాక్టర్లు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని తిమింగళం లాగా మింగేస్తున్నారని గ్రామంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని నారవారిగూడెం పంచాయతీ పరిధిలోని కొత్త నారవారిగూడెం గ్రామంలో లక్షల కోట్ల రూపాయల డ్రైనేజీ మరియు సిసి రోడ్ల నిర్మాణానికి వినియోగిస్తున్న నాసిరకం ఇసుకపై సర్వత్ర విమర్శలు లేవనెత్తుతున్నాయి.

**ప్రభుత్వ టెండర్లు గోదావరి ఇసుకకే ప్రాధాన్యత !**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి కోసం సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు పంచాయతీ భవనాలు ప్రాజెక్టులు వంటి నిర్మాణానికి ప్రధానంగా ఇసుకనే వినియోగిస్తుంటారు ఇటువంటి సందర్భంలో వందల మెట్రిక్ టన్నుల ఇసుకకు ప్రభుత్వం లక్షల రూపాయలను చెల్లించి గోదావరి కాలువలలో దొరికే నాణ్యత మైన ఇసుకను వినియోగించాలంటూ నిబంధనలను సైతం సవరించి కాంట్రాక్టర్లకు పనులను నియమిస్తుంది ఇటువంటి సందర్భంలో కాంట్రాక్టర్లు దుబ్బ కలిగిన ఇసుక గాని రాళ్లు కలిగిన ఇసుకను గాని వినియోగించడం చట్ట పరంగా నేరమే పూర్తిగా గోదారి ఇసుకను వాడే విధంగా అధికారులు సైతం పర్యవేక్షణ కొనసాగుతూనే ఉంటాయి. ఇటువంటి ఇసక కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన నిబంధనలను సవరిస్తూ పన్నులలో ఎలాంటి నాణ్యతను లోపించకుండా ఉండేందుకు చర్యలు తీసుకునే విధంగా పది కాలాలపాటు దృఢత్తంగా నిర్మించాలని కాంట్రాక్టర్లకు అధికారుల సమక్షంలో నిర్మాణాలకు నాంది పలుకుతుంది. కానీ కొందరు కాంట్రాక్టర్లు ఇటువంటి నిబంధనలను తుంగలో తొక్కి అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు చెల్లించి చిన్నపాటి వాగులు మరియు కాలువలు వంటి వాటిలో నాణ్యత లేని ఇసుకను వాడటం సర్వసాధారణమైంది.

**ప్రభుత్వ పనుల నిర్మాణానికి సహజ సిద్ధమైన ఇసుక ఉచితమా!**

అశ్వరావుపేట నియోజకవర్గం అయినా దమ్మపేట ములకలపల్లి అన్నపరెడ్డి పల్లి చంద్రుగొండ వంటి మండలాల్లో గ్రామాల అభివృద్ధి కోసం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలకు అలాగే నూతన పంచాయతీ కార్యాలయాలు రైతు వేదికలు వంటి భవనాలకు వేలకోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. ఇటువంటి పనులకు ఇసుక, సిమెంటు, ఐరన్, ఇటుకలు. వాటితో పాటు నిర్మాణం పూర్తి అయిన పేమట వాటరింగ్ కూడా పూర్తిస్థాయిలో చేపట్టిన తరువాయి భవనాలు కైతే రంగులు కరెంటు వంటి పనులను సైతం పూర్తిగా నిర్మించిన తరువాయి ప్రభుత్వ అధికారులు స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది ఇటువంటి వాటికి లక్షల రూపాయలు ప్రభుత్వం టెండర్ రూపంలో ఇచ్చినప్పటికీ కాంట్రాక్టర్లు తమ పలుకుబడును ఉపయోగించి నియంత్రించాల్సిన అధికారులతో కుమ్మక్కై వాగుల్లో ఇసుకకు ఒక్క రూపాయి సైతం చెల్లించకుండా అదేచ్ఛగా వందలకొద్దీ మెట్రిక్ టన్నుల ఇసుకను యదేచ్ఛగా తరలిస్తూ లక్షలను గడిస్తున్నారు దీనికి పంచాయితీ రాజ్ అధికారుల తో కొందరు కాంట్రాక్టర్లు ఇసుకను తరలించేందుకు అనుమతులు ఇస్తున్నారంటూ వందలకొద్దీ మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా తరలిస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు.

**ప్రభుత్వ పనుల మాటున భవనాలకు ఉచిత ఇసుక తరలింపు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని అక్రమ ఇసుక రవాణాకు హద్దు అదుపు లేకుండా పోతుంది నిజానికి పోలీసు రెవెన్యూ యంత్రాంగం నియంత్రణ చర్యలు చేపట్టినప్పటికీ ఇసుక మాఫియా మాత్రం యదేచిగా ఇసుకను రవాణా జరిపిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారు మండల పరిధిలోని నారావారి గూడెం ముద్దులగూడెం నారాయణపురం అనంతరం దురదపాడు వంటి ప్రాంతాలలో సహజ సిద్ధమైన ఇసుక వందల కొద్ది మెట్రిక్ టన్నుల ఇసుక (నాణ్యత లేని ఇసుక) దొరకటంతో కొందరు వాహనదారులు అర్ధరాత్రి సమయం నందు సుమారు 20 ట్రాక్టర్ల మేరకు అక్రమంగా రవాణా జరిపిస్తున్న సందర్భంలో ఎవరైనా అధికారులు అడ్డగించిన వెంటనే ప్రభుత్వ నిర్మాణాలకు ఇసుకను



తరలిస్తున్నామని చెప్పటం ఆనవాయితీగా మారింది తదుపరి ప్రైవేటు భవన నిర్మాణాలకు తరలించి లక్షల గడుస్తున్నారని మండలంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి.

**అక్రమ ఇసుక రవాణాలు కాంట్రాక్టర్లకు ఒక న్యాయం సామాన్య ప్రజలకు మరో న్యాయమా!**

కొందరు కాంట్రాక్టర్లు తమ పని పబ్బం కడుపునొటకు అధికారులకు రాజకీయ నాయకులతో రికమండేషన్లు జరిపించి ఉచితంగా ఇసుకను తరలించేందుకు అధికారులకు ఆదేశాలను పంపించటం ప్రస్తుతం జరుగుతున్న ఘటనలు అదే తరహాలో నియోజకవర్గంలోని అశ్వరావుపేట దమ్మపేట ములకలపల్లి అన్నపరెడ్డిపల్లి చంద్రుగొండ వంటి మండలాల్లో కాంట్రాక్టర్లు మాత్రం యదేచుగా అక్రమంగా ఇసుకను తరలించడం చూసిన గ్రామస్తులు కొందరు తమ ఇంటి అవసరాలు నిమిత్తం ఒకటి రెండు ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తే వెంటనే వారిని వెంబడించి పట్టుకొని వారిపై కేసులు నమోదు చేయటం జరుగుతుంది కానీ కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేసే కాంట్రాక్టర్లకు మాత్రం అధికారులు దగ్గరుండి మరి ఉచితంగా వందల కొద్ది మెట్రిక్ టన్నులను తరలించుకోమని అధికారకంగా చెబుతున్నారని ప్రస్తుతం అశ్వరావుపేట దమ్మపేట ములకలపల్లి చంద్రుగొండ అన్నపరెడ్డిపల్లి వంటి మండలాల్లో సామాన్యులకు ఇసుక దొరికే పరిస్థితి లేకుండా పోయిందని ఇదెక్కడ న్యాయమో తెలియని పరిస్థితిలో ప్రజానీకం ఉందని ప్రజల్లో ప్రశ్నించే తత్వం లేకపోవడంతో ఇలాంటి అక్రమాలను చూడాల్సి వస్తుందని అది కూడా కేవలం అధికార పార్టీ నాయకులే ప్రభుత్వ పనుల పేరుతో వాగుల్లో ఉన్న ఇసుకను అక్రమంగా తరలించేందుకు సిద్ధపడుతున్నారని దీనికి రెవెన్యూ పోలీస్ యంత్రాంగం సైతం సహకారలు అందుబాటులో ఉంటున్నాయని కొందరు అధికారులు జిల్లా కలెక్టర్ సైతం ఇసుకను ప్రభుత్వ పనులకు వినియోగించుకోవచ్చు అంటూ సందేశాలు సైతం ఇచ్చారంటూ అధికార యంత్రాంగమే ప్రచారాలు కొనసాగిస్తున్నారు ఇటువంటి జిల్లా కలెక్టర్ నిరుపేద కుటుంబాల అవసరాల నిమిత్తం ఉచితంగా ఇసుకను ఎందుకు అనుభవించట్లేదో తేల్చాల్సిందేనని నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంగా డిమాండ్ చేస్తున్నారు

# రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలి వర్గీకరణకు నా మద్దతు ఉంటుంది

## మద్దిశెట్టి పరామర్శ సందర్భంగా ఆలిండియా దళిత యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చినా రాము




సత్తుపల్లి మార్చి 13 (తెలంగాణ పత్రిక)దేశంలో ఏళ్ల తరబడి రిజర్వేషన్ లు కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలలో అభివృద్ధి మాత్రం కనబడడం లేదని అందుకు కారణం కేవలం రిజర్వేషన్ లు పొందిన కుటుంబాలే మరల రిజర్వేషన్లు పొందడం వల్ల అభివృద్ధి ఫలాలు అందుకోలేనివారు అట్టడుగునే ఉంటున్నారని, ప్రతి ఒక్కరికి రిజర్వేషన్ అందాలన్నదే ఆలిండియా దళిత యాక్షన్ కమిటీ ఉద్దేశ్యమని ఆలిండియా దళిత యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు, బిజెపి ఎస్సీ మోర్చా నేషనల్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ చినా రాము అన్నారు. గురువారం భారతీయ జనతా మజ్దూర్ సెల్ ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో ఆయనను పరామర్శించేందుకు కర్ణాటక రాష్ట్రం నుండి సత్తుపల్లి వచ్చిన సందర్భంగా ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు రిజర్వేషన్లు అమలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రిజర్వేషన్ల అమలు ప్రక్రియ తప్పు దోవలో పయనించడం వల్ల సామాన్యులకు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదని అన్నారు. రిజర్వేషన్లు అంటే ఏదో రెండు కులాలకు సంబంధించిన అంశం కాదని అగ్రవర్ణాల్లో కూడా పేద ప్రజలు ఉన్నారని వారికి కూడా రిజర్వేషన్ అందాల్సిన అవసరం ఉందని అన్నారు. రిజర్వేషన్ ద్వారా ఉన్నత స్థానంలోకి చేరుకున్న వర్గాల ప్రజలు రిజర్వేషన్లను స్వతంత్రంగా ఉపసంహరించుకుంటే తర్వాత ఉన్న కుటుంబాలకు అందుతాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు 60 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని తెలిపారు. దేశంలోని అన్ని కులాల ప్రజలకు రిజర్వేషన్ ఫలాలను అందించాలనే లక్ష్యంతో ఆలిండియా దళిత యాక్షన్ కమిటీ పని చేస్తుందని అన్నారు. నేను ఉన్నత స్థాయిలో ఉన్న అందుకే నా కుటుంబ సభ్యులకు రిజర్వేషన్ వద్దని స్వతంత్రంగా వదులుకున్నానని సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే ఉన్నతంగా ఉన్నవారు రిజర్వేషన్ వదులుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య, కొడెం సీతా కుమారి, ముక్తి మల్లేష్, పొణక రాందాస్, కుదురుపాక నిర్మల, పలగాని శ్రీనివాసరావు గౌడ్, ఈవి రత్నం, ఊకే వెంకన్న, పైదా సోము, నాగేంద్రబాబు, బానోత్ జ్యోతి, పుట్టబంతి హరిబాబు, కొట్టే కృష్ణ, ఈదుల్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి మొల్లమాంబ జయంతి వేడుకలను మొల్లమాంబ కుమ్మర సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 13): కుమ్మర్ల ఆడపడుచు,తొలి తెలుగు కవయిత్రి కుమ్మర మొల్లమాంబలి 585 వ, జయంతి సంధర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రం లో శనగరపు ఉపేందర్ నివాసం లో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది,మజ్జిగ పంపిణి చేయటం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా డాక్టర్ పద్మ దరిపల్లి వనజవి రామయ్య కార్పొరేటర్ కన్నం వైష్ణవి సంఘం గౌరవ సలహాదారుడు సిలివేరు జనార్దన్ , జిల్లా అధ్యక్షులు మొగిలిచర్ల సైదులు , జిల్లా ప్రధానకార్యదర్శి దరిపల్లి చంద్రశేఖర్, యూత్ అధ్యక్షులు దరిపల్లి వీరబాబు,కోశాధికారి చలిగంటి బిక్షం, కొనిజర్ల మండల అధ్యక్షులు, పరుశురాములు,డాక్టర్ హేమవరపు మహేష్, డేర్ విద్యాసంస్థల అధినేత దరిపల్లి కిరణ్, దరిపల్లి ప్రవీణ్ కుమార్, మీడియా ఎడిటింగ్ దరిపల్లి మహేష్ , ప్రముఖ న్యాయవాది ఓరుగంటి శేషగిరిరావు ,కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, బాణాల లక్ష్మణ్, నాళ్ళం సతీష్, గౌరవ సలహాదారు కుడారపు సూరిబాబు,రిటైర్డ్ ఎస్పీ గుమ్మడిదల్ల సుబ్బారావు, మల్లెల బిక్షపతి, గౌరవ సలహాదారులు మొగిలిచర్ల భద్రయ్య, శనగారపు ఉపేందర్, ఊట్కూరు అంజి, మరియు బంధుమిత్రులు

# ఎద్దుల బండ లాగుడు పోటిలను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా



సత్తుపల్లి మార్చి 13 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి నియోజకవర్గం, వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో కొలువై యున్న శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా దివంగత మాజీ కాంగ్రెస్ నాయకుడు సత్యనారాయణ రెడ్డి(బుల్లిబాబు) జ్ఞాపకార్థం వృషభ రాజముల బండ లాగుడు పోటీలను ఏర్పాటు చేశారు, ఈ పోటీలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై గురువారం ప్రారంభించారు.అనంతరం వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏ.ఎం.సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పా రెడ్డి, ఆలయ కమిటీ ఉత్సవ చైర్మన్ ఒగ్గు సత్యనారాయణ రెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, కొప్పుల వెంకటేశ్వర రెడ్డి, తెలగారపు చెన్నారావు, బూరుగు విజయ్ కుమార్,సందెపోగు పుల్లయ్య, ఎస్.కె మౌలాలి.బండి లక్ష్మారెడ్డి, మేడిది ఈశ్వరాచారి, చీపు రాఘవులు, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హోలీ పండగను ప్రశాంత వాతావరణంలో , సంప్రదాయ రంగులను ఉపయోగించి సురక్షితంగా జరుపుకోవాలి

## -ఏడూళ్ళ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్



పినపాక,, మర్చి 13(తెలంగాణ పత్రిక) హెూలీ పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో సంప్రదాయ రంగులను ఉపయోగించి ఎదుటివారికి ఇబ్బంది కలుగకుండా జరుపుకోవాలని ఈ.బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ మండల ప్రజలకు సూచించారు. హెూలీ పండుగ-2025 సందర్భంగా ప్రజల శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ఆయన కొన్ని సూచనలతో హెూలీ పండుగను సురక్షితంగా జరుపుకునేందుకు పోలీస్ శాఖ తరపున సూచనలు , జాగ్రత్తలు చేశారు. 14 వ తేదీ హెూలీ పండుగ సందర్భంగా సురక్షితమైన రంగులను ఉపయోగించాలని, హానికరమైన రసాయనాలున్న రంగులను వాడవద్దన్నారు. ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు మరియు వాహనాలపై రంగులు లేదా రంగు నీటిని విసరడం కఠినంగా నిషేధించబడిందన్నారు. ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని %-% నీటి బెలూన్లు, గాజు పొడి కలిపిన రంగులు వాడరాదని ఎవరైనా తమ అనుమతి లేకుండా బలవంతంగా రంగులు పూయడం, శారీరక లేదా మానసిక వేధింపులకు గురిచేయడం తీవ్రంగా నేరంగా పరిగణించబడుతుందన్నారు. పబ్లిక్ రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం, అసభ్యంగా ప్రవర్తించడం, మద్యం మత్తులో అల్లర్లు చేయడం నిషేధం. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం మరియు చట్టవిరుద్ధం అన్నారు. ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలను సమూహాలుగా తరలించడం, వీధుల్లో అవాంఛిత రీతిలో తిరగడం అనుమతించబడదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్లకు కాల్ చేయడం లేదా ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే, ప్రజలకు అసౌకర్యం లేదా ప్రమాదం కలిగించే ఏ చర్య అని కఠినంగా ఎదుర్కొనబడుతుందని, ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు హెూలీ పండుగను అందరూ ఆనందంగా, సురక్షితంగా హెూలీ జరుపుకోవాలని కోరారు.

# హెూలీకి పోలీస్ యాక్ట్ ఆంక్షలు ఖమ్మం పోలీస్ కమిషనర్ ఆదేశాలతో అమలు:యస్ ఐ డి హరిత

కల్లూరు మార్చి13( తెలంగాణ పత్రిక):హెూలీ పండగ ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని మండల ప్రజలకు కల్లూరు ఎస్సై హరిత శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హెూలీ పండగ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలులో వుంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో అమలులో ఉంటాయని తెలిపారు. హెూలీ పండుగ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,రోడ్ల పై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు గుంపులుగా తిరుగుతూ పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారి పైనా అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి 14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో వుంటాయని తెలిపారు. హెూలీ రోజున ప్రధాన కూడళ్ళతో పాటు సాగర్ కెనాల్ , మున్నేరు , రిజర్వాయర్ల వద్ద పోలీస్ నిఘా ఉంటుందని అన్నారు. మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలు జారీ చేశారని కమిషనరేట్ పరిధిలోని కల్లు దుకాణాలు, వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ ను కలిసిన 18 వార్డు కాంగ్రెస్ ఇంచార్జి హైమావతి



కొత్తగూడెం టౌన్ మార్చి13( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం 18వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి హైమావతి మర్యాద పూర్వకంగా కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ ని కలిసి వార్డ్ సమస్యలను సత్వరంగా పారిష్కరించాలి అని కోరినారు, వార్డు లో నీటి సమస్య, కోతుల బెడత, కుక్కల బెడత, వర్డ్ లో రోడ్ వేయాలని డ్రైనేజ్ సమస్య కూడా వుంది అని వారికీ తెలిపి వీటిని పరిష్కరించాలని కోరారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానించిన జిల్లా ఐసిడిఎస్ పిడి



సత్తుపల్లి మార్చి 13 (తెలంగాణ పత్రిక): ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఉత్తమ సేవలు అందించినందుకు గాను అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాదులో అవార్డు పొందిన సత్తుపల్లి ప్రాజెక్టు సిడిపిఓ ఎన్ కనకదుర్గ, ఉత్తమ సూపర్వైజర్ గా యు. మహాలక్ష్మి, అంగన్వాడి టీచర్ గా లక్ష్మి అంగన్వాడి వెల్ఫేర్ గా పద్మ ను ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, జిల్లా ఐసిడిఎస్ పిడి ఐ. రామ్ గోపాల్ రెడ్డి, , ఆధ్వర్యంలో ఉత్తమ సేవలకు అవార్డు పొందిన సత్తుపల్లి ప్రాజెక్టు మహిళలను గురువారం పుష్పగుచ్చం, జ్ఞాపకను అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా పలువురు ఉత్తమ అవార్డు పొందిన మహిళలకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రాజెక్టు సూపర్వైజర్లు గంగాజలం, వసంత, కమల, భవాని, రజిని, రమాదేవి, సుజాత, పలువురు అంగన్వాడి ఉద్యోగులు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్అందచేసిన కాంగ్రెస్ యువ నాయకుడు జుర్రు పరుశురాం యాదవ్



వనపర్తి జిల్లా,చిన్నంబావి మండల ప్రతినిధి తెలంగాణ పత్రిక 13చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, మీసేవసెంటర్ యజమాని జుర్రుపరుశరాము యాదవ్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్ను, పెన్సిల్, స్కేల్, ఎరేజర్ వంటి ఎక్సమ్ కిట్టు ను తన సొంత డబ్బులతో అందించడం జరిగింది అంతేకాకుండా కేజీబీవీ లోని పదవ తరగతి విద్యార్థినిలు ఎవరైనా ఈ పబ్లిక్ పరీక్షలో పదికి పదిశాతం, లేదా తొమ్మిదిపాయింట్ తొమ్మిది శాతం మార్క్స్ పర్సంటేజ్ సాధించిన ఎవరికైనా ఎంతమందికైనా మూడు వేల రూపాయలను బహుమతిగా అందిస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు మంచిగా రాయాలని అందరికీ ఆల్ ద బెస్ట్ తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల యూత్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్ మరియు శంకర్, శీను, రమేష్,శ్రీమన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్ఓసి అందజేత

ఊరుకొండ మార్చి 13 ( తెలంగాణ పత్రిక )నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముచ్చర్ల ధర్మేందర్ రెడ్డి పేర్కొన్నారు.ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన వి. మహేష్ తండ్రి వి.జంగయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహాయ సహకారాలతో ఎల్ ఓసి రూ.1,50,000/- ఆ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్, బాల్ జంగయ్య తదితరులు ఉన్నారు.



# మానవత్వాన్ని చాటుకున్న బీటీపీఎస్ సీ ఈ బిచ్చన్న, - చిన్నారి కొమరం లాస్యశ్రీ కు బాసటగా బీ టీ పీ ఎస్.

### - సీ ఈ బిచ్చన్న రూ 10 వేలు ఆర్థిక సాయం.- లాస్య శ్రీ ఆరోగ్యం, ఉన్నత చదువులకయ్యే ఖర్చంతా తామే భరిస్తామని హామీ భరోసా.



తెలంగాణ పత్రిక
www.telanganapatrika.in
11 Mar 2025 - Page 21

మానవత్వం చాటుకుందాం- మంచి ఆలోచన స్వాగతిద్దాం
మీ వంతు సహాయం అందించండి-తల్లిదండ్రులను తోబుట్టువులను కోల్పోయి
ఒంటరిగా మిగిలిన పాపకి సహాయం అందిద్దాం



పినపాక,, మార్చి 13(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన కొమరం లాస్యశ్రీ కుటుంబానికి బిటిపిఎస్ సీ ఈ బిచ్చన్న, ఉద్యోగులు అండగా నిలబడ్డారు. చిన్నారి లాస్యశ్రీ తల్లిదండ్రులు బాలకృష్ణ లలిత ఇటీవల మృతి చెందడంతో అనాథగా మారింది. తెలంగాణ పత్రిక లో వచ్చిన కథనానికి స్పందించి కొమరం లాస్యశ్రీ ధీనగాధ విషయం తెలుసుకున్న బిటిపిఎస్ ఉద్యోగులు చిన్నారి లాస్య శ్రీ కు అండగా నిలిచారు. అతి పేద కుటుంబానికి చెందిన లాస్యశ్రీ తల్లిదండ్రులు మరణంతో, కనీసం అంత్యక్రియలు ఖర్మ కాండలు జరిపించలేని దీనస్థితి. ఈ విషయమై పలు తెలంగాణ పత్రికలో వచ్చిన కథనానికి చలించిపోయిన బీటీపీఎస్ ఉద్యోగులు చిన్నారి లాస్యశ్రీ కి బాసటగా నిలవాలని నిర్ణయించుకుని, బి టి పి ఎస్ సీఈ బిచ్చన్న కు తెలిపారు. వెంటనే స్పందించిన సి బిచ్చన్న ప్రస్తుత ఖర్చులకు రూ,10 వేలు ఆర్థిక సాయం అందించడమే కాక, చిన్నారి లాస్య శ్రీ ఆరోగ్యం ఉన్నత చదువులకయ్యు ఖర్చు మొత్తం బీటీపీఎస్ ఉద్యోగులు భరించనున్నట్లు ప్రకటించారు. ఉద్యోగుల ఔదార్యాన్ని సీ ఈ బిచ్చన్న అభినందించి, కొమరం లాస్యశ్రీ కి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీ టీ పీ ఎస్ డీ ఈ సత్యనారాయణ, సేఫ్టీ డీ ఈ ఆనంద్ ప్రసాద్, ఏ డీ సత్యనారాయణమూర్తి, బి టి పి ఎస్ ఆదివాసి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు, ఉద్యోగులు ఆరిఫ్, సభా, అల్తాఫ్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సి.పి.ఎం.పార్టీ ఇంటింటి సర్వే



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక13: చిన్నంబావి మండలం గూడెం గ్రామ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గ్రామములో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సర్వే చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం చిన్నంబావి మండల కార్యదర్శి ఎం వెంకటేశు గ్రామ సభ్యులు వెంకటయ్య, రంగన్న పాల్గొని ప్రజా సమస్యలను సర్వే చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలో నివాసం ఉంటున్న తెలుగు పద్మమ్మకు సొంత ఇంటి స్థలం లేదు, సొంత ఇల్లు లేదు, ప్రభుత్వం నుంచి ఇచ్చిన ప్రభుత్వ భూములు లేవు, సొంత పట్టా భూములు కూడా లేవు, ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు కాలేదు, ఈమె భర్త చనిపోయి కొన్ని సంవత్సరాలు అయినా కూడా పింఛన్ కు ఇప్పటివరకు నోచుకోలేదు. ప్రస్తుతం ఈమె ఆ గ్రామ కమిటీ హాల్ లో తన మైనర్ కుమారునితో కలసి నివాసం ఉంటుంది.ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన పథకాలలో ఈమెకు ఏ ఒక్క పథకం కూడా రాలేదు.భూమిలేని నిరుపేదలకు మరియు ఉపాధి పనిలో కనీసం 20 రోజులు పని చేసినచో గృహలక్ష్మి కింద సంవత్సరానికి 12,000 రూపాయల పథకానికి కూడా ఈమె నోచుకోలేదు. ఈమె 2024 లో 41 రోజులపాటు ఉపాధి పనికి వెళ్ళింది. అయినా గృహలక్ష్మి పథకం వర్తించలేదు.ఆమె నివాసం ఉంటున్న గ్రామ కమిటీ హాలుకు సిపిఎం సర్వే బృందం వెల్లగా, ఈ వివరాలన్నీ ఆమె బృందానికి తెలియజేయడం జరిగింది.

కాబట్టి ప్రభుత్వము ,అత్యంత నిరుపేద దరిద్రముతో జీవనం కొనసాగిస్తున్న తెలుగు పద్మమ్మకు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఇంటి స్థలము మరియు ఇల్లు గృహలక్ష్మి పథకం కింద 12 వేల రూపాయలను మరియు వితంతువు పెన్షన్ ప్రభుత్వ వ్యవసాయ భూమిని మూడు ఎకరాలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గారిని సిపిఎం గ్రామ శాఖ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఇంకా పేదలుగా ఉన్న వారందరికీ ప్రభుత్వ అన్ని పథకాలను వర్తింపచేయాలని సిపిఎం గుడెం శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామంలో ఉన్న రైతులు బ్యాంకుల ద్వారా తీసుకున్న క్రాఫ్ లోన్లు ఇప్పటికీ లక్ష 50 వేలు, రెండు లక్షలు రూపాయలు అప్పులు తీసుకున్న వాటిని మాఫీ చేయలేదని రైతులు సర్వే బృందానికి తెలియజేయడం జరిగింది. రైతు భరోసా కింద రెండు ఎకరాలు నుండి పైకి పట్టా పొందిన రైతులకు నేటికీ రైతు భరోసా కింద రైతులకు డబ్బులు జమ కాలేదు. ఐకెపి కేంద్రం ద్వారా ఒక్క వరి ధాన్యం తప్ప ఇతర పంటల ను కొనుగోలు చేయకపోవడం వలన ప్రైవేటు వ్యక్తులను సంప్రదించడం వారు వచ్చి రైతులపై ఒత్తిడి తీసుకురావడం వలన తక్కువ రేట్లకు అమ్ముకొని రైతులు నష్టాలకు గురవుతున్నామని సరే బృందానికి చెప్పి వాపోయారు.ఉదాహరణ మినుముల ధరలు ఎనిమిది వేల నాలుగు వందల నుంచి ఏడువేల నాలుగు వందలకు ప్రైవేటు వ్యాపారస్తులు ధరలు తగ్గించి కొనుగోలు చేయడం మూలంగా ప్రతి రైతు వేల రూపాయలు నష్టపోతా ఉన్నామని రైతులు తెలియజేశారు.కాబట్టి ఐకెపి కేంద్రాల ద్వారా వరితో పాటు రైతులు పండిస్తున్న అన్ని రకాల పంటలను ఐకెపి కేంద్రాల ద్వారానే కొనుగోలు చేయాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్రమాలకు పాల్పడుతున్న బిసి పొలిటికల్ జేఏసీ రాచాల యుగేందర్ గౌడ్

### - కల్లు దుకాణం నిర్వహిస్తున్న వారు నెలకు నీకు ఎన్ని డబ్బులు ఇస్తున్నారు- బిసి పొలిటికల్ జేఏసీ నుంచి తప్పుకోవాలి- చెలిమిల్ల,కిష్టారెడ్డిపేట గౌడ సంఘం నాయకులు




పెబ్బేరు మార్చి13 ( తెలంగాణ పత్రిక)బీసీ పొలిటికల్ జేఏసీ పేరు చెప్పుకొని రాచాల యుగంధర్ గౌడ్ అక్రమాలకు పాల్పడుతున్నారని గౌడ సంఘం నాయకులు ఆరోపించారు.బుధవారం చెల్లి మిళ్ళ,కిష్టారెడ్డిపేట గౌడ సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాచాల యుగంధర్ గౌడ్ మంగళవారం చెలిమిళ్ళ గ్రామంలో మార్నింగ్ వాక్ పేరుతో పర్యటించి కళ్ళు దుకాణం అక్రమంగా నడుపుతున్న వారితో డబ్బులు తీసుకొని అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు.ఆయన చేపట్టిన మార్నింగ్ వాక్ కు 40 వేల రూపాయలు ఖర్చు పెట్టినందుకు వారు చెప్పినట్లుగా మాట్లాడడం జరిగింది.అతను గౌడ కులస్తుడా లేదా మరెవ్వరని ప్రశ్నిస్తున్నారు.కళ్ళు దుకాణం నిర్వహణపై గ్రామంలో పెద్ద ఎత్తున గొడవ జరిగితే పట్టించుకోకుండా ఉన్నారని విమర్శించారు.కోర్టులో కేసు ఉన్నప్పటికీ రాచాల యుగేందర్ గౌడ్ అనుచరులు దౌర్జన్యంగా గ్రామంలో కళ్ళు దుకాణం అక్రమంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. కళ్ళు దుకాణం నిర్వహిస్తున్న వారు నెలకు నీకు ఎన్ని డబ్బులు ఇస్తున్నారని ప్రశ్నించారు.ఎమ్మెల్యే పేరు చెప్పుకొని చిన్నారెడ్డి వర్గాన్ని బదలం చేయడానికి గ్రామానికి వచ్చి కళ్ళు గొడవ పెట్టి పోయారని విమర్శించారు.లైసెన్సులు లేకపోయినా కళ్ళు దుకాణం కొనసాగిస్తున్న వారికే రాచాల యుగేందర్ గౌడ్, సహకరిస్తున్నారని తెలిపారు.జిల్లా ప్రజలు రాచాల యుగంధర్ గౌడ్ ఆగడాలను గమనించాలని తెలిపారు.రాచాల ఎవరు డబ్బులు ఇస్తే వారి మాట మాట్లాడతారని ఆరోపించారు. బీసీలను మోసం చేయడానికి బీసీ జేఏసీ పేరు పెట్టుకుని అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని,ఆయన వెంట గతంలో తిరిగిన బీఆర్ఎస్ పార్టీ దొంగల్ని తిప్పుకుంటున్నారని ఆరోపించారు.బిసి పొలిటికల్ జేఏసీ నుంచి తప్పుకోవాలని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దేవన్న గౌడ్,మోహన్ గౌడు,శ్యాంసుందర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,సుధాకర్ గౌడ్,అంజన్న గౌడ్ పాల్గొన్నారు.

# రోడ్డు బాధితులకు ఇండ్ల స్థలాలను త్వరగా మంజూరు చేయాలి -కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి శ్రేణులు



పెబ్బేరు మార్చి13( తెలంగాణ పత్రిక)రోడ్డు విస్తరణ బాధితులకు స్థలాలను త్వరగా మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ పెబ్బేరు పట్టణ శాఖ, పట్టణంలో గల సమస్యలపై కమిషనర్ కి గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. వనపర్తి రోడ్డు విస్తరణలో భాగంగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అందరికీ సమన్యాయంగా విస్తరణ చేపట్టవలెనని కోరుకుంటూ, బాధితులకు స్థలాలను త్వరగా మంజూరు చేయాలని విన్నవిస్తూ రాబోయే వేసవి కాలాన్ని గుర్తుంచుకొని పట్టణంలో ఎక్కడ మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని చెత్త బండ్లు సరిగా రావటంలేదని అన్ని వార్డులకు సరిగా రావడం లేనందున సకాలంలో చెత్తను తీసుకుపోయే విధంగా సహకరించగలరని కోరుతూ కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతి కుమార్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని వేమా రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్,జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు రామకృష్ణ,పట్టణ మాజీ అధ్యక్షులు కంచ ఆంజనేయులు,బలరాం,మోతే రఘు,కార్తీక్ పాల్గొన్నారు

## బాధితులకు ఆర్థిక సహాయం అందించిన ద్యాప నిఖిల్ రెడ్డి



ఊరుకొండ మార్చి 13 ( తెలంగాణ పత్రిక )నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామానికి చెందిన పోలె నిరోష(30) మరణించడం జరిగింది. మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యుబ్ పాష ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి డిఎన్ఆర్ యువసేన పేరిట 5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ నగదును మృతురాలి మామ పోలె పెంటయ్యకి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యుబ్ పాష మరియు ఊర్కొండపేట ఆంజనేయ స్వామి దేవస్థాన డైరెక్టర్ కాటమోని వెంకటయ్య మరియు పిఏసిఎస్ డైరెక్టర్ ఫరీద్ మరియు వార్డు సభ్యులు బంగారు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఖాజ,గొల్ల నీలయ్య,శివా రెడ్డి,శాంతయ్య,కుమ్మరి నరసింహ, మంగలి జంగయ్య,మాల కృష్ణయ్య,లింగమయ్య,రోడ్డ చంద్రయ్య,ఆంజనేయులు ,శ్రీశైలం,బాల వెంనయ్య,పోలె జంగయ్య,అమృతయ్య,నరసింహ ఇతర ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యుబ్ పాష మాట్లాడుతూ మండల ప్రజలకు ఎవరికి ఏ ఆపద వచ్చినా తక్షణమే గుర్తొచ్చే ఆపద్బాంధవుడు ద్యాప నిఖిల్ రెడ్డి అని, డిఎన్ఆర్ యువసేన పేరిట నిఖిలన్న చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.

## ప్రతి రైతు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### -జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి వి.రజని



పెబ్బేరు మార్చి13 ( తెలంగాణ పత్రిక) నకిలీ విత్తనాలు ఉత్పత్తి చేసిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయని జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి సీనియర్ న్యాయమూర్తి వి.రజని తెలియజేశారు.గురువారం పెబ్బేరు మండలంలోని జనుంపల్లి గ్రామంలో ఉన్న రైతువేదికలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రైతులకు రైతు చట్టాలు రైతు సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు.ప్రతి ఒక్క రైతు కూడ రైతు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.అదేవిధంగా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించబడిందని తెలియజేశారు.అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎంఆర్పి ధర కంటే ఎక్కువ అమ్మిన నకిలీ ఉత్పత్తులను అందించిన కన్జ్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు.అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న అగ్రికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ రైతులకు అన్ని రకాల సదుపాయాలను అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు పెబ్బేరు మండలం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయ రుణాలు పొందడానికి అవసరమైన అర్హతలు పత్రాల గురించి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య,అగ్రికల్చర్ డైరెక్టర్ శివ నాగిరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ మున్న, టి జి బి బ్యాంక్ మేనేజర్ రవీందర్ నాయక్,ఏ.ఈ.ఓ లు జయశ్రీ,ఆంజనేయులు, ప్రశాంత్ పాల్గొన్నారు

## నూతన ప్రెస్ క్లబ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే

### - హర్షం వ్యక్తం చేసిన పెబ్బేరు ప్రెస్ క్లబ్




పెబ్బేరు మార్చి13 ( తెలంగాణ పత్రిక)ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా పని చేస్తున్న పెబ్బేరు ప్రెస్ క్లబ్ కు నూతనంగా స్థలం కేటాయించడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోసం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి గత కొన్ని రోజుల క్రితం పెబ్బేరు ప్రెస్ క్లబ్ తరఫున వినతిపత్రం అందజేయగా... ఎమ్మెల్యే అందుకు సానుకూలంగా స్పందించి ప్రెస్ క్లబ్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్టు ప్రొసీడింగ్ కాపీని గురువారం విడుదల చేశారు. పెబ్బేర్ ప్రెస్ క్లబ్ పై సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు ప్రెస్ క్లబ్ తరఫున అధ్యక్షులు గొడుగు బాలవర్ధన్,మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

# తాగిన మైకంలో తల్లిని చంపిన దుర్మార్గుడు



రాజేంద్రనగర్ ప్రతినిధి, మార్చి 13,తెలంగాణ పత్రిక.. ఓ దుర్మార్గుడు తాగిన మైకంలో కనిపెంచిన తల్లినే హతమార్చాడు. వినడానికి ఎంతో బాధగా ఉన్న ఈ సంఘటన రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం రాళ్లగూడ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకె ళితే శంషాబాద్ ఆర్ జి ఐఏ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బాలరాజు తెలియజేసిన వివరాల ప్రకారం. రాల్లగూడ రాఘవేంద్ర కాలనీలో రాచమల్ల చంద్రకళ తన ఇద్దరు కొడుకుల తో పాటు నివాసం ఉంటుంది. పెద్ద కొడుకు రాచమల్ల ప్రకాష్ మద్యానికి బానిసై రోజు తాగి వచ్చి తల్లిని కొడుతూ ఉండడంతో పలుసార్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీస్ స్టేషన్లో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపిన అతని తీరు మారలేదు. ఈ క్రమంలో గురువారం నాడు రాత్రి ఇంట్లో ఆస్తి పత్రాలు ఇవ్వాలంటూ గొడవకు దిగాడు బాగా తప్ప తాగి మద్యం మత్తులో కన్నతల్లిని కర్రతో కొట్టి గ్యాస్ సిలిండర్ తో తలపై కొట్టాడు. తీవ్రగాయాల పాలైన చంద్రకళను స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. తన తల్లి మరణ వార్త విషయమై చిన్న కొడుకు రఘునందన్ శంషాబాద్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# ఫీజుల దోపిడి నియంత్రించండి

## బోర్డు అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలి..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 13,(తెలంగాణ పత్రిక) అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డిఎస్) ఆధ్వర్యంలో అక్రమంగా నడిపిస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలని ఫీజుల దోపిడీ నియంత్రించాలని శేర్లింగంపల్లి ఎంఈఓ వెంకయ్య నాయక్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, శేర్లింగంపల్లి మండల పరిధిలో కార్పొరేటు పాఠశాలలు పుట్టగొడుగుల వేలుస్తున్నా కనీసం 10 పాఠశాలల్లో ఒక్కదానికి కూడా అనుమతులు ఉంటాయో లేదో తల్లిదండ్రులు తెల్చుకోలేని పరిస్థితి నెలకొన్నది కేవలం ఒక పాఠశాలకు పర్మిషన్ ఉంటే వివిధ ప్రాంతాలలో అనేక శాఖలు పెట్టి విపరీతమైన ఫీజులతో తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల వీరు మోపే ఫీజుల వలన కుటుంబాల ఆర్థిక స్థితిగతులు చిన్నాభిన్నమవుతున్నాయి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చేపట్టలేక ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు లేక దిక్కుతోచని పరిస్థితులలో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై మొగ్గు చూపుతున్నారు ఇదే అదునుగా భావించిన ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రుల సంవత్సర ఆదాయానికి మించి పాఠశాలలు ఫీజులు ఉంటున్నాయి అంతేకాకుండా అడ్మిషన్ చేసుకునే సందర్భంలో అడ్మిషన్ ఫీజు పేరుతో 10,000 నుండి 50 వేల వరకు అదనంగా అక్రమంగా తల్లిదండ్రుల దగ్గర దోచుకుంటున్నారు అంతేకాకుండా ఒక సాధారణ ప్రైవేటు పాఠశాలలో ఒక నర్సరీ విద్యార్థి ఫీజు రూపాయలు 45000, గా ప్రారంభమైతే స్కూల్ డ్రెస్సు బుక్స్ మరియు బస్సు ఫీజు తో కలిపి 85 వేల రూపాయలు అవుతుంది కొంచెం ఆట స్థలం ఉండి మంచి వాతావరణం ఉన్న స్కూళ్లలో నర్సరీ పిల్లవాడి ఫీజు 1,55000 బస్సు ఫీజు మరియు యూనిఫామ్ బుక్స్ 2 లక్షల రూపాయలు కెన్నెడీ లాంటి స్కూల్లో సంవత్సరానికి మూడు 3 లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయి విద్యా హక్కు చట్టాన్ని ఏ ఒక్క స్కూల్ కూడా అమలుపరచడం లేదు విద్య లాభ పేక్ష లేని రంగం అయినప్పటికీ పాఠశాల యాజమాన్యాలు సంవత్సరానికి 40% నుండి 50% లాభాలు దండుకుంటున్నాయి అయిన ఇంకా ఏదో వెలితి కనీసం సంవత్సరానికి ఒక్కసారి నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు అదనంగా విద్యార్థుల దగ్గర వసూలు చేస్తున్నారు. ఎక్కడైనా క్రీడలు జరుగుతే దానికి పిల్లలు ఆడేది వారి పాఠశాల పేరుతో అయిన అదనంగా దానికి కూడా విద్యార్థుల దగ్గర వసూలు చేస్తారు ఇట్లా చెప్పుకుంటూ పోతే ప్రతి దాంట్లో లాభాలు తప్ప విద్యార్థులు భవిష్యత్తు గురించి ఏ మాత్రం ఆలోచించవు ఈ కార్పొరేట్ బదులు ఈ విధంగా దోపిడీ చేస్తున్న పాఠశాలపై చర్య తీసుకుని అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను రద్దు చేయాలని అనుమతులు ఉండి ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఫీజులు దోపిడీ చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని తమరికి విజ్ఞప్తి చేయడం జరిగింది. పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలల చిట్టాని ఎంఈఓ కి సమర్పించాము వాటి పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మధ్య తరగతి తల్లిదండ్రులకు భరోసానివ్వాలని వేడుకుంటున్నాము అంటూ, (ఏ ఐ ఎఫ్ డి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్ తెలిపారు..

# బీజేపీ టార్గెట్ బీఆర్ఎస్..!



వరంగల్: తెలంగాణలో పట్టు సాధించేందుకు బీజేపీ కొత్త ఎత్తులు వేస్తోందా? బీఆర్ఎస్ టార్గెట్ గా ఇప్పటి నుంచి అడుగులు వేస్తోందా? సమయం, సందర్భం వచ్చిన బీఆర్ఎస్ పార్టీపై మాటల దాడిని పెంచిందా? తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ఎందుకన్నారు? రేవంత్ సర్కార్ ఏడాదిగా ఇదే విషయాన్ని చెబుతోందా? ఇప్పుడు లెక్కలతో సైతం బయటపెట్టడంతో ఆ పార్టీ నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లు కనిపిస్తోంది.రాష్ట్రాన్ని పదేళ్లు బీఆర్ఎస్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చిందని రేవంత్ సర్కార్ పదేపదే చెబుతోంది. అవన్నీ రాజకీయ విమర్శలుగా కారు నేతలు చెప్పడం మొదలుపెట్టారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులుగా ఉండేది తెలంగాణ. గడిచిన పదేళ్లలో ఖజానాను ఖాళీ చేసింది కేసీఆర్ సర్కార్. ఈ విషయాన్ని అధికార పార్టీ నేతలు పదే పదే చెబుతున్నారు.వారు చేసిన అప్పులకు ప్రతీ నెలావడ్డీ వేలకోట్ల రూపాయలు వడ్డీ రూపంలో చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టులు కట్టామని, దానివల్లే తెలంగాణలో రైస్ అధికంగా పడుతోందంటూ కారు పార్టీ నేతలు మీడియా ముందు ఒకటే రీసౌండ్. బీఆర్ఎస్ అధికారం పోయిన తర్వాత ప్రాజెక్టు కుంగడం, వేల కోట్ల రూపాయలతో నిర్మించిన సచివాలయం పెచ్చులు ఊడడం మొదలైంది. దీంతో ఏం జరిగిందని తెలుసుకునేందుకు తెలంగాణ ప్రజలు ప్రయత్నం చేస్తున్నారు.బడ్జెట్ సందర్భంగా రాజ్యసభలో చర్చ జరిగింది.ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ గురించి కీలకవిషయాలు వెల్లడించారు. విభజన తర్వాత మిగులు బడ్జెట్ రాష్ట్రంగా వున్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని చెప్పుకొచ్చారు. విభజన చట్టం కింద ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయడం లేదంటూ కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి రియాక్ట్ అయ్యారు. గడచిన పదేళ్లలో తెలంగాణకు కేంద్రం ఏమేమి చేసిందనేది వివరించారు.మెదక్‌లో తొలిసారి రైల్వేస్టేషన్, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, నిజామాబాద్‌లో పసుపు బోర్డును కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం, వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కు, బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను ఏర్పాటుచేశామని వెల్లడించారు. భారత్ మాల ప్రాజెక్టు క్రింద నాలుగు గ్రీన్ కారిడార్లను తెలంగాణలో ఏర్పాటు చేశామని వివరించారు మంత్రి నిర్మల. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను రికార్డు స్థాయిలో మంజూరు చేశామన్నారు. ఐదు వందే భారత్ రైళ్లను తెలంగాణలో ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు మొత్తం రూ. 2700 కోట్లు మంజూరు చేశామన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఎక్కడంటూ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నించారు. మంత్రి నిర్మల మాటలన్నీ బీఆర్ఎస్‌కే తగిలాయని అంటున్నారు అధికార పార్టీ నేతలు. మిగులు తెలంగాణను బీఆర్ఎస్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చిందని గుర్తు చేస్తున్నారు. మొత్తానికి బీజేపీ సందర్భాన్ని బట్టి బీఆర్ఎస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తుందని చెప్పువచ్చు.

# హాట్ టాపిక్ గా మారిన సోషల్ ఇంజనీరింగ్

హైదరాబాద్: తెలంగాణలో సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు హాట్ టాపిక్ గా మారాయి. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ కారణాలుగా చెప్పవచ్చు. తమ వర్గాల జనాభా లెక్కల కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రజల కోరిన మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించింది. ఇటీవల సర్వే గణాంకా లను వెల్లడించింది. ప్రభుత్వ కులగణన లెక్కల ప్రకారం... తెలంగాణ లోబీసీలు 56.33%, ఎస్సీలు 17.43%, ఎస్టీలు 10.45%, ఓసీలు 13.31% ఉన్నారు. ఏక సభ్య ఎస్సీ కమిషన్ ప్రకారం... ఎస్సీల్లోని 59 కులాలను మూడు గ్రూపులుగా విభజించి 15% రిజర్వేషన్లు ప్రకటించారు. ఈ సర్వే లెక్కలు తప్పంటూ విపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు కొట్టిపారేస్తున్నాయి.ఎస్సీ, ఎస్టీలకు 27% రిజర్వేషన్లు పోగా...మిగిలిన 23% బీసీలకు కల్పిస్తారని ప్రచారంజరిగింది.

అయితే ఈ ఊహాగాలనాలకు తెర దించుతూ బీసీలకు రాజకీయంగా, విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ల కల్పించేందుకు మార్చి మొదటి వారంలో చట్టం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంచలన ప్రకటన చేశారు. దీంతో ఈ విషయంలో బీఆర్ఎస్, బీజేపీలకు కాంగ్రెస్ చెక్ పెట్టగలిగిందని విశ్లేషకులు అంటున్నారు. అంతేకాకుండా రాష్ట్రం ఆమోదించిన చట్టాన్ని కేంద్రానికి పంపి 9వ షెడ్యూల్‌లో పొందుపరిచి తమిళనాడు తరహా రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ భావిస్తుంది.అయితే కాంగ్రెస్ కులగణన సర్వేను ప్రతిపక్షాలు టార్గెట్ చేశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలే కరెక్ట్ అంటూ బీఆర్ఎస్ వాదిస్తోంది. కులగణన సర్వేలో బీసీలను తక్కువగా చూపారంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి.



# రంగుల హరివిల్లు హోలీ

- పరస్పర ఆనందాన్ని పంచుకునే పండగ హోలీ
- ప్రధానోపాధ్యాయులు ముసి పట్ల మేఘమాల రాజేందర్

**జగిత్యాల మార్చి 13 తెలంగాణ పత్రిక :**
రంగుల హరివిల్లు హోలీ పరస్పర ఆనందాన్ని పంచే పండుగ హోలీ అని ప్రధానోపాధ్యాయులు ముసి పట్ల మేఘమాల రాజేందర్ అన్నారు. శ్రీనిధి ఒలంపియాడ్ పాఠశాలలో నిర్వహించబడిన ముందస్తు హోలీ పండుగ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముసి పట్ల మేఘమాల రాజేందర్ మాట్లాడుతూ హోలీ పండుగ భారతదేశంలో ఎంతో ప్రత్యేకమైనదని ఇది రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిందని సాధారణంగా ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారని, హోలిక దహనంతో చెడు పై మంచి గెలిచినట్లు సూచిస్తుందని,ప్రజలు రంగులు చల్లుకుంటూ,పరస్పరం ఆనందాన్ని పంచుకుంటారు. హోలీ అంటే సందడి, స్నేహం, ప్రేమ,బంధాలను మరింత బలపరిచే పండుగ అన్నారు.

పిల్లలు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ముసి పట్ల మేఘమాల రాజేందర్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొండా ఉయ్యాలో.. కోనా ఉయ్యాలో!



తిరువనంతపురం : కేరళలో కొండ ప్రాంతాల్లో ప్రయాణాన్ని ఆహ్లాదకరంగా, సౌలభ్యంగా తీర్చిదిద్దుతూ చేపట్టిన ప్రతిష్టాత్మక హిల్ హైవే ప్రాజెక్టు జీవం పోసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.2895 కోట్ల సొంత నిధులతో చేపట్టిన ఈ రాజమార్గ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో నిర్మించిన 34.76 కిలోమీటర్ల మార్గాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. 1166 కిలోమీటర్ల మేర నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టుకు కేరళ రూ.2,895 కోట్ల తన స్వీయ నిధులు ఖర్చు చేస్తోంది. ఈ ఏడాదిలోపే ప్రాజెక్టులోని ఇతర మార్గాల నిర్మాణం పూర్తి చేస్తామని విజయన్ పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, పర్యాటకం, వ్యవసాయ రంగాల్లో ఈ ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ కానుందని ఆయన చెప్పారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఆయన పోస్టు చేశారు. కాగా ప్రారంభోత్సవ కార్యాక్రమానికి రాష్ట్ర ప్రజా పనుల శాఖ మంత్రి పిఎ మహ్మద్ రియాజ్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ హిల్ హైవే పూర్తి చేయలేరంటూ అనేక రకాలుగా అవహేళనలు ఎదురైనా.. అకుంఠిత దీక్షతో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. కొండ ప్రాంతాలను కలుపుతూ ఏ రాష్ట్రానికి కూడా తన సొంత హైవే లేదని, కేరళకే ఈ ఖ్యాతి దక్కుతుందని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే లింటో జోసెఫ్‌బీ మాజీ ఎమ్మెల్యే జార్జ్ ఎం థామస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మార్గాన్ని ఉరలుంగల్ లేబర్ కాంట్రాక్టర్స్ కార్పొరేషన్ సొసైటీ నిర్మించడం విశేషం.కొండ ప్రాంతాల్లో నివసించేవారికి అత్యంత సౌలభ్యమైన రహదారి అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

కోజికోడ్‌లోని కొండన్‌చెరి నుంచి కక్కదంపొయిలి వరకు నెల్లిపొయిలి, పుల్లూరంపర, పొన్నన్‌కాయం, పొన్నక్కల్, కూడరన్హి, కూంబర మీదుగా 34.76 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ తొలి దశ మార్గంలో రెండు వంతెనలు, 84 కల్వర్టులు, 42 కిలోమీటర్ల డ్రైన్లు, బస్సు స్టాఫ్‌లు, ఇంటర్ లాక్డ్ ఫుట్‌పాత్‌లతో పాటు ప్రధాన పట్టణాల్లో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేశారు.

# భయపెడుతన్న కొరియర్ స్కామ్!

నల్గొండ: ఇటీవల కాలంలో సైబర్ మోసాలు పెరిగిపోయాయి. మీ కొరియర్ లో అక్రమ వస్తువులు ఉన్నాయం టూ ఫోన్ చేసి డబ్బు కాజేసేందుకు ప్రయత్నిసున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో ప్రముఖ కొరియర్ సంస్థ ఫెడెక్స్... ప్రజలను అప్రమత్తం చేస్తూ కీలక ప్రకటన చేసింది. ఫెడెక్స్ ఉద్యోగుల పేరిట కొందరు మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ తరహా మోసాలతో బాధితులు ఆర్థికంగా, మానసిక నష్టపోతున్నారని పేర్కొంది.ఆర్థిక మోసగాళ్లు ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల ప్రతినిధులుగా చెబుతూ... మీ పార్సెల్‌లో అక్రమ వస్తువులు ఉన్నాయని తప్పుడు ఆరోపణలు చేస్తారు.బాధితులను నకిలీపోలీస్ అధికారులతోబెదిరించి, న్యాయపరమైన చర్యలు లేదా డిజిటల్ అరెస్ట్ పేరుతో ముప్పుతిప్పలు పెడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించుకోవాలంటే తక్షణమే డబ్బు చెల్లించాలని సైబర్ నేరగాళ్లుఒత్తిడి తెస్తారు.వెంటనేడబ్బు పంపాలని, లేకపోతే అరెస్టు చేస్తామని హడావుడి చేస్తారు. ముందు కొంత మొత్తం చెల్లించాలని ఓ లింక్ పంపుతారు. డబ్బులు పంపిస్తే ...ఇక మోసగాళ్లు అదృశ్యమవుతారు. బాధితులు పూర్తిగా నష్టపోతారు.

ఫెడెక్స్ సూచనలు: ఫెడెక్స్ ఎప్పుడూ అనవసరమైన ఈ-మెయిల్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా మీ వ్యక్తిగత సమాచారం లేదా అకౌంట్ వివరాలు కోరదు. ఫెడెక్స్ పోలీసు అధికారులతో ఎలాంటి సంబంధం కలిగి ఉండదు. వారి తరఫున చర్యలు తీసుకోదు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌తో జాగ్రత్తగా ఉండాలి. ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల పేరుతో బెదిరింపులు వచ్చినా నమ్మవద్దు. ఎవరైనా ఫెడెక్స్ లేదా కొరియర్ సంస్థల పేరిట బెదిరిస్తూ డబ్బు అడిగితే, వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ విభాగానికి తెలియజేయండి. ఎవరైనా మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయండి లేదా ఇ.ఎవతీఇ.తీతిఎవ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో రిపోర్ట్ చేయండి. ముఖ్యమైన చిట్కాలు: ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల పేరుతో అనవసరమైన సందేశాలు, కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద సమాచారం ఉంటే, అధికారిక కస్టమర్ కేర్ ద్వారా నిర్ధారించుకోవాలి. పూర్తి సమాచారం తెలుసుకునే వరకు, డబ్బులు పంపకండి లేదా వ్యక్తిగత సమాచారం తెలియజేయవద్దు. మోసాలకు గురైతే, స్థానిక పోలీసులకు తెలియజేయండి లేదా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించండి.

# అదనపు కట్నం ఇవ్వనందుకు హెచ్ఐవీ ఇంజెక్షన్!

## ఉత్తరాఖండ్‌లో కోడలిపై అత్తింటివారి దారుణం..?



హరిద్వార్: అదనపు కట్నం చెల్లించలేదనే కోపం తో అత్తింటివారు కోడలికిహెచ్ఐవీ ఇన్ఫెక్టెడ్ ఇంజెక్షన్‌ను ఇచ్చారని బాధితురాలి తండ్రి ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ ప్రాంతానికి చెందిన అభిషేక్ వురపు సచిన్‌కు సోనాల్ సైనీని ఇచ్చి 2023లో వివాహం చేశారు.ఓకారు, రూ.15 లక్షల నగదు వరునికి కట్నంగా ఇచ్చారు. కొంత కాలం తర్వాత స్కార్పియో కారు, రూ.25 లక్షలు కట్నంగా ఇవ్వాలని వరుని బంధువులు డిమాండ్ చేశారు. అందుకు సోనాల్ తండ్రి అంగీకరించలేదు. దీంతోఅభిషేక్ బంధువులు సోనా ల్‌కు హెచ్ఐవీఇన్ఫెక్టెడ్ ఇంజెక్షన్ ఇచ్చారు. దీంతో ఆమె ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమైంది. వైద్య పరీక్షల్లో ఆమెకు హెచ్ఐవీ పాజిటివ్ అని తేలింది. ఆమె భర్త అభిషేక్‌కు హెచ్ఐవీ నెగెటివ్ అని తెలిసింది. దిగ్భ్రాంతికి గురైన సోనాల్ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.కానీ పోలీసులు పట్టించుకోలేదు. బాధితులు వెంటనే కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు గంగోహ్ కొత్వాలి పోలీసులు కేసు నమోదు చేశారు. సోనాల్‌పై దాడి, హత్యాయత్నం, వరకట్న వేధింపులకు పాల్పడినట్లు అభిషేక్‌తోపాటు అతని తల్లిదం డ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు.